

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-9-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 225, పేజీలు : 12 వెల : 6.50



మరో వెయ్యి కోట్ల రుణం తీసుకున్న సర్కార్ 2లో

అటార్నీ జనరల్‌గా మళ్లీ ముకుల్ రోహత్గి 9లో


# మళ్లీ గోదావరి ఉగ్రరూపం

**•ధవళేశ్వరం ఆనకట్టకు వరదతాకిడి •జలదిగ్బంధంలో విలీన మండలాలు**

**రాజమహేంద్రవరం సిటీ, ప్రభాతవార్త బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మళ్లీ ధవళేశ్వరం ఆనకట్ట వద్ద వరద తాకిడి మొదలైంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతున్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది. దీంతో ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ప్రస్తుతం మంగళవారం 10.04 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు సముద్రంలోకి విడిచిపెట్టారు. అంతేగాకుండా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. పూర్తి స్థాయిలో వరద తగ్గేవరకూ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**పునరావాస కేంద్రాలకు తరలివెళ్తున్న బాధితులు**

**కూనవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో మళ్లీగోదావరి, శబరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. విలీన మండలాలైన కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాకలు జలదిగ్బంధనంలో కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారులలో వరద నీరు చేరడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. గ్రామానికి...గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూనవరంలో గోదావరి నీటిమట్టం రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగులకు దాటి మూడో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో వరద నీటిమట్టం మూడో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉండటం గమనర్హం.గత జూలై, ఆగష్టు నెలల్లో రెండు పర్యాయాలు వరదలు రావడం విలీన మండలాల ప్రజలకు తీవ్ర ఆస్తినష్టంత కోల్పోవడం జరిగింది. గత రెండు పర్యాయాలు సంభవించిన వరదలతో వందల కోట్ల ఆస్తినష్టం సంభవించడంతో పాటు అన్ని కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి ఉన్నాయి. మళ్లీఇప్పుడు వరదలు ≫2



ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

## విభజన సమస్యలపై చర్చిద్దాం..రండి!





**ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్రహోంశాఖ పిలుపు**

**27న కీలక సమావేశం**

**ముఖ్యంగా విద్యుత్ బకాయిలపై చర్చించే అవకాశం**

**విజయవాడ,సెప్టెంబరు13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,తెలంగాణ రాష్ట్రాల నడుమ విభజన సమస్యలపై ఈ నెల 27న కేంద్రం హోంశాఖ కీలక సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహించనున్నది.ఈ సమావేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాల అధికార యంత్రంగానికి కేంద్ర అంతరంగిక శాఖ సమాచారాన్ని అందించింది.ఈ సమావేశానికి సమస్యల చిట్టాతో రెండు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను హాజరు కావాలని ఆదేశించింది.2014లో ఏపీ నుంచి తెలంగాణ విడిపోయింది.ఈ రాష్ట్ర విభజన సమయంలో రూపొందించిన చట్టాన్ని అనుసరించి ఏపీ పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది.తమకు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.ఈ క్రమంలో తెలంగాణాకు విభజన చట్టం మేరకు తమకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని,నిధులు ఇవ్వాలని కోరుతుంది.ఈ దశలో ఈ నెల 27న కేంద్ర హోంశాఖ నిర్వహించే సమావేశంలో విభజన చట్టం షేడ్యూల్డ్ 9,10లోని ఆస్తుల పంపకాలపైన బేటీ చర్చించనున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది.ఉభయ రాష్ట్రాల నడుమ ఆర్దికం పరంగాను సమస్యలు నెలకొన్నాయి,తెలంగాణా ప్రభుత్వం చెల్లించాల్సి విద్యుత్తు బకాయిల బిల్లులపై ఏపీ ప్రభుత్వం పట్టుబడుతుంది.తమకు తెలంగాణా విద్యుత్తు బకాయిలు రూ.6వేలకోట్లుకు పైగా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.దీనిపై కేంద్రం స్పందించి ఏపీ విద్యుత్తు బిల్లులు చెల్లించాలని ఆదేశించింది.అయితే తెలంగాణ ప్రభుత్వం ఏపీనే తమకు రూ.17వేలకోట్లు పై చిలుకు బకాయిపడిందనే వాదన తెరమీదకు తెచ్చింది.ఈ వివాదం పరిష్కారంగాని అంశాలు అధికంగా ఉండటంతో కేంద్ర హోంశాఖ ≫2

# గ్రామాల్లో వైద్యవ్యవస్థ పటిష్ఠం

**విజయవాడ, సెప్టెంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో క్యాన్సర్ నివారణ చికిత్సల కోసం ప్రత్యేక వైద్య విభాగాలను ఏర్పాటు చేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మెడికల్ కాలేజీలన్నింటిలోని ఆయా ప్రత్యేకం వైద ్యనిపుణులను నియమిసా_్తమన్నారు.గ్రామాల్లో వైద్య,ఆరోగ్య వ్యవస్థను పటిష్ఠం చేసే క్రమంలో అమలు చేయనున్న ప్యామిలీ వ్యవస్థకు సంబంధించి పర్యవేక్షణకు జిల్లాల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు.రాష్ట్రంలో రక్తహీనత సమస్యను ఏడాదిలోగా నివారించేందుకు కార్యచరణ జరుగుతుందన్నారు.వైద్యం,ఆరోగ ్య విభాగాలపై మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సంబంధిత శాఖ మంత్రి,అధికారులతో ముఖ్యమంత్రి జగన్ ఉన్నత స్దాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మెడికల్ కాలేజీలో ప్రత్యేక వైద్యనిపుణతా విభాగాలుండాలన్నారు.క్యాన్సర్‌కు వైద్యచికిత్స అందే రీతిలో ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ఆయా మెడికల్ కాలేజీల్లో అంకాలజీ విభాగాలుండాలన్నారు.ఇవన్ని ఆధునీక వైద్య సదుపాయాలను అందించే స్దితిలో బలోపేతం కావాలన్నారు. విజయవాడ,అనంతపురం, కాకినాడ,గుంటూరు బోధనాస్పత్రుల్లో నాలుగు లైనాక్ మెషీన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీకాకుళం, నెల్లూరు,ఒంగోలు వైద్యకేంద్రాల్లో లైనాక్ బంకర్ పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.ఏడు వైద్యకళాశాలల్లో క్యాన్సర్ విభాగాల ఆధునీకరణ,బలోపేతానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీల్లోను అత్యాధునీక క్యాన్సర్ విభాగాల ఏర్పాటు చేయాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి ≫2



**అన్ని వైద్య కళాశాలల్లో ప్రత్యేక కేన్సర్ విభాగాలు**

**విజయవాడ, అనంతపురం, కాకినాడ, గుంటూరు బోధనాస్పత్రుల్లో లైనాక్ మెషీన్లు**

**శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలులో లైనాక్ బంకర్ పనులకు ఆమోదం**

**వైద్యఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష**

## అమరావతి అసైన్డ్ భూముల కేసులో ఐదుగురు అరెస్ట్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్‌భూముల వ్యవహారా నికి సంబంధించి సీఐడీ అధికారులు ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసారు.మంగళవారం సీఐడీ అధికారులు తెలిపిన సమాచారాన్ని అనుసరించి అమరావతిలో 89.8 ఎకరాల అసైన్డ్ భూములను కొందరు కొనుగోలు చేసారు.మాజీ మంత్రి పొంగూరు నారాయణ బంధువుల, పరిచయస్తులు పేరుతో వేర్వేరు సర్వే నెంబరుల్లో అసైన్డ్ భూమి కొనుఓలు చేసారని అభియోగించింది.ఈ కేసుకు సంబంధించి కొల్లి శివరాం, గట్టెం వెంకటేశ్, చిక్కాల విజయసారధి,బడే ఆంజనేయులు, కొట్టి దొరబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసారు.ఇప్పటికే అమరావతి మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగురోడ్డు అలైన్‌మెంట్‌లో అక్రమాలకు సంబంధించి ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసుల్లో పురపాలకశాఖ మాజీ మంత్రి పొంగూరు నారాయణకు రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు, మరో నిందితుడు హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ అంజనీకుమార్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.

| కరోనా సమాచారం |
| --- |
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 61.44 కోట్లు |
| మరణాలు-65.18 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 4,355 |
| మరణాలు - 6 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 129 |
| మృతులు -0 |

# రాజధానిపై మళ్లీ రచ్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధానిపై మళ్లీ తెలుగుదేశం పార్టీ రచ్చ మొదలుబెట్టిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిపై మళ్లీ తెలుగుదేశం రచ్చ మొదలు పెట్టిందన్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టలేని నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఇప్పుడు అదే పద్ధతిన నడుస్తోందన్నారు. ఉత్తరాంధ్ర అరసవిల్లి సూర్య దేవాలయానికి కాలినడకన బయల్దేరిన అమరావతి రైతులను అడుపెట్టుకుని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం టీడీపీ అస్త్రాలు ప్రయోగిస్తోందన్నారు. అమరావతిలోని రాజధాని పరిపాలనా భవనాలను రూ.2000 కోట్లతో పూర్తి చేస్తే అంతా సర్ధుకుంటుందని చెబుతోందని తెలుగుదేశం ఎలాగు ఇప్పుడు అమరావతి నుంచి అన్ని పాలనా కార్యకలాపాలు సాగుతున్నాయని కాబట్టి ఈ ఒక్క పని చేస్తే చాలు అన్నట్లు చంద్రబాు పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని బతిమాలే ధోరణిలో మాట్లాడుతోందన్నారు. నిజానికి, అమరావతిలో స్ధానిక రైతులు, ప్రజలు పరిపాలనా భవనాలు, రాజధాని మౌలిక సౌకర్యాలకు కొత్తగా వచ్చిన ముప్పు ఏమీ లేదని, హైకోర్టు, చట్టసభలు, ఏపీ సచివాలయం, రాజ్‌భవన్, ఇతర ప్రభుత్వ విభాగాలు మామూలుగా పని చేస్తున్నాయన్నారు. ఇంతటి ప్రశాంత వాతావరణంలో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు దేని గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. వారికి ప్రభుత్వం నుంచి జరిగే చెల్లింపులు సాధారణ స్థాయిలోనే కొనసాగుతున్నప్పుడు వారిలో అనుమానాలు, అలజడి అవసరమని పేర్కొన్నారు.

**శంకుస్థాపనకు 7 ఏళ్లు నిండుతున్నా.. సంక్షోభా నికి బాధ్యత చంద్రబాబుది కాదా?:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని హోదాలో విభజిత ఏపీకి పదేళ్ల ఉపయోగపడాలని స్పష్టంగా ఉందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు. అయినా అన్నేళ్ల ఉమ్మడి రాజధానిలో ఎందుకన్నట్లు కొత్త సొంత రాజధాని నిర్మాణానికి దాదాపు ఏడేళ్ల క్రితమే శంకుస్థాపన చేయించారని, అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు. మొదట హైదరాబాద్ నగరంలో పదేళ్లు ఉండవచ్చు కదా అనే ధీమాతో ఏపీకి సొంత రాజధాని గురించి చంద్రబాబు వెంటనే ఆలోచంచలేదన్నారు. తెలంగాణా కౌన్సిల్ ఎన్నికల్లో అనవసరంగా వేలు పెట్టి చేయి కాల్చుకున్నారాయన. దీంతో హడావుడిగా అమరావతిలో నిర్మాణం ప్రారంభించారన్నారు. అత్యంత ఆధునిక రాజధాని కోసం పెట్టుబడులు ఆకర్షించడానికి సింగపూర్ పేరు ఎంత వాడుకున్నా బాబు ప్రాజెక్టు ముందుకు ≫2



**వారి ఆందోళనకు 2015 శంకుస్థాపనలోనే మూలాలు**


**వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి**

# 86 పార్టీలపై ఇసి వేటు

## జాబితా నుంచి మరో 253 తొలగింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలపై ఫోకస్ పెట్టింది. మంగళవారం కొత్తగా 86 రిజిస్టర్ అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలను జాబితానుంచి తొలగించింది.ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేల్చింది. అంతేకాకుండా మరో 253 పార్టీలు నిరర్థకంగాను, క్రియాశీలకంగా లేవని ప్రకటించింది. ఈ ఏడాది మేనెలనుంచి ఇప్పటివరకు ఎన్నికలసంఘం 537 రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకుంది. ఇవన్నీ కూడా తమ లావాదేవీలు, వార్షిక నివేదికలను ఇవ్వడంలో కూడా ఘోరంగా విఫలం అయ్యాయి. సాధ్యమైనంతగా పరిశీలనలో ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేలింది. ≫2



మీడియాతో మాట్లాడుతూ జలవనరుల శాఖ మంత్రి అంబటిరాంబాబు

# జలయజ్ఞం పూర్తి చేసి జాతికి అంకితం

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో(ఆన్‌గోయింగ్) ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జలవనరుల శాఖకు దిశా నిర్ధేశం చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేయడంతో క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను తనిఖీ చేయడానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్‌ను మంగళవారం మంత్రి పరిశీలించారు. ముందుగా ఆయన జలవనరుల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. అదే విధంగా రోప్ తెగిన పదవ గేటును,హెడ్‌రెగ్యూలేటర్ పైభాగంలో వున్న గేట్ల ఆపరేటింగ్ సిస్టమ్స్, రోప్ రోలర్లను పరిశీలించారు. ఈ సందర ్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు సోమవారం వెలుగొండ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్, బానుకచెర్ల క్రాస్ రెగ్యూలేటర్, అవుకు రిజ్వార్లను పరిశీలిస్తున్నామన్నారు. జలయజ ్ఞంలో భాగంగా దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనులు 2009 వరకు శరవేగం సాగాయన్నారు.ఆయన హఠ్మారణంతో ప్రాజెక్టులకు గ్రహణం పట్టిందన్నారు. ఎన్నో యేళ్ళుగా నీటిలో వున్న గేట్లు సహజంగానే తుపు పడుతాయని, ఈ తప్పు తాము చేసినట్లు తమ అధికారులపై మోపడం సమజసంగా లేదన్నారు. ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించిన అనంతరం నివేధికలను ముఖ్యమంత్రికి సమర్పించడం జరుగుతుందన్నారు. జలయజ్ఞంలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి సిఎం జగన్ చేతుల మీద జాతికి అంకితం చేస్తామన్నారు.

**మంత్రి అంబటికి ఘనస్వాగతం:** మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ వద్ద రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటిరాంబాబు, ఎమ్మెల్యేలు శిల్పాచక్రపాణిరెడ్డి, తొగూరు ఆర్థర్, జిల్లా కలెక్టర్ మనిజీర్ జిలాని సామూన్‌లకు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిఈ కబ్బీర్‌భాష, రాయలసీమ రిజియన్ క్వాలికంట్రోలర్ ఛీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, ఎస్ఈ వెంకటరమ ణయ్య,ఈఈ మనోహర్‌రాజు, డిఈ నాగేంద్రకుమార్, క్వాలిటి కంట్రోల్ ఈఈ రవికుమార్, డిఈ రత్న జయాకరరెడ్డి, తహాశీల్దార్లు పుల్లయ్యయాదవ్, ఎంపిడిఓ మంజూలావాణి,ఈఓపిఆర్‌డి మణిమంజరి, ఎంపిపి సువర్ణమ్మ, జెడ్పీటిసీ జగదీశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ సుధాకరరెడ్డి, సర్పంచ్‌లు పల్లె నిర్మలమ్మ, ప్రకాశం,బాలమద్దిలేటి, ఎంపిటిసీలు కృపాకర్, మోతే వెంకటమ్మ,ఉండవల్లి ధర్మారెడ్డి, సొసైటీ చైర్మెన్ ఈదుల నారాయణ రెడ్డి, నాయకులు శివానందరెడ్డి, దేవసాయం, ≫2



# మళ్లీ గోదావరి ఉగ్రరూపం

>> ఉధృతం కావడంతో స్వచ్ఛందంగా గ్రామాలు విడిచి ఎత్తైన ప్రదేశాలకు, పునరావాస కేంద్రాలకు బాధితులు తరలివెళు_న్నారు. వరద ముంపు గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలవరం ప్రాజెక్టు కాఫర్‌డ్యాం వల్ల వరదనీరు వారాల పాటు నిల్వ ఉండటం వల్ల తాము అన్ని విధాలా నష్ట పోతున్నామని ఆందోళన చెందుతునా న్రరు. గతంలో ఎన్నడూ ఇటువంటి వరదలను చూడలేదని, ఈ విధమైన ఆర్థిక నష్టాన్ని భరించలేదని వారు వాపోతున్నారు. మళ్లీ ఇప్పుడు వరదలు సంబభవించడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పునరావాస కేంద్రాలకు తరలివెళ్తూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుండగా ఒకవైపు వరదలు రావడం.. ప్రజలు స్వచ్ఛందంగా ధర్నాకు దిగారు. వందలాది మంది ఈ ధర్నాలో పాల్గొని తమ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని నిర్వాసితులు ధర్నా దిగుతూ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజక్టు కోసం తాము సర్వసం త్యాగం చేస్తుంటే నిర్వాసితులను ప్రభుత్వాలు పట్టి ్ంచుకోవడం లేదన్న విషయం సర్వత్రా ముంపు గ్రామాల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇక వరదలతో తాము బాధలను ఎదుర్కోలేమని తక్షణమే మాకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తు_న్నారు. ఇదిలా ఉండగా గోదావరి ఎగువ ప్రాంతాల్లో తగ్గుముఖం పడుతున్నట్లు సమాచారం.

## చర్చిద్దాం..రండి!

>> రంగంలోకి దిగింది.ఉభయ రాష్ట్రాలను చర్చలకు పిలిపింది.సమావేశంలో ఏ అంశాలు చర్చించాలన్న దానిపై హోం శాఖ అధికారులకు సమగ్ర సమాచారంతో కోరింది.ఏపీ ప్రభుత్వం మూడు రాజధానులకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేసింది.తరువాత పరిణామాల్లో ఈ బిల్లులు వెనక్కి తీసుకుంది.నూతన సవరణతో ఈ బిల్లు_ పెడతామని తెలిపింది.దీంతో కేంద్రం ఉభయ రాష్ట్రాల మధ్య జరిపే చర్చల్లో ఏపీ మూడు రాజధానుల ప్రతిపాదనపై చర్చించే అవకాశం లేదు.అందుకే కేంద్రం హోంశాఖ సమావేశానికి జారీ చేసిన అజెండా సమావేశంలో రాజధాని ప్రస్తావననే తీసుకుని వచ్చింది.ఏపీకి రాజధాని ఇంకా అధికారికంగా అమరావతి ఉన్నందున కేంద్రం ఒక రాజధాని అంశాన్ని ప్రస్తావించదంటుంది. కొత్త రాజధానిక నిదులు అని పేర్కొంది. కొత్త రాజధాని ఏర్పాటుకు కేంద్ర సహకారం, విద్యాసంస్థల స్థాపన.రాజధాని ర్యాపిడ్ రైల్ అనుసంధానంపై చర్చించాలని కేంద్ర హోంశాఖ అజెండా పొందుపర్చింది. ఈ మూడు రాష్ట్ర రాజధాని వాదన ఉన్నా ఏపీ ప్రభుత్వం ఇందుకు సంబంధించి బిల్లులు వెనక్కు తీసుకున్నందున కేంద్రం ప్రస్తుత రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌భలాక్ల నేతృత్వంలో జరిగే ఈ బేటీకి ఉభయ రాష్ట్రల ప్రధాన కార్యదర్శిలతో పటర రైల్వేబోర్డు చైర్మన్ సహా వివిధ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయరన్నారు.కేంద్ర ఆర్థికశాఖతో పాటు విద్య.రైల్వే.పెట్రోలియం శాఖతో పాటుగా దాదాసే 9శాఖల అధికారులను బేటీకి ఆహ్వానించారు.ఏపీ ఫైనాన్స్ కారో ్రేషనకు సంబంధించి ఈ సమావేశంల కొలిక్కి రాసి పరిస్థితి నెలకుంది. దీనిపై అజెండాలో పొందుపర్చారన్నారు.వీటితో పాటు సింగరేకాలరీస్,ఏపీ మిషనరీ ఇంజినీరింగ్ సంబంధించిన రెండు సంస్థలపై.పన్ను ప్రోత్సహకాలు, రెవెన్యూలోటు భర్తీ ఏపీలో వెనుబడిన 7 జిల్లా ఇవ్వాల్సిన గ్రాంట్‌పై చర్చకు చెల్లించాల్సి వుంది.

## మరో వెయ్యి కోట్ల రుణం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రిజర్వు బ్యాంకు నిర్వహించిన సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రూ.1000 కోట్లు రుణంగా తీసుకుంది.ఈ కొత్త రుణంతో ఏపీ ప్రభుత్వం రూ.48,608 కోట్లు రుణాలను తీసుకున్నట్లయింది.ఈ ఏడాదిలో కేంద్రం విధించిన ఎఫ్ ఆర్‌బీఎం రూ.48000కోట్లు,తాజాగా ప్రభుత్వం తీసుకున్న రుణంతో ఏపీ ప్రభుత్వం ఆ పరిమితిని స్వల్పంగా అధిగమించింది.ప్రభుత్వం తాజా రుణంలో రూ.55కోట్లును 18 ఏళ్ళ కాల వ్యవధికి 7.45 వడ్డీకి తీసుకుంది.మరో రూ.500ల కోట్లను 20 ఏళ్ళ కాల వ్యవధికి రూ.7.45శాతం వడ్డీకి తీసుకుంది. ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల నిర్వాహణ,ఇతరంశాల కోసం ఈ రుణాన్ని సేకరించింది.

# గ్రామాల్లో వైద్యవ్యవస్థ పటిష్టం

>> సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. మన ప్రభుత్వం వైద్యరంగంలో తీసుకుని వచ్చిన మార్పులు ప్రజలకు మంచి చేస్తున్నాయన్నారు. ప్రజలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్ళవచ్చునన్నారు. రాష్ట్రంలో గతంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఎన్‌ఈబీఎల్ ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు. మూడు ప్రాంతీయ డ్రగ్‌స్టోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసామన్నారు.ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉనా ్నయన్నారు..ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సి న పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు,.బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. విశాఖ,తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి కొత్తగా 754 ప్రొసీజర్ల(చికిత్సా విధానాలు) అదనంగా చేరుస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దీంతో మొత్తంగా ఆరోగ్యశ్రీ కింద 3,118 చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నామనా ్నరు.ప్రజలు విస్తృతంగా వైద్యసేవలను వినియోగించుకునేం దుకు అందరికి అందుబాటులో ఆరోగ్యశ్రీ ఫ్యానెల్ ఆస్పత్రి వివరాలు ఉంచాలన్నారు. విలేజీ క్లినిక్‌లు దగ్గర నుంచి అన్ని స్థాయిల ఆస్పత్రుల్లోను,గ్రామ సచివాలయాల్లో ఈ వివరాలు ఉండాలనా ్నరు.రక్తహీనత అనే సమస్య రాష్ట్రంలో ఉండకూడదన్నారు.ఇందుకు వీలుగా తల్లులు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు.ఈ సమీక్షా సమావేశానికి వైద ్యఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, ఆరోగ్యశాఖ ముఖ ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆరోగ్యశాఖ ప్రతే ్యక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్,వైద్య ఆరోగ్యశాఖ కోవిడ్ మేనేజ్‌మెంట్,వ్యాక్సినేషన్ కమీషనర్ ముద్దాదరవి చంద్ర వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె.నివాస్,ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్,గులా ్జర్ తదితరులు హాజరయ్యారు.

## జలయజ్ఞం పూర్తి చేసి జాతికి అంకితం

>> జంగాల పెద్దన్న, కిరణ్‌కుమార్‌రెడ్డి, హేమశేఖరరెడ్డి, తిరుమలేశ్వరరెడ్డి ఉస్మాన్, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మీడియాను అడ్డుకున్న పోలీసులు:** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటిరాంబాబు మంగళవారం పోతిరెడిపాడు హెడ్‌రెగ్యూలేటర్‌ను సందర్శించేందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో మంత్రి, ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, తొగూరు ఆర్థర్ హెడ్‌రెగ్యూలేటర్ పైన వున్న రోపు రోల్లర్లను, గేట్ల ఆపరేటింగ్ సిస్టమ్స్‌ను పరిశీలించేందుకు రెగ్యూలేటర్ పైకి వెళ్లారు. అయితే మెట్ల దగ్గర వున్న పోలీసులు మాత్రం హెడ్‌రెగ్యూలేటర్ పైకి వెళ్ళకుండా ఇటు అధికారులను అటు పత్రికా విలేకర్లను అడ్డుకోవడంతో తీవ్ర విమర్శలకు గురైయారు. అదే విధంగా హెడ్‌రెగ్యూలేటర్‌ను మంత్రి సందర్శించేందుకు వీలు కాకుండా రెగ్యూలేటర్‌కు ఇరువైపుల ప్రభుత్వ, ప్రయివేట్ వాహనాలను పోలీసు పార్కిగింగ్ చేయించడంతో మంత్రి తీవ్ర ఇబ్బందులకు గురైయారు.



మంగళవారం న్యూఢిల్లీలో నిత్యావసర ఔషధాల జాబితాను విడుదల చేస్తున్న కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్‌మాండవీయ

# రాజధానిపై మళ్లీ రచ్చ

>> సాగలేదన్నారు. దాదాపు 30 వేలకు పైటా ఎకరాల పంట భూముల సేకరణతో ఇది రాజధాని ప్రాజెక్టులా లేదని, ఒక పెద్ద రియల్ ఎస్టేట్ పథకంగా ఉందని ఏడేళ్ల క్రితమే ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. జపాన్ వంటి పారిశ్రామిక దేశాల నుంచి పెట్టుబడులు రాబడ్డంలో బుద్ధుడి విగ్రహం, బౌద్ధ మతం పేరు కూడా చంద్రబాబు ప్రభుత్వానికి ఉపయోగపడలేదన్నారు. విభజన చట్టంలో చెప్పినట్లు 2024 నాటికి ఆంధ్రప్రదేశ్ సొంత రాజధాని నిర్మాణం ఓ కొలిక్కి రావాలి హైదరాబాద్ నుంచి అప్పటికి ఏపీ పాలనా వ్యవస్థ వెళ్లిపోవాలన్నారు. కానీ హైదరాబాద్‌లో సెక్రెటేరియట్ సహా ఏపీ కార్యాలయాలు అన్ని కనీసం మూడేళ్లయినా కొనసాగిందిలేదన్నారు.మరో సక్క అమరావతిలో భారీ పెట్టుబడులతో ప్రపంచ స్థాయి రాజధాని నగరం నిర్మాణం ఒక స్థాయికి రాలేదన్నారు. విజయవాడ, గుంటూరు వంటి పాత చిన్న నగరాల మధ్య చంద్రబాబు ఉవ్వేత్తున నిర్మించ తలపెట్టిన రాజధాని నగరం కలగానే మిగిలి పోయిందన్నారు. అంతేగాని అమరావతిలో రాజధాని విధులు ఏవీ ఆగిపోలే దన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలు చక్కగా సాగిపోతున్న ఈ తరుణంలో తెలుగుదేశం పెట్టాలనుకుంటున్న నిప్పు మంటలు లేవకుండానే ఆరిపోక తప్పదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు 18 మాసాల ముందు తెలుగుదేశంతెరలేపిననాటకాలను ఆంధ్రులు నమ్మరు. ఎందుకంటే వారు ఇప్పుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డినేతృత్వంలో చీకూచింతలేని పాలనలో ఉన్నారన్న విషయం అందరూ గుర్తిస్తే మంచిదన్నారు.

# 86 పార్టీలపై ఇసి వేటు

>> ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్ అనూప్‌చంద్రపాండే ఈ 253 పార్టీలపైనా చర్యలకు ఉపక్రమించారు. బీహార్, ఢిల్లీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్టీలు ఎక్కువ ఉన్నట్లు నివేదికలు అందాయి. మొత్తం 253 పార్టీలు నిష్క్రియాపరంగా ఉన్నాయని, కనీసం వాటికిచ్చిన నోటీసులు, లేఖలకు కూడా స్పందించలేదని అలాగే అవేమీ ఒక్క ఎన్నికల్లో కూడా పాల్గొన్న సందర్భాలు లేవని అసెంబ్లీ లేదా పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొన్నట్లు లేదని నివేదికలు అందాయి. 2014నుంచి 2019వరకూ ఈ పార్టీలన్నీ కూడా మనుగడలో లేనట్లు తేలిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. తమిళనాడునుంచి 14, ఉత్తరప్రదేశ్‌నుంచి 34, ఢిల్లీనుంచి 33, తెలంగాణనుంచి తొమ్మిది, కర్ణాటకనుంచి ఆరు పార్టీలు ఈజాబితాలో ఉన్నాయి. అలాగే ఎన్నికలసంఘం జాబితానుంచి 86 పార్టీలను తొలగించింది. సమగ్ర తనిఖీల్లో ఇవికూడా లేనట్లు తేలింది. సంబంధిత రాష్ట్రాల సిఇఒలు నివేదికలు ఇచ్చినట్లు కూడా సిఇసి వెల్లడించారు. తాజా నిర్ణయంతో ఇప్పటివరకూ ఎన్నికల సంఘం 537 ఇలాంటిపార్టీలపై చర్యలుతీసుకుంది. చట్టపరమైన నిబంధనలను 253 పార్టీలు అనుసరించలేదని తేలింది. మరో 16 పార్టీలు 2015నుంచి ఎలాంటి కదలికలు లేవు. ఎన్నికలసంఘం కింద గుర్తులు, రిజర్వేషన్ కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం ఎలాంటిప్రయోజనాలుపొందేందుకు అర్హతను కోల్పోయినట్లు సిఇసి తెలిపారు. అభ్యర్థులకు కామన్‌గుర్తు ఇచ్చే అర్హతకూడా తొలగించారు. 253 పార్టీల్లో 66 పార్టీలు కామన్‌సింబల్‌కోసం ఎన్నికలసంఘాన్ని అభ్యర్థించాయి. అయితే ఇప్పటివరకూ ఎన్నికల్లో పోటీచేయలేదని తేలింది. వాస్తవానికి ఒకే గుర్తును పార్టీ అభ్యర్థులందరికీ కేటాయించాలంటే ఆపార్టీ రిజిస్టరు అయి ఉండి గుర్తింపులేకపోయినా కనీసం ఐదుశాతం అభ్యర్థులను పోటీకి దించి ఉండాలి. ఈపార్టీలు ప్రస్తుతం ఆవిధంగా అభ్యర్థులను కూడా పోటీకి పెట్టలేదని ఎన్నికల సంఘం గుర్తించింది. కొన్ని పార్టీలు పోటీకి నిలబెట్టినా అధికశాతం ఉపసంహరించుకున్న సందర్భాలున్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/09/22

| DAY - SINGAM SERIES Dr No:152 | DAY - KUIL SERIES Dr No:152 |
|---|---|
| 1st Prize Rs.100000/- 561378 | 1st Prize Rs.100000/- 435163 |
| 2nd Prize Rs.7000/- 55010 | 2nd Prize Rs.7000/- 19559 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00146 12560 19450 48894 49654 | 15582 25908 39364 51074 64090 |
| 62082 74201 86164 87927 95034 | 76256 76357 77157 77250 93799 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0731 1310 2890 3685 3715 4016 4079 | 0481 1365 1941 2083 3627 5162 6755 |
| 4093 6954 9706 | 7986 8269 9357 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1708 2298 3231 3840 3914 5200 5509 | 0175 1259 3464 3945 4453 6202 6293 |
| 6275 7481 9211 | 6947 7367 8063 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1523 3507 4806 6107 7649 9324 | 0059 1128 2993 5009 6582 8285 9477 |
| 0095 2041 3545 4864 6192 7794 9412 | 0412 1177 3296 5200 6773 8295 9509 |
| 0102 2090 3701 4924 6284 7854 9505 | 0454 1358 3317 5219 6901 8384 9514 |
| 0400 2295 3733 5208 6315 7944 9572 | 0476 1535 4063 5309 6910 8505 9537 |
| 0481 2403 3822 5318 6473 8124 9628 | 0569 1600 4176 5341 6924 8510 9560 |
| 0565 2453 3939 5429 6542 8224 9673 | 0590 1650 4222 5366 7134 8627 9583 |
| 0688 2634 3972 5442 6750 8349 9678 | 0683 1683 4419 5376 7216 8732 9654 |
| 0707 2899 4080 5491 6911 8475 9687 | 0734 1757 4562 5380 7316 8843 9684 |
| 0821 2967 4089 5533 6930 8516 9716 | 0782 1829 4598 5419 7389 8974 9904 |
| 1070 3254 4198 5664 6947 8536 9904 | 0804 1855 4637 5584 7597 8984 9984 |
| 1206 3284 4399 5802 7010 8753 | 0814 1874 4789 5903 7776 9095 |
| 1339 3319 4520 5846 7066 8849 | 0820 2033 4821 6201 7893 9099 |
| 1347 3382 4538 5865 7419 8892 | 0912 2103 4887 6264 7944 9109 |
| 1420 3407 4646 6031 7439 9051 | 0964 2675 4906 6328 7979 9142 |
| 1493 3447 4649 6079 7546 9060 | 0989 2859 4954 6439 8204 9415 |

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:13/09/22

| DAY - ROSA SERIES Dr No:152 | DAY - DEER SERIES Dr No:152 |
|---|---|
| 1st Prize Rs.100000/- 227186 | 1st Prize Rs.100000/- 647241 |
| 2nd Prize Rs.7000/- 29141 | 2nd Prize Rs.7000/- 24727 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13672 14919 20800 23434 34626 | 01069 11925 14664 21319 23697 |
| 39406 48005 75321 96907 97489 | 29214 48231 48272 53869 58479 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0114 0157 0926 0931 5772 7286 7576 | 0173 0712 3916 5020 5116 6409 6804 |
| 7620 7723 8981 | 7079 9059 9213 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0398 0719 1651 2896 4900 6671 6818 | 0536 0547 3133 5155 5779 6466 7691 |
| 7665 9498 9951 | 8496 8937 9850 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1088 2171 3335 5612 7227 8777 | 0121 1418 2882 4492 5748 7017 9397 |
| 0110 1219 2178 3560 5701 7279 8913 | 0255 1517 3094 4507 5806 7056 9424 |
| 0136 1351 2379 3854 5873 7524 8928 | 0268 1539 3121 4548 6129 7213 9452 |
| 0166 1376 2385 3904 5955 7735 9089 | 0380 1574 3188 4583 6196 7463 9545 |
| 0211 1378 2474 4059 6024 7923 9166 | 0439 1820 3210 4827 6314 7500 9556 |
| 0215 1555 2507 4321 6056 8001 9203 | 0441 1936 3413 4841 6342 7532 9576 |
| 0262 1582 2530 4465 6192 8002 9245 | 0539 2037 3679 4852 6395 7547 9641 |
| 0293 1690 2572 4770 6288 8047 9376 | 0636 2198 3840 5043 6418 7548 9711 |
| 0312 1710 2737 4807 6339 8179 9570 | 0709 2368 4001 5188 6521 8186 9784 |
| 0580 1760 2845 4984 6464 8400 9895 | 0866 2371 4178 5202 6603 8236 9907 |
| 0592 1881 2946 5179 6665 8430 | 0992 2549 4398 5212 6624 8289 |
| 0782 1945 2957 5261 6768 8512 | 0997 2567 4401 5370 6737 8396 |
| 0795 1991 2979 5282 6834 8544 | 1045 2615 4454 5391 6887 8620 |
| 0806 2013 3195 5573 6882 8633 | 1117 2770 4460 5394 6923 9338 |
| 0916 2098 3275 5608 7143 8688 | 1166 2783 4461 5530 7013 9394 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/09/22

| DAY - THANGAM SERIES Dr No:152 | DAY - VAIRAM SERIES Dr No:11 |
|---|---|
| 1st Prize Rs.100000/- 589749 | 1st Prize Rs.50000/- 746923 |
| 2nd Prize Rs.7000/- 32204 | 2nd Prize Rs.7000/- 05760 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05688 13430 17153 21096 38756 | 08206 10139 18511 26885 39540 |
| 44037 58457 71803 78979 98077 | 48827 50960 66799 67449 97435 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2718 2771 4123 4516 5464 6013 6232 | 0786 1294 3517 4412 4836 5182 8006 |
| 6441 7231 8477 | 8279 9436 9787 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0022 0273 0970 3798 3866 5200 6804 | 1205 2479 3372 3878 5288 6043 6747 |
| 7591 8595 9765 | 7273 8629 9332 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1564 3141 3995 5988 8146 9298 | 0175 1694 3315 4671 5737 7161 8703 |
| 0104 1636 3154 4094 6029 8479 9429 | 0379 1708 3357 4738 5836 7212 8910 |
| 0181 1717 3181 4385 6338 8565 9439 | 0694 1808 3426 4749 5965 7261 9155 |
| 0235 1784 3213 4475 6385 8585 9514 | 0803 1959 3432 4788 5992 7298 9221 |
| 0277 1860 3406 4488 6474 8647 9598 | 0873 2085 3595 4808 6478 7328 9379 |
| 0357 1966 3457 4670 6907 8648 9716 | 0892 2158 3780 4897 6592 7454 9498 |
| 0389 1989 3462 5071 6994 8664 9819 | 0920 2224 3891 4975 6642 7550 9574 |
| 0396 2023 3504 5100 7105 8799 9823 | 0959 2418 3895 5141 6673 7700 9627 |
| 0464 2071 3547 5187 7259 9052 9835 | 1011 2460 3938 5148 6738 7874 9635 |
| 0490 2526 3591 5442 7465 9104 9979 | 1080 2491 4030 5360 6820 8008 9936 |
| 0510 2577 3596 5654 7554 9130 | 1162 2508 4124 5389 6837 8178 |
| 1188 2637 3701 5746 7556 9246 | 1213 2978 4160 5507 6866 8382 |
| 1200 2734 3840 5919 7586 9254 | 1261 3011 4210 5537 6882 8394 |
| 1335 2869 3882 5948 7973 9259 | 1384 3217 4367 5610 6917 8463 |
| 1433 3014 3973 5951 8099 9260 | 1492 3289 4378 5694 7134 8517 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/09/22

| DAY - NALLANERAM SERIES Dr No:152 | DAY - MANI SERIES Dr No:11 |
|---|---|
| 1st Prize Rs.50000/- 124995 | 1st Prize Rs.50000/- 318267 |
| 2nd Prize Rs.7000/- 99202 | 2nd Prize Rs.7000/- 19173 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10545 10569 12979 20505 22999 | 14657 15675 17171 36298 42417 |
| 37427 61654 74045 74276 75817 | 48005 63334 72559 72621 73155 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1329 1438 2986 3472 6841 7552 7661 | 0207 0361 2367 2875 3628 5518 7702 |
| 7952 8615 9814 | 8584 9471 9913 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1183 1340 1683 3955 5023 7134 7581 | 0219 0587 1764 1908 1980 2952 4137 |
| 7676 8047 8462 | 4719 5979 8159 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1621 3553 5244 6176 7789 8956 | 0129 1513 3114 3923 6023 7521 9345 |
| 0037 1763 3715 5300 6246 7810 9022 | 0232 1688 3119 4191 6138 7537 9396 |
| 0058 1901 3816 5314 6394 7883 9376 | 0376 1787 3190 4275 6148 7622 9456 |
| 0105 1904 3927 5315 6568 7929 9407 | 0436 1875 3195 4350 6255 7785 9527 |
| 0348 2291 3967 5345 6625 7934 9452 | 0463 1884 3250 4437 6355 7848 9659 |
| 0397 2319 4199 5371 6751 8192 9515 | 0491 1922 3424 4699 6411 7945 9740 |
| 0484 2669 4294 5586 6760 8208 9764 | 0505 1974 3471 4745 6580 8034 9829 |
| 0722 2905 4377 5593 6871 8351 9915 | 0647 2164 3598 4820 6858 8059 9886 |
| 0770 2974 4416 5607 6983 8404 9924 | 0834 2429 3667 5123 6950 8297 9890 |
| 1059 3152 4485 5674 7116 8555 9941 | 0855 2556 3673 5142 6964 8358 9969 |
| 1116 3162 4721 5753 7211 8677 | 0904 2680 3706 5231 7028 8763 |
| 1176 3219 4768 5837 7619 8816 | 1120 2839 3714 5295 7090 8894 |
| 1275 3372 4905 5868 7718 8863 | 1125 2924 3716 5532 7152 8902 |
| 1465 3478 4921 6139 7719 8920 | 1360 2939 3799 5639 7373 8955 |
| 1566 3505 5084 6154 7780 8921 | 1440 3074 3910 5735 7388 8993 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/09/22

| DAY - KUMARAN SERIES Dr No:152 | DAY - VISHNU SERIES Dr No:152 |
|---|---|
| 1st Prize Rs.50000/- 826848 | 1st Prize Rs.50000/- 632624 |
| 2nd Prize Rs.7000/- 35216 | 2nd Prize Rs.7000/- 47685 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21076 39833 48236 50116 51074 | 10245 55032 67266 68803 79501 |
| 51629 58044 64723 69259 81636 | 81142 83228 86706 87885 90591 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0774 1032 3443 5390 6013 6492 7211 | 0741 1681 1904 3127 3695 4513 6315 |
| 8591 8606 9869 | 6666 6718 6972 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0610 1190 2723 3338 3526 4117 5779 | 0148 0246 1465 2564 2680 4020 4192 |
| 6647 8177 9989 | 4396 7554 8400 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0134 1757 3174 4727 5702 7661 8801 | 0015 1347 3137 4404 6213 7375 8756 |
| 0339 1824 3284 4819 6002 7704 8914 | 0121 1392 3183 4542 6322 7417 8809 |
| 0347 1827 3359 4835 6134 7794 9099 | 0270 1406 3250 4674 6412 7504 8948 |
| 0468 2162 3459 4840 6278 7976 9294 | 0318 1442 3416 5068 6424 7583 8961 |
| 0470 2190 3641 4952 6281 7992 9411 | 0338 1482 3629 5109 6437 7778 9078 |
| 0649 2336 3904 4973 6302 8041 9550 | 0350 1626 3689 5144 6439 7794 9196 |
| 0661 2362 3996 5027 6541 8067 9652 | 0363 1679 3706 5426 6693 7986 9325 |
| 0734 2365 4068 5116 6595 8084 9660 | 0523 1856 3748 5444 6704 8116 9408 |
| 0739 2381 4189 5176 6608 8092 9893 | 0545 1963 3822 5539 6755 8195 9653 |
| 0791 2419 4250 5248 6771 8215 9979 | 0577 2081 3872 5558 6869 8366 9692 |
| 0820 2717 4277 5340 6967 8238 | 0685 2165 3941 5887 7012 8521 |
| 0955 2740 4325 5413 6983 8267 | 1024 2535 4066 5909 7024 8524 |
| 1353 2907 4352 5470 7309 8551 | 1036 2548 4265 5945 7093 8535 |
| 1415 2991 4410 5650 7443 8632 | 1257 3029 4280 6095 7146 8658 |
| 1643 3088 4520 5667 7456 8659 | 1313 3045 4377 6199 7330 8728 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/09/22

| SWARNALAXMI SERIES Dr No:152 | DAY - LION SERIES Dr No:11 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948405 | 1st Prize Rs.50000/- 193845 |
| 2nd Prize Rs.7000/- 61192 | 2nd Prize Rs.7000/- 58864 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15405 26527 37924 48618 59430 | 14732 25986 36595 47403 58315 |
| 59516 61839 72244 83265 94101 | 69780 71116 71813 82373 93228 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1639 3418 3537 3653 4137 4659 5867 | 0291 0441 0677 4391 6375 6771 6953 |
| 6563 7639 9947 | 8145 8329 9839 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1706 1986 3727 4254 4810 5453 5990 | 0596 1249 1970 2714 6088 6131 6207 |
| 7003 7044 8984 | 6892 8034 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1856 3566 4564 6273 7893 9230 | 0075 0913 2497 4164 5833 7642 8464 |
| 0403 1908 3659 4592 6330 8185 9270 | 0196 0928 2604 4198 5889 7644 8600 |
| 0471 2082 3800 4622 6721 8197 9372 | 0213 0966 2622 4379 6164 7741 8783 |
| 0651 2197 3849 4673 6834 8289 9380 | 0565 1346 2670 4437 6165 7862 8930 |
| 0763 2326 3918 4894 6882 8647 9456 | 0604 1358 2921 4643 6509 8004 9349 |
| 0773 2536 3947 5220 6894 8676 9687 | 0627 1383 3123 4796 6536 8110 9371 |
| 0810 2565 3962 5279 6917 8695 9721 | 0679 1695 3314 4959 6581 8124 9554 |
| 0855 2567 3982 5362 7114 8718 9723 | 0718 1764 3444 5017 6591 8148 9630 |
| 0986 2689 4056 5603 7251 8817 9794 | 0722 2019 3451 5038 6605 8152 9631 |
| 1082 3004 4111 5707 7343 8927 9979 | 0740 2070 3540 5110 6644 8162 9717 |
| 1232 3161 4211 5825 7461 8991 | 0785 2150 3595 5302 6773 8168 |
| 1340 3173 4286 5888 7584 9091 | 0807 2172 3621 5317 7136 8262 |
| 1630 3225 4356 6133 7613 9099 | 0850 2217 3873 5321 7411 8344 |
| 1638 3239 4418 6144 7655 9125 | 0863 2251 3972 5522 7443 8446 |
| 1739 3255 4422 6250 7675 9131 | 0875 2439 4040 5735 7538 8455 |

## కాంగ్రెస్ పని అయిపోయింది: కేజ్రీవాల్

**అహ్మదాబాద్, సెప్టెంబరు 13:** ఈ యేడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్నారు అరవింద్ కేజ్రీవాల్. అహ్మదాబాద్‌లోని టౌన్‌హాల్‌లో పారిశుధ్య కార్మికులతో సమావేశమయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో పంజాబ్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నప్పటికీ, గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని వచ్చిన ఆరోపణలపై ఓ మీడియా ప్రతినిధి కేజ్రీవాల్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ ఈ ప్రశ్న ఎవరు అడిగారని ఎదురు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడని మీడియా ప్రతినిధి బదులిచ్చారు. దీనిపై రియాక్ట్ అయిన కేజ్రీవాల్, కాంగ్రెస్ పని ఖతమైపోయిందని అన్నారు. ఆ పార్టీ నాయకులు అడిగే ప్రశ్నలను ఎవరూ పట్టించుకోరని మీడియా కూడా సీరియస్‌గా తీసుకోవద్దని సూచించారు. అంతేకాకుండా గుజరాత్‌లో బిజెపికి ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీనే అని కేజ్రీవాల్ ధీమాగా చెప్పారు. గుజరాత్ ఓటర్లు బిజెపిపై విముఖతతో ఉన్నారని, అలాగే వారు కాంగ్రెస్‌కు కూడా ఓటు వేయాలని అనుకోవడం లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి ప్రజలు తమ ఓటు హక్కును వృథా చేసుకోవద్దన్నారు. ఆప్ వైపే అందరూ చూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సామాజిక కార్యకర్త మేధా పాట్కర్‌ను గుజరాత్ సిఎం చేయాలని ఆప్ చూస్తోందని బిజెపి చేసిన ఆరోపణలపై కేజ్రీవాల్ తనదైన శైలిలో స్పందించారు. నరేంద్ర మోడీ తర్వాత సోనియా గాంధీని ప్రధాని చేయాలని బిజెపి ప్లాన్ చేస్తోందని తాను ఆరోపిస్తున్నానని, బిజెపి దీనిపై ఏమంటుందని ప్రశ్నించారు.

## జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 తిరిగి తీసుకొస్తాం

### పిడిఎఫ్ అధినేత్రి మెహబూబా ముఫ్తీ

**శ్రీనగర్, సెప్టెంబరు 13:** జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి పునరుద్ధరిస్తామని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పిడిఎఫ్ అధినేత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. కశ్మీర్‌కు ప్రత్యేక హోదా తిరిగి తేవడం సాధ్యం కాదని ఆజాద్ అభిప్రాయపడ్డారు. కశ్మీర్లఓ ఆర్టికల్ 370ని తిరిగి తేవాలంటే కాంగ్రెస్‌కు పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ కావాలని, అది తన జీవితకాలంలో కశ్మీర్‌కు రాదని ఆయన ఎద్దేవా చేశారు. దీనిపై ముఫ్తీ స్పందించారు. 'ఇది ఆజాద్ వ్యక్తిగత అభిప్రాయం. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరించబడుతుందని దృఢంగా విశ్వసించే స్వరాలు ఉన్నాయి. అందులో నేను కూడా ఉన్నా. ఆర్టికల్ 370ని తొలగించడం సమస్యను మరింత క్లిష్టతరం చేసిందని నేను భావిస్తున్నాను. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్, వారి దురాగతాలను అంతంచేసింది. అదేవిధంగా జమ్మూకశ్మీర్‌లో ఇటువంటి అనేక స్వరాలు ఉన్నాయి. మేము ఆర్టికల్ 370ని పునరుద్ధరించడమే కాకుండా ఈ వివాదాన్ని కూడా పరిష్కరిస్తాము అని గట్టిగా విశ్వసిస్తున్నాము' అని ఆమె పేర్కొన్నారు.

## హిజాబ్ ధరించేవారిని గౌరవంగా చూడాల్సిందే

### సుప్రీంలో పిటిషనర్ల వాదన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** హిజాబ్ ధరించిన మహిళలను వ్యంగ్య చిత్రాలుగా చూడకూడదని, వారిని గౌరవంగా చూడాలని పిటిషనర్లు అయిన విద్యార్థినులు సుప్రీంకోర్టును కోరారు. కర్ణాటక హైకోర్టు హిజాబ్ నిషేధాన్ని సమర్థిస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా వారు సుప్రీంకోర్టును ఈ మేరకు అభ్యర్థించారు. 'హిజాబ్ ధరించిన స్త్రీలను వ్యంగ్య చిత్రాలుగా చూడకూడదు. వారిని గౌరవంగా చూడాలి. వారు దృఢ సంకల్పం గల స్త్రీలు, దీని వల్ల తమకు అధికారం లభించిందని వారు భావిస్తారు. వారి తీర్పులను ఎవరూ వారిపై విధించలేరు' అని సీనియర్ న్యాయవాది యూసుఫ్ ముచ్చాల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి రిఫర్ చేయాలని న్యాయమూర్తులు హేమంత్ గుప్తా, సుధాన్షు ధులియాలతో కూడిన ధర్మాసనాన్ని కూడా ఆయన కోరారు. కేవలం తలపై గుడ్డ ధరించారన్న కారణంతో విద్యను తిరస్కరించడం సబబు కాదని వాదించారు. హిజాబ్ ధరించిన విద్యార్థులకు ప్రవేశం నిరాకరించడం వల్ల విద్య, వ్యక్తిగత గౌరవం, గోప్యతతతో పాటు మతాన్ని ఆచరించే ప్రాథమిక హక్కుకు భంగం వాటిల్లిందని సీనియర్ న్యాయవాది వాదించారు. మనస్సాక్షికి హక్కు, మతాన్ని ఆచరించే హక్కు పరస్పర విరుద్ధమని హైకోర్టు చెప్పిందని జస్టిస్ గుప్తా అన్నారు. విచారణ సందర్భంగా, ఖురాన్ యొక్క వ్యాఖ్యానంలోకి హైకోర్టు వెళ్లకూడదని లాయర్ ముచ్చల వాదించారు.

## నాసా 'ఆర్టెమిస్ 1' మరింత ఆలస్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ఆర్టెమిస్-1' ప్రయోగం మరింత ఆలస్యం కానుంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగం పలు కారణాలతో ఇప్పటికే రెండు సార్లు వాయిదాపడిన విషయం విదితమే. సెప్టెంబరు 23వ తేదీన మూడోసారి ప్రయోగానికి షెడ్యూల్ ఖరారుచేశారు. అయితే దీన్ని మరికొద్ది రోజులకు వాయిదా వేయాలని తాజాగా నాసా నిర్ణయించింది. ప్రయోగ వాహంనలో తలెత్తిన సాంకేతిక, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు మరింత సమయం అవసరమని ఇంజినీర్లు కోరారు. దీంతో ఈ ప్రయోగాన్ని సెప్టెంబరు 27న చేపట్టాలని నాసా నిర్ణయించింది. ఈ మేరకు బ్లాగ్‌లో అప్‌డేట్ ఇచ్చింది. అయితే మళ్లీ ఏదైనా సమస్య తలెత్తి సెప్టెంబరు 27న ప్రయోగం చేపట్టడం సాధ్యంకాకపోతే, మళ్లీ అక్టోబరు 2న లాంచ్ విండో అందుబాటులో ఉంది.

## వారం - వర్జ్యం

**14-9-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తర

చవితి ఉ.11-49; అశ్విని ఉ.9-24

శేష వర్జ్యం ఉ.6-57;

తి.వర్జ్యం రా.7-21 ల 9-00

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. శత్రువులు మిత్రులవుతారు. ధన లాభం.

**వృషభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ఉద్యోగులకు పదోన్నతి.

**మిథునం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. పెద్దల పట్ల మీ బాధ్యత నిర్వహిస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపారులకు స్వల్ప నష్ట సూచన లున్నాయి. కుటుంబంలో కలతలు.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కారం.

**మకరం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. కోర్టు తీర్పు అనుకూలం. చర్చలు వాయిదా.

**కుంభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. వాహన యోగం.

**మీనం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆరోగ్యకరమైన సమాజానికి ప్రకృతి వ్యవసాయ పంటలు అవసరం

## గోఆధారిత వ్యవసాయ రైతులతో టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువుల ద్వారా పంటలు పండించడం వల్ల ఆహార ఉత్పత్తులు వ్యాధులు కలిగించేవిగా తయారయ్యాయని, ఆరోగ్యకరమైన సమాజానికి ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించాల్సిన అవసరం ఏర్పడిందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. గోఆధారిత వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించేలా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించిందన్నారు. ఆ దిశగా ఇప్పటికే తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం నివేదించే నైవేద్యం ప్రసాదం తయారీకి కూడా గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నిత్యఅన్నప్రసాదం భవనంలో వేలాదిమంది భక్తులకు వడ్డించే అన్నప్రసాదం కూడా గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఉత్పత్తులతోనే తయారుచేయడానికి రైతులు సహకరించాలని కోరారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో చిత్తూరు. తిరుపతి, కడప, అన్నమయ్య,కర్నూలు, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం నిర్వహించారు. గోధారిత వ్యవసాయాన్ని సాగించే రైతులను ప్రోత్సహించే దిశగా టిటిడి చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ



సందర్భంగా ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో రోగాలు లేని సమాజాన్ని చూడాలనే ఉద్దేశ్యంతో పూర్తిగా వ్యవసాయాన్ని ప్రకృతి గోఆధారిత ఎరువులతో సాగించాలని రైతులను కోరారు. ఈ వ్యవసాయంతో పండించిన కూరగాయలు, పప్పులు, బియ్యం, పండ్లు తదితర వాటిని టిటిడినే కొనుగోలుచేస్తుందన్నారు. గోవిందునికి గోఆధారిత నైవేద్యం పేరుతో రోజూ రుచిగా,శుచిగా నైవేద్యప్రసాదాలు తయారుచేస్తున్నట్లు తెలిపారరు. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో తిరుమలేశునికి నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి వీలుగా 12 రకాల ఆహారపదార్థాలు అవసరమవుతాయన్నారు. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు ఆహారపదార్థాలను ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల నుంచి కొనుగోలుచేస్తామన్నారు. గోఆధారిత వ్యవసాయం సాగించే కూరగాయల రైతులను ఈ వ్యవసాయం చేస్తున్న రైతులకు అనుసంధానం చేసి వారినుంచి మెళకువలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయం సాగిస్తున్న తిరుపతి,చిత్తూరుజిల్లాల్లోని రైతులను మరింతగా ప్రోత్సహించేందుకు టిటిడి ముందుకు వస్తుందని, ఈ రైతులు పండించే పంటల కొనుగోళ్ళుకు ప్రాధాన్యతనిస్తామన్నారు. ఈ ఉత్పత్తులకు నిల్వచేసుకునే స్టోరేజీలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రెండవవిడతలో అన్నమయ్య, కడప, నెల్లూరుజిల్లాల్లోని రైతులకు ప్రోత్సాహం ఉంటుందన్నారు. అనంతరం తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య, కర్నూలు,నెల్లూరుజిల్లాలకు చెందిన ప్రకృతి వ్యవసాయం సాగిస్తున్న మహిళా రైతులు తమతమ అభిప్రాయాలను, పంటలు పండించే విధానం , ఉత్పత్తులు, గిట్టుబాటు ధరలు తదితర వాటిపై సూచనలు చేశారు. అనంతరం రైతులను శ్రీవారి లడ్డువడ ప్రసాదంతో సత్కరించారు. ఈ సమావేశంలో టిటిడి అన్నప్రసాదం విభాగం డిప్యూటీ ఇఓ శెల్వం, క్యాటరింగ్అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు ముందే తిరుమలలో భక్తుల రద్దీ

**తిరుమల,సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సాధారణరోజు మంగళవారం ఉదయం 7గంటలకు వైకుంఠమ్‌లో 26కంపార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు. సర్వదర్శనానికి 16గంటలు సమయం పడుతుంది. సాయంత్రానికి ఈ రద్దీ పెరిగింది.బ్రహ్మోత్సవాలకు ముందే భక్తులు భారీగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శిం చుకుంటున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు,టీ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## 21నుంచి ఎస్వీ శిల్పకళాశాలలో సంప్రదాయ శిల్పకళపై సదస్సు




**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి వద్ద టిటిడికి చెందిన ఎస్వీ శిల్పకళాశాలలో ఈనెల 21నుంచి మూడురోజులపాటు సంప్రదాయ శిల్పకళపై సదస్సు జరగనుంది. ఈనెల 21న ఉదయం 9గటంలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మూడురోజులపాటు 12మంది నిష్ణాతులు పలు అంశాలపై ఉపన్యసిస్తారు. వీటిలో శిల్పశాస్త్రాల ప్రకారం దక్షిణ భారతదేశంలో ఆలయాల నిర్మాణం, హిందూ ఆలయాల పరిణామక్రమం, లోహశిల్పాల తయారీ విధానం, విగ్రహప్రతిష్ట విధానం, సంప్రదాయ శిల్పకళలో మెళకువలు, శిల్పశాస్త్రాల్లో ప్రతిమా లక్షణాలు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాల్లో ఆలయ నిర్మాణ మెళకువులు, శైవ ,వైష్ణవ, శాక్తేయ ఆగమాలపై ఉపన్యాసం, భారతీయ రూఖాచిత్రాల చరిత్ర, దక్షిణ భారతదేశ ఆలయాల్లో ప్రసాదాల ప్రాముఖ్యత, సుధాశిల్పాల తయారీ విధానం ,ఆలయాల నిర్మాణానికి సంబంధించిన అంశాలు ఉన్నాయి. శిల్పకళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరెడ్డి ఈ కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఎలక్ట్రిక్ ఏసి బస్సులొచ్చేశాయ్ !

## బ్రహ్మోత్సవాలకు ముందే ఘాట్‌లో రయ్‌రయ్



ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఒక ఎలక్ట్రికల్ బస్సు తిరుపతి అలిపిరి డిపోకు చేరింది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి నూతన బస్సులు నడపడం ఆనవాయితీ. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలను ఆలయానికే పరిమితం చేసి ఏకాంతంగా నిర్వహించిన విషయం విదితమే. ప్రస్తుతం సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు అంగరంగ వైభవంగా భక్తుల మధ్య జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి విద్యుత్ బస్సులు నడిపేందుకు సిద్ధమైంది. 39మంది సీటింగ్ కెపాసిటీతో ఈ బస్సులు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఈ బస్సుకు గేరువుండదు. డ్రైవర్ కూర్చున్న సీటు వద్ద బ్రేకు, ఎక్స్‌లేటర్ మాత్రమే ఉంటాయి. వైఫై తోబాటు డిస్‌ప్లేస్క్రీన్, వాకీటాకీ ,బస్సుకు ముందు వెనుక వైపు సిసికెమెరాలు, ఉన్నాయి. ఛార్జింగ్ పోర్టుకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పూర్తిగా అద్దాలు మూసిఉండటంతో ప్రతి సీటు వద్ద అత్యవసర విండో అమర్చారు. తిరుమల,అలిపిరి డిపోల్లో బ్యాటరీ ఛార్జింగ్ వ్యవస్థకు అవసరమైన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఛార్జింగ్ పాయింట్ బాక్సులు కూడా రెండు డిపోలకు చేరాయి. తిరుమల ఘాట్‌లో డీజిల్‌తో నడిచే బస్సుల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణం కలుషితమైపోయిందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేశారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాల ముందే తిరుమల-తిరుమల మధ్య ఘాట్‌లో డీజిల్ వాహనాలకు బదులు విద్యుత్‌తో నడిచే వాహనాలను నడపాలనే ఆలోచనకు వచ్చారు.అయితే ఆ ఆచరణ ఇప్పుడు కార్యరూపం దాల్చింది. తిరుమలఘాట్‌లో విద్యుత్ బస్సులు నడిపే ప్రయోగాన్ని ఆర్టీసి అధికారులు పలు దఫాలుగా పరిశీలించారు. ఘాట్‌లో విజయవంతంగా నడవడంతో మరిన్ని బస్సులును తీసుకువచ్చి పూర్తిస్థాయిలో విద్యుత్ బస్సులు నడపాలనే నిర్ణయానికి వచ్చారు. తొలుత విద్యుత్ బస్సులు జులై మొదటి వారంలో ఘాట్‌లో చక్కర్లు కొడతాయని భావించారు. అయితే అందుకు తగ్గట్లు మౌళిక వసతులు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, అలిపిరి,తిరుమల డిపోల్లో విద్యుత్ బస్టాండులు మార్పుచేసే పనులు మొదలు కాలేదు. రెండుగంటలు పాటు ఛార్జింగ్ చేస్తే 200కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఆరు హెవీడ్యూటీ బ్యాటరీలు ఉంటాయి. వీటి ఛార్జింగ్‌కు 2గంటలు సమయం పడుతుంది.

ఈ బస్సులకోసం తిరుపతి,తిరుమలలో 40వరకు ఛార్జింగ్‌పాయింట్లు ఏర్పాటుచేసే దిశగా పనులు జరుగుతున్నాయి. తిరుమల-తిరుపతి తోబాటు రేణిగుంట విమానాశ్రయం వరకు విద్యుత్ బస్సులు నడపాలనేది ప్రతిపాదనలు. తిరుపతి అలిపిరి డిపోలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా చూడనున్నారు. విద్యుత్ బస్సులు ఘాట్‌లో ప్రయాణిస్తే ప్రయాణీకులకు సౌలభ్యంగా వుంటుందని చెబుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇప్పటికే విద్యుత్‌తో నడిచే కార్లను వినియోగిస్తున్నారు. వీటికి ఛార్జింగ్ పాయింట్లు కూడా గ్యారేజీలలో ఏర్పాటుచేశారు.

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల-తిరుపతి మధ్య నూతన ఏసి బస్సులు ఆర్టీసి తీసుకువచ్చే సంప్రదాయానికి శ్రీకారంచుడుతూ ఈ ఏడాది 50 ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది.



డిగ్రీ ఫలితాలను విడుదల చేస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

## ఎఎన్‌యు దూరవిద్య డిగ్రీ చివరి యేడాది ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు13, ప్రభాతవార్త:** యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం జూన్/జూలై నెలల్లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల చివరి ఏడాది ఫలితాలను మంగళవారం ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. బి.ఏ, బి.కాం (జనరల్, కంప్యూటర్స్), బి.యస్సీ, బి.హెచ్‌యం కోర్సుల ఫలితాలు విడుదల చేసినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్ మాట్లాడుతూ ఫలితాలకు సంబంధించి ఎవరైనా రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే ఒక్కో పేపర్‌కు రూ.770లను ఈనెల 30వ తేదీలోగా ఫీజు చెల్లించి వచ్చే నెల 3వ తేదీలోగా కో-ఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని సూచించారు. కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు సకాలంలోనే సర్టిఫికెట్‌లు పంపనున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య పి.సిద్దయ్య, దూరవిద్య డిప్యూటీ రిజిస్ట్రార్ సి.హెచ్.ఉషారాణి, సిటిఏ డాక్టర్ నాగరాజు, సూర్య సిస్టమ్ ప్రతినిధి వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం

## ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో విఫలమవుతున్న ప్రజాప్రతినిధులు



గడప గడప కార్యక్రమంలో సమస్యలను వివరిస్తున్న మహిళ

**సచివాలయం, సెప్టెంబర్13, ప్రభాతవవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా చేసే అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. అయితే ఆదేశానుసారం ప్రజల్లోకి వెళుతున్నప్పటికీ మొక్కుబడిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి కారణాలు గత మూడేళ్లుగా ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కొనసాగించలేని ఎమ్మెల్యేలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పథకాలు అందని కొందరు లబ్ధిదారులు నేరుగా ప్రశ్నించడంతో మొఖం చాటేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ముఖ్యంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గ్రామ స్థాయి నుంచే వర్గాలుగా ఏర్పడి కార్యకార్తలకే సంక్షేమ పథకాలు అందించలేదన్న విమర్శలు ఉన్నాయి. దీనకి కొన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో అగ్రవర్ణ నాయకత్వంతో పొసగని వైనంతో ఎమ్మెల్యేలు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. పలుచోట్ల అధికారపార్టీలో ఉన్న ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం గడప గడప కార్యక్రమంలోనే సదరు నేతలను నిలదీస్తున్నారు. దీంతో గడపగడపకూ మన ప్రభుత్వం తూతూమంత్రంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారులతో కలిసి తూతూ మంత్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి.



# బయోపెస్టిసైడ్స్ వాడకంలో పొగాకు రైతులకు శిక్షణ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** వర్జీనియా పొగాకు పండించే రైతులు నారుమళ్ళు పెంపకంలోనూ, పొగాకు తోటలు వేసేటప్పుడు సస్యరక్షణ కోసం టుబాకో బోరు అందించే సూచనలు, సలహాలను పాటించాలని పలువురు అధికారులు కోరారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని మార్కండేయపురం, చల్లావారిగూడెంలో మంగళవారం టుబాకో బోర్డు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం టుబాకో బోర్డు పొగాకు వేలం కేంద్రాలు 18, 32ల ద్వారా పొగాకు రైతులకు వర్జీనియా పొగాకు సాగులో బయోఫెస్టిసైడ్స్, బయోఫెర్టిలైజర్ తయారీ, వాడకంపై రైతులకు శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం 18లో మార్కండేయపురంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో టుబాకో బోర్డు, గుంటూరు హెడ్ ఆఫీస్‌నుంచి ఆక్షన్ మేనేజర్ జి.దామోదర్, సురేఖ, ఎన్ఐపీహెచ్ఎం హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు దామోదరాచారి, బసవరాజు జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం అధికారి బి.శ్రీహరి, రైతు నాయకులు కూచిపూడి రమేష్, ఎస్‌జీవో సుధీర్ పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం 32వవేలం కేంద్రం ద్వారా మండలంలోని చల్లావారిగూడెంలో జరిగిన శిక్షణకార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలతో పాటు వేలం కేంద్రం నిర్వహణాధికారి మహేష్,ఎస్‌జీవోమహేష్,రైతునాయకులు సత్రంవెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్రీడలకు మూడు రోజుల ప్రత్యేక సెలవులు

### పాత 13 జిల్లాల ప్రాతిపదికన ప్రతి జిల్లా నుండి 75 మంది చొప్పున 1200 క్రీడాకారులు

### విఆర్‌ఏ, విఆర్‌ఓలతో పాటు అటెండర్ నుండి డిప్యూటీ కలెక్టర్‌ల వరకు

### ఏపిజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు , చేబ్రోలు కృష్ణమూర్తి

**సచివాలయం. సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** రెవెన్యూ క్రీడలకు మూడు రోజుల పాటు ప్రత్యేక సెలవులను మంజూరు చేసిన ప్రభుత్వానికి ఏపిజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు చేబ్రోలు కృష్ణమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పని ఒత్తితో సతమతమవుతున్న రెవిన్యూ ఉద్యోగులకు కొంత మానసిక ఉల్లాసం కలిగించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సర ం నవంబర్ 11 నుండి 13 వరకు రాష్ట్ర స్థాయి 6వ రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలను గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిదా ్యలయం నందు జరపాలని ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందనా ్నరు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములలో పాల్గొనే క్రీడాకారులకు నవంబర్ 10. 2022 ( క్రీడాకారులందరూ వచే ్చ రోజు), నవంబర్ 11 (క్రీడలు ప్రారంభం రోజు), నవంబర్ 14 (క్రీడాకారులందరూ తిరిగి వెళ్లే రోజు) తేదిల మూడు రోజులు ప్రత్యేక సెలవులు (స్పెషల్ కాజువల్ లీవ్) లకు ప్రభుత్వం అనుమతించిందనా ్నరు. అలాగే నవంబర్ 12, 13 (క్రీడలు ముగింపు రోజు) తేదిలు ప్రభుత్వ సెలవు రోజుల అయినందున వాటిని కూడా వినియోగించుకోవడానికి ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ 6వ రాష్ట్ర స్థాయి క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలలో రెవిన్యూ శాఖలో గ్రామ స్థాయిలో పని చేస్తున్న గ్రామ రెవిన్యూ సహాయకులు (విఆర్ఏలు), గ్రామ రెవినూ ్య అధికారులు (విఆర్ఓలు), అటెండర్ నుండి డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ వరకు పాల్గొంటారన్నారు. పాత 13 జిల్లాల ప్రాతిపదికన ప్రతి జిల్లా నుండి 75 మంది చొప్పున మరియు సీసీఎల్ఏలు, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లందరు కలిపి దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొంటరన్నారు. రెనిన్యూ క్రీడలను విజయవంతం చేయుటకు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కోరిన వెంటనే మూడు రోజుల పాటు ప్రత్యేక సెలవులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలను సంఘ నాయకులు బొప్పరాజు మరియు చేబ్రోలు కృష్ణమూర్తి తెలిపారు.

# ప్లాస్టిక్ నిషేధంపై నిబంధనలు కఠినతరం

### ఉత్పత్తిదారులను గుర్తించి ప్రత్యామ్నాయాలు కల్పిస్తాం

### విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు: కమిషనర్ షాహిద్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన ప్లాస్టిక్ నిషేధంపై నిబంధనలు కఠినతరం చేసి పూర్తిగా ప్లాస్టిక్ నిరోధానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ షాహిద్ స్పష్టం చేశారు. అదే విధంగా ప్లాస్టిక్ వస్తువులను తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేసే ఉత్పత్తిదారులను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ రంగాలవైపు దృష్టిసారించే విధంగా మెప్మా శాఖ ద్వారా అవసరమైన ఆర్థిక సహకారం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ నివారణలో నగరపాలక సంస్థ సిబ్బంది కీలక భూమిక పోషించాల్సి వుందన్నారు. అందువల్ల సిబ్బంది ఎవరైనా విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తేలేదని, ప్లాస్టిక్ నిరోధానికి ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు. మంగళవారం రాత్రి ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ షాహిద్ గ్రామదీప్ సంస్థ నిర్వాహకురాలు మహేశ్వరితో కలిసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి 17 రకాల ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏలూరు నగరంలో సింగిల్ విండో ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ విక్రయదుకాణాలపై తనిఖీలు చేసి అపరాధ రుసుం విధించడం జరిగిందన్నారు. అలాగే ప్రధానంగా హోటళ్ళు, సినిమా థియేటర్లలో క్యాంటీన్లను తనిఖీ చేసి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగిందన్నారు. దశల వారీగా ప్లాస్టిక్ నిరోధానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. అలాగే ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో మట్టి కప్పులు, పింగాణీ వస్తువులు, జ్యూట్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ఇతరత్రా వాటిని వినియోగించే విధంగా నగరంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ప్రధాన హోటళ్ళు, సినిమా థియేటర్లలో ప్లాస్టిక్ వినియోగంపై గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా నిరంతరం మార్కెట్‌లో పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది దుకాణాలపై తనిఖీలు చేస్తూ అపరాధ రుసుం విధిస్తున్నారన్నారు. త్వరలోనే ఏలూరు నగరంలో విలీనమైన పంచాయతీల్లో వున్న పరిశ్రమల ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తి అయ్యే పరిశ్రమలను గుర్తించేందుకు పరిశ్రమల అధికారులను సమన్వయ పరుచుకుని ముందుకు సాగుతున్నామన్నారు. ప్లాస్టిక్ నివారణను ఒక ఉద్యమంలా చేపట్టామని ఇందులో భాగంగానే కార్పొరేషన్ శాఖ, గ్రామదీప్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నగరంలో పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అదే సమయంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపర్చడానికి కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. నగరంలో ప్లాస్టిక్ ఫ్రీ జోన్స్‌ని ఏర్పాటు చేసే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే ఆళ్ళనాని, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, పాలకవర్గం సహకారంతో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పధకాలు సక్రమంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేందుకు పరిపాలనలో పలు మార్పులు చేశామన్నారు. ఎప్పటి నుండో కార్పొరేషన్‌లో వివిధ



ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ షేక్ షాహిద్

విభాగాల్లో పాతుకుపోయిన ఉద్యోగులను పరిపాలనా సౌలభ్యం రీత్యా వేరే విభాగానికి బదిలీ చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య విభాగంలో కార్మికులందరూ తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని పైరవీలు చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేశామని, ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ నిరోధానికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, అందువల్ల ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కమిషనర్ షాహిద్ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కమిషనర్ బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓలు గోపాల్ నాయక్, మాలతీరాణి, గ్రామదీప్ సంస్థ నిర్వాహకురాలు మనోహరి తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్‌యు విద్యార్థులకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు13, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో విద్యార్థిని విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ఉచితంగా అందిస్తున్నట్లు ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. మంగళవారం వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ డైనమిక్ కరాటే సంస్థ మార్షల్ ఆర్ట్స్ శిక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు కిషోర్ శిక్షణ ఉద్దేశాలను వివరించారు. ఏఎన్‌యు విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కోర్సు నేర్చుకోవాలనుకునేవారికి ఉచితంగా యూనిఫామ్ అందిస్తామని వీసి ప్రకటించారు. బాలబాలికలకు వేర్వేరుగా ఈశిక్షణ ఉంటుందని వివరించారు. ఈ శిక్షణకు ఒక్కరు హాజరైనా కూడా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యక్తిగత శిక్షణతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, బాలబాలికల వసతిగృహాల ఛీఫ్ వార్డెన్, వార్డెన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ షకీలా, డాక్టర్ అఖిలా జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.డి/టి1/250/2022-23, టెండరు నోటీసు తేది: 12.09.2022
... 20.09.2022 ... 26.09.2022 ...
www.tender.apeprocurement.gov.in
DIPR.No.5894/CL/Advt/1/1/2022-23 తేది: 13.09.2022

తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఈ-వేలం ప్రకటన
No.PSO0-II/e-auction/1/2020-21 తేది: 12.09.2022
... 7337318404/7337445545/7337445546 ...
DIPR.No.6666-PP/CL/Advt/1/2022-23 తేది: 13.09.2022

వార్త

సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.

-సోక్రటీస్

# ప్రజారోగ్యాన్ని పీల్చేస్తున్నదెవరు?


జనారోగ్యమే జాతికి మహాభాగ్యం, దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యవిషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ దేశప్రజలందరికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులతో తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ ప్రభావంతో రకరకాల మహమ్మారులు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నాయి. తమ నివాస ప్రాంతాల్లో వాతావరణం ఉన్నట్టుండి మారిపోవడంతో ఆ మార్పులు తట్టుకోలేక కొన్నిరకాల కీటకాలు, జంతువులు వేరే ప్రాంతాలకు వలసవెళ్లడం, అక్కడి వాతావరణం సరిపోక వైరస్‌ల ఉత్పరివర్తనాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఒకటిన్నర దశాబ్దంగా ఎన్నో వైరస్‌ల వ్యాప్తిని వాతావరణ మార్పులకు పరోక్షంగా కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ఇలా వస్తున్న వ్యాధుల్లో కొన్నింటిని నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూ వీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. మన శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. కొత్తగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా ప్రస్తుతం తాత్కాలికంగా కొంతమేరకు శాంతించింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూవ్యాధి విజృంభించిందనే చెప్పొచ్చు. ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా తదితర వ్యాధుల నుంచి రోగనిరోధక శక్తిఉన్నవారు బయటపడిన దాఖలాలున్నట్లు వైద్యులు చెప్తున్నారు. అయితే మధుమేహం, గుండెపోటు తదితర వ్యాధులున్నవారు వీటిని తట్టుకోవడం కష్టమని జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇస్తున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలుసు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధకశక్తి ఒక్కరోజులోనో, వారం రోజులోనో, నెల రోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండే సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి. ఏమేరకు అందిస్తున్నామో, ఎంతవరకు అందుతున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహారం లోపంతో దేశంలో ప్రధానంగా కోట్లాది మందినిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలోనే ఉన్నారు. వారికి రోగనిరోధక శక్తి ఎలావస్తుంది, ఎక్కడి నుండి వస్తుంది. ఇవన్నీ ప్రకృతి పరంగా వాతావరణంలో వస్తున్న మార్పులవల్ల సోకుతున్న వ్యాధులు అయితే ఇక కొందరు తమకుతాముగా వ్యాధులను తెచ్చుకొని సమాజంపై వదులుతున్నారు. ఆర్థికంగా, ఆరోగ్యకరంగా ధూమపానం, మద్యపానం, మత్తుపదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. మద్యపానం, ధూమపానం ఈరెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే, మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరులుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో ఏదో నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ధూమపానంవల్ల అది తాగేవారే కాదు వారు వదులుతున్న పొగను పీలుస్తున్న చుట్టు పక్కల వారు కూడా అనారోగ్యం పాలవుతున్నారనే విషయాన్ని ధూమపాన ప్రియులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా నూటముప్పై కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతుంటే భారత్ లో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. చుట్టా, బీడీ, సిగరెట్ హుక్కా, రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండో స్థానానికి చేరుకున్నది. ఈ సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని గుర్తించారు. ఇదేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తుంది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పెద్దలు మనసు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

సంపద ఉప్పునీరు లాంటిది, ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

సవ్య వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యకృత్యంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామనేదే ముఖ్యం.



వివేకానంద

## ప్రజావాక్కు



### పశు సంచారాన్ని కట్టడి చేయాలి

రాత్రిపగలు తేడా లేకుండా పట్టణాలు, నగరాల రహదారులపై తిరుగుతున్న పశువులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశువుల పెంపకందారులు వాటి ఆలనా పాలనను గాలికొదిలేస్తున్నారు. దీంతో అవి రహదారుల వెంటతిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రధాన రహదారులపై తిష్ట వేయడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. వాహనాలు శబ్దం చేస్తున్నా కదలడం లేదు. వీటివల్లప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. రోడ్ల డివైడర్ల మధ్యలో ఉన్న మొక్కలను సైతం తినేస్తున్నాయి. తోపుడుబండ్లవ్యాపారస్తులు, నడిచివెళ్లే వారు ఇబ్బందిపడుతున్నారు. పురపాలక, నగరపాలక అధికారులు వీటి యజమానులతో మాట్లాడి నియంత్రణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో సంచరించే వాటిని బందలదొడ్డికి తరలించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### శ్రీలంకలోని తెలుగువారిని ఆదుకోవాలి

శ్రీలంకలో ఎక్కువమంది ప్రజలు భారతదేశం నుండి వలస వెళ్లిన వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. తూర్పు శ్రీలంకలోని అంపారాజిల్లాలోని అలైయదివేంబు డివిజన్‌లో అలిక్కంబాయి అటవీ ప్రాంతంలో యాచక వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రాజురాజ సింహ 2 భారత్ నుండి శ్రీలంకకు వలస వెళ్లినప్పుడు ఆయన వెంట ఈ తెలుగు ప్రజలు కూడా వెళ్లారని కొంతమంది చరిత్రకారులు చెబుతు న్నారు. కొంత మంది వీరు నేరుగా శ్రీలంకకు వెళ్లారని చెబుతున్నారు. మొదట్లో వీరు హిందువులుగా ఉన్నారు. వీరు విద్య,వైద్యం, తాగునీరు, ఇల్లు,రవాణా వంటి సౌకర్యాలు లేక వందల సంవత్సరాల నుంచి జీవిస్తున్నారు. వీరికి నాగరికత ప్రజలతో సంబంధాలు లేకపోవడంతో సింహళం, తమిళ్ మాట్లాడకుండా కేవలం తెలుగులో మాట్లాడుకుంటారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఇడుపుల పాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇక్కడక్కడ భూములు రాష్ట్రంలోని పేద వారందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారా? ఆ భూముల ముందుఅక్కడి పేదవారికిపంచవచ్చుకదా! అలాగే మూడు రాజధానులుఅంటున్నవారు,విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా?మరి కర్నూలు పేదలు అమరావతి వచ్చి ఉంటారా? ఇదెక్కడి చోద్యం?

-తలశిల రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా

### కోర్టు ఖర్చులు రాబట్టాలి

చంద్రబాబునాయుడు గారు ప్రతి సంవత్సరం తన, తన కుటుంబ సభ్యుల ఆస్తులను బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అయినా ఆయన మీద వ్యక్తిగత కక్షలతో లక్ష్మీ పార్వతిగారు ఆయన ఆస్తులపై విచారణ జరపాలని సుప్రీంకోర్టుకు వెళ్లితే పిటిషన్ కొట్టి వేయడమే కాకుండా కోర్టు చీవాట్లు పెట్టడం జరిగింది. ఇలా చంద్రబాబు మీద తుంటరి పిటిషన్లు వేయడం రాజశేఖర్‌రెడ్డి నుంచి మొదలైంది. ఆ తర్వాత ఆయన భార్య వేయడం, ఉపసంహరించుకోవడం. ఈవిధంగా కోర్టుల సమయాన్ని, తద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఆపైన ఆయనేదో స్టే తెచ్చుకున్నాడన్న దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా దురుద్దేశాలతో వేసిన పిటిషన్లపై కోర్టులు వారి వద్ద నుంచి కోర్టు ఖర్చులు వసూలు చేయాలి.

- కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దమ్ముచక్రాలతో రహదారులు ధ్వంసం

వర్షాకాలం వచ్చిందంటే గ్రామాల్లో వ్యవసాయ పనులు జోరుగా సాగుతాయి. రైతులు వరినాట్లు వేసే పనిలో బిజీగా ఉంటారు. ఇదే సమయంలో కొందరు ట్రాక్టర్ల యజమానులు దమ్ముచక్రాలతో ట్రాక్టర్లని రహదారులపై నడపడం ద్వారా రోడ్లు బాగా దెబ్బతింటున్నాయి. వర్షాలు,వరదలు, నాణ్యత లేకుండా రోడ్లు వేయడం భారీ వాహనాలు వెళ్లడం తదితర కారణాలతోపాటు, దమ్ముచక్రాలతో ట్రాక్టర్లని నడపడంవల్ల కూడా రహదార్లు దెబ్బతింటున్నాయి. దమ్ముచక్రాలతో రహదార్లపై ట్రాక్టర్ల నడపవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ, సమాజంలో రైతుల పట్ల సానుకూల ధోరణి ఉండటంతో ప్రభుత్వాలు ఎటువంటి ఆంక్షలను వీరిపై విధించడం లేదు. రోజురోజుకు రవాణా వాహనాలు పెరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటువంటి నేపథ్యంలో వివిధ కారణాలతో రహదార్లు మరింత దెబ్బతింటే మరిన్ని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### పరిశోధనలు జరపాలి

ప్రపంచంలో టెక్నాలజీ పెరిగిపోతుంది. టెక్నాలజీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ఉపయోగించుకోవాలి. అందులో భాగంగానే హైడ్రోజన్‌తో నడిచే వాహనాలను, విద్యుత్ బ్యాటరీలతో నడిచే కాలుష్యరహిత వాహనాల తయారీకి కావలసిన పరిశోధనలు జరగాలి. ప్రస్తుతం వాహనాలకుఉపయోగిస్తున్న ఇంధనాల వల్ల కాలుష్యం కారణంగా వాతావరణ అసమానతలు జరిగి విపత్తులుసంభవిస్తున్నాయి. కావునప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇంధనాలను ప్రభుత్వం ప్రత్యామ్నాయ అవసరాలకు ఉపయోగించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రోత్సాహం లేని పాడిపరిశ్రమ

**ఎక్కువ నాణ్యమైన పాలుపోసే మహిళలకు, పురుషులకు ఆదర్శ రైతు అవార్డులతో పాటు నగదు, ప్రశంసాపత్రం ఇవ్వాలి. పాడిరైతు మరణిస్తే వైకుంఠ ధామం ఖర్చుల కింద రూ.పదివేలు ఇవ్వాలి. 1000 లీటర్లు, అంతకన్నా ఎక్కువ పాలుపోసే డెయిరీఫామ్‌లకు గడ్డియంత్రాలు, పాలక్యాన్లు, విద్యుత్తు, దాణా, మినరల్ మిక్చర్, ఇన్సూరెన్స్‌కు సబ్సిడీ ఇచ్చి, పాడి రైతులకు సంక్షేమపథకాలు అమలు చేసేం దుకు రూ.10 కోట్లు నిధి ఏర్పాటు చేసి అంకుర సంస్థలు డెయిరీ ఫామ్‌లకు ప్రోత్సాహకాలు, సిబ్బందికి పిఆర్‌సీ అమలు, పదవీ విరమణ పొందిన వారిస్థానంలో తక్షణమే సిబ్బందిని నియమించి క్షీర విప్లవానికి నాంది పలకాలి.**

ముచ్చుకోట సురేష్‌బాబు

దేశంలో పాడి పరిశ్రమపై కోట్ల మంది ఆధారపడి ఉన్నారు. ఆత్మనిర్భర భారత్ ప్యాకేజీ, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా వారిని ప్రభుత్వాలు ఆదుకునే ప్రయత్నం వృధాగా మిగిలిపోయింది. కరోనా లాక్‌డౌన్ సమయంలో పాలకు భారీగా డిమాండ్ పడిపోయి డెయిరీ కో ఆపరేటివ్ సంస్థల ద్వారా కేవలం 4100 కోట్లు కొనుగోలు చేసి రైతులకు చెల్లించినట్లు కేంద్ర ఆర్థిక శాఖమంత్రి తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పశువుల ఫీడ్, డెయిరీ ప్రాసెసింగ్‌లో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టారు. పేద రైతులకు ఊతమిచ్చే ఒక్క పథకం లేకపోవడం, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా కేవలం గొర్రెలు, పౌల్ట్రీ పరిశ్రమలకు పరిమితం చేయడం వలన పాడి పరిశ్రమకు గడ్డుకాలం దాపురించింది. పాడి పరిశ్రమలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15వేల కోట్ల యానిమల్ హస్బెండరీ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ ఏర్పాటు చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికారు. ఆచరణలో పాడిరైతులకు ఒనగూరేది శూన్యం. పాడిపరిశ్రమ, ఫిషరీపై ఆధారపడిన వారికి ప్రభుత్వం అండగా నిలవాలి. సన్నకారు రైతులు ఎక్కువగా పాడి పరిశ్రమ మీద ఆధారపడుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో హోటళ్లు వంటివి మూతపడడంతో పాలకు దాదాపు 28శాతంవరకు డిమాండ్ తగ్గిపోయింది. రోజువారీగా 560 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుండగా, 360 లక్షల లీటర్లు మాత్రమే అమ్ముడుపోయేది. పశువైద్యశాలలు అందుబాటులో లేక, సిబ్బంది లేక నిర్వహణ లేక మూతపడ్డాయి. అలాగే పశువుల్లో మూతి, కాలి వ్యాధుల నివారణ, పశువులలో గాలిసోకు వ్యాధి, జెనిగలు, నట్టలు, ఏలిక పాముల నివారణ కోసం నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కిందనిధులు సమకూర్చుకోవాలి. దేశవ్యాప్తంగా గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులకు 100 శాతం వ్యాక్సినేషన్ చేసేందుకు ఈ నిధులు వినియోగించుకొని పాడి పరిశ్రమను గాడిలో పెట్టాలి. పశువులలో గొడ్డుమోతుతనం వలన విపరీతమైన ఆర్థికనష్టం వాటిల్లి భారతదేశంలో పాడి పరిశ్రమ కుంటుపడుతోంది. గొడ్డుపోయిన పశువుల పోషణ ఆర్థికపరంగా భారమవుతుంది. చాలా రాష్ట్రాల్లో ఇలాంటి పశువులను కబేళాలకు తరలిస్తారు. ఒకప్పుడు పంట కలిసిరాకపోతేనేం ఇంటి ఖర్చులకు పాడి ఆదుకుంటుందని ఆశపడేవారు. అష్టకష్టాలు పడి పశువులను పెంచుతున్నారు. ఎంత శ్రమించినా గిట్టుబాటు కాక విలవిల్లాడుతున్నారు. రైతుల కష్టంతో డెయిరీలు లాభాలార్జిస్తున్నాయి. పాల సేకరణ ధరను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పశుగ్రాసం దొరక్క రైతాంగం అవస్థలు పడుతోంది. డెయిరీలు దాణా ధరనుతరచూ పెంచుతుండడంతో నష్టాల బాటపడుతోంది. దేశంలో పాడి పరిశ్రమకు కష్టకాలం దాపురించింది. పాడిపశువుల ద్వారా వచ్చే ఆదాయం ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. పెరుగుతున్న దాణా ధరలు, అందుబాటులో లేని పశుగ్రాసంతో అన్నదాతలు పశువుల పెంపకంలో అష్టకష్టాలుపడుతున్నారు. దాణా ధరలు పెంచడంలో డెయిరీలు బహిరంగ మార్కెట్‌తో పోటీపడుతున్నాయి. విజయ డెయిరీతోపాటు హెరిటేజ్, సుప్రజ, శ్రీచక్ర, గాయిత్రి, హాట్సాన్, తిరుమల తదితర ప్రైవేట్ డెయిరీల ద్వారా పాలసేకరణ కేంద్రాల్లో పాలకు సరైన ధర లభించడం లేదు. గతంలో మినీ డెయిరీలు, పాడిపశువుల పెంపకంపై అందరు ఆసక్తి చూపించేవారు. నిరుద్యోగులకు పాడి పరిశ్రమ ఉపాధి అవకాశంగా ఉండేది. ప్రస్తుతం పాల డెయిరీలు చెల్లిస్తున్న ధరలతో మినీ డెయిరీలు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదన్న ఆందోళన



వ్యక్తమవుతోంది. ఆయా డెయిరీల ద్వారా ఉత్పత్తి చేస్తున్న పాల పదార్థాల ధరలను ఏడాదికి రెండుమూడు సార్లు పెంచేస్తున్న యాజమాన్యాలు రైతుల నుంచి సేకరిస్తున్న పాలకు ధర పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. డెయిరీ యాజమాన్యాలు పాలకు గిట్టుబాటు ధరను చెల్లించడం లేదని రైతులు యాజమాన్యాలను కూడా నిలదీస్తున్నారు. పూటకు రెండు లీటర్ల పాలిచ్చే పశువుకు రోజుకు సుమారు మూడు కేజీల దాణా పెట్టాలి. పచ్చగడ్డి లేదంటే అందుబాటులో ఉన్నట్లయితే ఎండుగడ్డిని పెట్టాలి. రోజుకు నాలుగు లీటర్ల పాలకు 8.0 వెన్న శాతం వస్తే లీటరుకు రూ.37వరకు డెయిరీలు చెల్లిస్తున్నాయి. ఈ లెక్కన నాలుగు లీటర్లకు రూ.148 వస్తే దాణాకు సుమారుగా రూ.80ఖర్చవుతున్నది. రైతుకు రోజు కూలీద్వారా వచ్చే ఆదాయం రూ.300 నుంచి రూ. 450లు. దీంతో పాడిపశువులను మేపుతున్న రైతులు రోజుకు రూ. 150నుంచి రూ.200వరకు నష్టపోవలసి వస్తోంది. ప్రస్తుతం దాణా, పశుగ్రాసం కొరత వల్ల వెన్నశాతంకూడా తక్కువగానే ఉంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పాలసేకరణ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాలలో వెన్నశాతం ఆరు నుంచి ఎనిమిది శాతం వరకు మాత్రమే ఉంటోంది. పదిశాతం వెన్న ఉన్నట్లయితే డెయిరీలు లీటరు గేదె పాలకు రూ.50చెల్లిస్తున్నాయి. వెన్నశాతం లేకపోవడంతో రైతులు నష్టాలు చవిచూడవలసి వస్తోంది. రాష్ట్రంలో చాలాకుటుంబాలు పాడి పశువుల పెంపకంపై ఆధారపడి జీవించేవి. ప్రభుత్వసహకార డెయిరీల ద్వారా 21.7 లక్షల లీటర్లు అలాగే ప్రయివేటు డెయిరీల ద్వారా రోజుకు 47.5 లక్షల లీటర్ల వరకు పాలసేకరణ జరుగుతోంది. అసంఘటితంగా ఉన్న పాడిరైతులు 220లక్షల లీటర్లు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ డెయిరీలతోపోటీ ఉన్న గ్రామాల్లో రూ.2 నుంచి రూ.10, ఆవుపాలకు రూ.5 అదనంగా చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న దాణా ధరలతో పాడిరైతులు మరింత నష్టపోవలసి వస్తోంది. గత సంవత్సరం నుండి దాణా ధర రూ.200 పెంచేశారు. ఇక మార్కెట్‌లో ఏడాదిక్రితం వరకు రూ.500 ఉన్న తౌడు బస్తా ధర రూ.600కు చేరింది. వరిగడ్డి అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టరు ఎండుగడ్డిని రూ.10వేల నుంచిరూ.12వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. పాడిపశువుల కొనుగోలుకు రూ. 20వేలు సబ్సిడీ, పాడిపశువు ఇన్సూరెన్స్‌కు రూ.2000 పశువులకు కృత్రిమ గర్భధారణ సదుపాయం, సబ్సిడీపై నాణ్యమైన దాణా సరఫరా చేసి అధికశాతం నాణ్యత కలిగిన పాలకు ప్రీమియం ధర ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పాడి రైతు కుటుంబంలో పెళ్లి జరిగితే పెళ్లికానుక పేరుతో రూ.పదివేలు, వారి కుటుంబాలలో పదో తరగతిలో 9జిపిఏ సాధించిన విద్యార్థికి విద్యాకానుక పథకం కింద ఐదువేల రూపాయల నగదు, ఎంసెట్‌లో 10వేల కన్నా తక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థికి, ప్రభుత్వ వైద్య కళాశాల, ఐఐటీ, జెఈఈలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.పదివేల నగదు, అఖిలభారత సర్వీసు ఉద్యోగం సాధించిన వారికి ప్రశంసాపత్రాలు ఇచ్చి ప్రోత్సహించాలి. ఎక్కువ నాణ్యమైన పాలుపోసే మహిళలకు, పురుషులకు ఆదర్శ రైతు అవార్డులతో పాటు నగదు, ప్రశంసాపత్రం ఇవ్వాలి. పాడిరైతు మరణిస్తే వైకుంఠ ధామం ఖర్చుల కింద రూ.పదివేలు ఇవ్వాలి. 1000 లీటర్లు, అంతకన్నా ఎక్కువ పాలుపోసే డెయిరీఫామ్‌లకు గడ్డియంత్రాలు, పాలక్యాన్లు, విద్యుత్తు, దాణా, మినరల్ మిక్చర్, ఇన్సూరెన్స్‌కు సబ్సిడీ ఇచ్చి, పాడి రైతులకు సంక్షేమపథకాలు అమలు చేసేందుకు రూ.10 కోట్లు నిధి ఏర్పాటు చేసి అంకుర సంస్థలు డెయిరీ ఫామ్‌లకు ప్రోత్సాహకాలు, సిబ్బందికి పిఆర్‌సీ అమలు, పదవీ విరమణ పొందిన వారిస్థానంలో తక్షణమే సిబ్బందిని నియమించి క్షీర విప్లవానికి నాంది పలకాలి. ●

# జాతీయోద్యమాన్ని జాగృతం చేసిన హిందీ

కామిడి సతీష్ రెడ్డి

భారతదేశంలో అధిక సంఖ్యలో మాట్లాడే భాష హిందీ. అనేక రాష్ట్రాల్లోని ప్రజలు హిందీ భాషలోనే మాట్లాడుతారు. పలకడానికి సులభంగా, అందరికీ అర్థం అయ్యే భాష హిందీ. అక్షర జ్ఞానము లేని వారు కూడా అనర్గళంగా మాట్లాడే భాష హిందీ. పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు హిందీ నేర్పుతారు. పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి హిందీ నేర్పుతూ ఉన్నారు. హిందీ భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపైనడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్రప్రభుత్వ అధికారభాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి యేటా సెప్టెంబరు 14 రోజున హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేవనాగరి లిపిలో రాయబడిన హిందీ భాషను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటారు. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్‌లు ర్యాలీలు చేశారు. అందుకని, 1949 సెప్టెంబరు 14న బీహార్ రాజేంద్ర సింహా 50వ పుట్టినరోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తర్వాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ నిర్ణయం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారతదేశంలో 22 షెడ్యూల్డ్ భాషలున్నాయి. వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించబడతాయి. హిందీ,




ఇంగ్లీష్, ఆధునిక హిందీని నేడు 350 మిలియన్లకుపైగా ప్రజలు మొదటి భాషగా మాట్లాడుతున్నారు. మనదేశంలో కోట్లాది ప్రజల హృదయ స్పందన వినిపించే భాష హిందీ. హిందీ జాతీయ భాషగా రాజభాషగా, అంతర్జాతీయ భాషగా గుర్తించి పొందింది. 200విశ్వవిద్యాయాల్లో హిందీకి సంబంధించి అధ్యయనం, పరిశోధనలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. బంగ్లాదేశ్, నేపాల్, మారిషస్, ఫిజీ, జపాన్, గయానా, సురినామ్, ట్రినిడాడ్, హాలెండ్, హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్, జాంబియా, హుడాంగా, కెనడా, హాలాండ్, స్విట్జర్లాండ్, హంగేరి, రష్యా, చైనా, ఖతర్, అమెరికా మొదలగు దేశాల్లో హిందీ గుర్తింపు పొందింది. నేడు అన్ని సామాజిక వర్గాల్లో హిందీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ఇందులో విశేషంగా భారతీయ సినిమా రంగం పాత్ర కనిపిస్తుంది. నేడు అమెరికాలో, కెనడా, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలలో హిందీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఎంతో మంది హిందీ నేర్చుకుంటున్నారు. హిందీని శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన శబ్దకోశాలచే సన్నద్ధం చేస్తూ మరోవైపు ప్రసార, ప్రచార రంగాలకు కూడా విస్తరింపచేస్తున్నారు. సాంకేతిక విజ్ఞానంలో వచ్చిన మార్పులతో ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో శ్రవ్య, దృశ్య సాధనాల ద్వారా హిందీ ప్రచారంలోనూ ప్రగతిలోనూ విశేషమైన ప్రగతి కనిపిస్తుంది. వార్తలు ప్రసారం అవుతూ ఉన్నాయి. హిందీ ఒక సమృద్ధమైన, సంపన్నమైన భాష. దీనికి వ్యాకరణం. లిపి, శబ్దసంపద ఉంది. జనాభా దృష్ట్యా చూస్తే హిందీ మాట్లాడే వారి సంఖ్య ఇంగ్లీష్, చైనీస్ తర్వాత మూడోస్థానంలో ఉంది. ప్రసార మాధ్యమంలో కూడా హిందీ తన సుస్థిరమైన స్థానాన్ని సాధించింది. ఇంటర్నెట్, కంపూటర్, మీడియా, ఎలక్ట్రానిక్, మీడియా, సినిమా, అన్నిఛానల్స్ హిందీలో ప్రసారం చేస్తున్నారు. కన్నడ, మలయాళం, తమిళం, ఒరియా, తెలుగు, అస్సామీ, గుజరాతీ, పంజాబీ, మరాఠీ, మణిపురి ఇలా భాష ఏదైనా అందరికీ అర్థమయ్యేదిహిందీ. హిందీ..ఇది కేవలం భాషకాదు. కోట్లాది మంది మాట్లాడే భాష. హిందీలో మాట్లాడుతాం, హిందీ భాషని గౌరవించుదాం. హిందీ భాష గొప్పతనాన్ని చాటుదాం. ●

# మోడీ మధ్యవర్తిత్వం ఫలించేనా?



డా.సంగని మల్లేశ్వర్

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నిరంతరాయంగా కొనసాగిస్తోంది. ఇప్పటికిప్పుడుయుద్ధం ఆపేటట్లు లేదు. రష్యా గెలవలేదు. ఉక్రెయిన్ తలవంచలేదు. ఉక్రెయిన్‌పై ఫిబ్రవరి 24న రష్యా సైనిక చర్య ప్రారంభించింది. బాంబుల మోత వినపడుతూనే ఉంది. ఏడు నెలలుగా యుద్ధం జరుగుతున్న కారణంగా ఉక్రెయిన్ ప్రజలు ఇతర దేశాలకు వలస వెళ్లిపోతున్నారు. ఉక్రెయిన్ మొత్తం జనాభా మూడు కోట్ల 70లక్షలు. ఇందులో 80 లక్షల మంది దేశంవిడిచి వెళ్లిపోతే ఇప్పుడా దేశంలో మిగిలింది మూడు కోట్లలోపుగానే ఉంటుంది. ఉక్రెయిన్‌ను వదిలిపెట్టి వెళ్లిన వారిలో అత్యధికులు మహిళలు, పిల్లలే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అతిపెద్ద శరణార్థి సంక్షోభం మొండి దేశాల పుణ్యమే. స్వదేశాన్ని కాపాడుకోవడానికి యుద్ధంలో పాల్గొనాలన్న 18-80 ఏళ్ల వయస్కులైన పురుషులు ఎవ్వరు ఉక్రెయిన్‌ను విడిచిపెట్టి వెళ్లలేదు. గతంతో పోల్చుకుంటే సరిహద్దులు దాటుతున్నవారి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ భీకర యుద్ధంలో ఏడువేల మంది పైగా ప్రాణం నష్టం జరిగింది. ఇప్పటికిప్పుడు జరిగిన యుద్ధం కాదు. 2014 లోనే ఉక్రెయిన్‌లోని రష్యా అనుకూల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు పాశ్చాత్య రాజకీయ నేతలు బారి ఎత్తున ప్రజాందోళన చేపట్టినారు. ఆ సందర్భంగా జరిగిన సంఘర్షణలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దానితో రష్యా అనుకూల ప్రభుత్వం పతనమై, పాశ్చాత్య దేశాలకు వత్తాసు పలికే డమ్మీ ప్రభుత్వం ఏర్పాటు అయింది. రష్యన్ భాషా మాట్లాడే ప్రాంతాలపై దాడులను విస్తృతం చేశారు. అందులో భాగంగానే క్రిమియా రష్యాలో విలీనం కావడానికి దారితీసింది. రక్తసిక్తమైన రష్యా చరిత్రలో, అంతటి మహాసామ్రాజ్యం కుప్పకూలిన ఒక రక్తపుబొట్టు నేలరాలకుండా అధికారం బదలాయింపు జరిగిందంటే అది గోర్బచేవ్ గొప్పదనం. కమ్యూనిజానికి కాలం చెల్లి, సోవియట్ యూనియన్ ఆఖరి సజీవ చిహ్నం కనుమరుగైపోయింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరు క్రిమియాతో మొదలైన యుద్ధం క్రిమియాతోనే ముగుస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ బహిరంగంగానే వ్యాఖ్యానించడం గమనార్హం. రష్యాదాడుల్లో ఉక్రెయిన్ ఇప్పటికే కకావికలమైంది. ఇరువైపులా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా జీవన వ్యయం బాగా పెరిగిందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో వెల్లడించింది. వందేళ్లలో ఇలాంటి సంక్షోభాన్ని చూడలేదని పేర్కొన్నది. దీన్ని తట్టుకొనే సామర్థ్యం ప్రజలకు లేదని ఆందోళన వ్యక్తంచేసింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచంపై ప్రభావానికి సంబంధించి యూఎన్



విడుదల చేసిన రెండో నివేదిక ఇది. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచం మీద పెద్ద బండఎత్తేసిందని, ప్రజలు నలిగిపోతున్నారని యూఎన్ నివేదికలో పేర్కొన్నది. పెరుగుతున్న ఆహార, చమురు, ఎరువుల ధరలే ఆ రాయి అని తెలిపింది. ఎఫ్ఏఓ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం 20,8శాతం ఉన్న విషయాన్ని ప్రస్తావించింది. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయి. ఫలితంగా రవాణా వ్యయం పెరిగింది. ఎరువుల ధరలు పెరిగాయి. ఆహార ఉత్పత్తి వ్యయం పెరిగింది. జీవన వ్యయం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విషవలయంలోకి వెళ్తున్నది అని యూఎన్‌పేర్కొన్నది. ఈయుద్ధ వాతావరణంలో రష్యా ఆర్థికంగా చాలా నష్టపోయింది. ఈ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి రష్యా భారత్‌ను ఆశ్రయించింది. రానున్న రోజుల్లో తమ నుంచి చమురును కొనుగోలు చేసి, ఇక్కడ పెట్టుబడులు పెంచాలని ఇండియాను రష్యా కోరింది. రష్యా 30 శాతం తగ్గింపు రేట్లకు ముడి చమురును మన దేశానికి అమ్ముతోంది. చైనా, భారత్ రెండు దేశాలు రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా పెంచాయని రష్యాసెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. మే నెలలో రష్యా నుంచి చైనా చమురు దిగుమతులు 55 శాతం పెరిగినట్లు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. జూన్ నెలలో మనదేశ చమురు దిగుమతులు 21 శాతం పెరిగిందని, రష్యా ఇచ్చిన బంపర్ ఆఫర్‌వల్ల కరోనాకు ముందు నాటి స్థాయికి చేరుకుంటోందని ప్రభుత్వం వెల్లడించడం ముదావహం. రష్యాతో భారత్‌కు ఉన్న స్నేహం రీత్యా పుతిన్‌తో మాట్లాడి యుద్ధాన్ని ఆపేలా చూడాలని, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన నాటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ భారత్ జోక్యం చేసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. అయితే భారత్ మాత్రం ఆ విషయంలో తలదూర్చేందుకు పెద్దగా ఇష్టపడలేదు. ఉక్రెయిన్ అంశంలో భారత్ అనుసరిస్తున్న వైఖరి వల్ల ప్రధాని మోడీని జీ7 సదస్సుకు ఆహ్వానించడం లేదని కొన్ని వార్తలు వచ్చాయి. రష్యా నుంచి చమురు కొనుగోలుతోపాటు యూఎన్ ఓటింగ్‌లో ఇండియా తటస్థంగా ఉన్న కారణంగా జర్మనీ ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకూ ఈ విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోని భారత్, ముమ్ముందు ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు కీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నదని, రష్యా-ఉక్రెయిన్ శాంతిచర్చల ప్రక్రియలో భారత్ మధ్యవర్తిగా వ్యవహరిస్తుందా? వాస్తవానికి సమస్యకు పరిష్కారం చూపించే పెద్దన్న పాత్రను భారత్ పోషించదలుచుకుంటే అంతర్జాతీయ సమస్యల పట్ల న్యాయమైన, హేతుబద్ధమైన దృక్పథంతో అటువంటి ప్రక్రియకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. జీ7 దేశాలను కాదని తోక జాడిస్తే భవిష్యత్‌లో రష్యాతో సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనన్న ఆలోచనతో భారత్ ఆచీతూచి అడుగులు వేస్తుంది. జాతీయ ప్రయోజనాలపై దృష్టిపెట్టి ఓ పరిష్కారాన్ని అందించగలిగే భారత్ మధ్యవర్తిత్వం వల్ల సుముఖత వ్యక్తం చేయడం, ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు మధ్యవర్తిగా భారత్ వ్యవహరించవచ్చునని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీలావ్‌రోవ్ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే దాని కారణంగా సంక్షోభం పెరిగితే, రైతులు, జవాన్లు, నష్టపోవాల్సి వస్తుంది. రష్యా, ఉక్రెయిన్‌లతో చమురు, ఎరువులు, క్షిపణులు, ఆయుధాలు దిగుమతిలో భారతదేశ వాణిజ్యసంబంధాలు చాలాబలంగా ఉన్నాయి. ఇంతటి ఆధునిక స్వేచ్ఛా యుగంలోనూ యుద్ధాలు ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయనేది జగద్విదీతం. ●

# 'రాయపాటి'పై 'కన్నా' పరువునష్టం దావాలో విచారణ పూర్తి

గుంటూరు లీగల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావుపై మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ దాఖలు చేసిన పరువునష్టం దావా కేసులో మంగళవారం సాయంత్రంతో విచారణలు పూర్తి అయ్యాయి. వివరాల్లోకి వెళితే 2010సంవత్సరంలో రాయపాటి సాంబశివరావు విలేకరుల సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణపై పలు ఆరోపణలు చేశారు. ఈ అంశం తీవ్రంగా పరిగణించిన కన్నా లక్ష్మీనారాయణ తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ కోటి



రూపాయలకు గుంటూరు 4వ అదనపు జిల్లా, సెషన్స్ ప్రత్యేక న్యాయస్థానంలో పరువు నష్టం దావా దాఖలు చేశారు. పుష్కరకాలం అనంతరం కేసు విచారణకు రావడంతో ఈ ఏడాది ఆగస్టు 3వ తేదిన రాయపాటిని విచారించేందుకు గాను యువ న్యాయవాది నారదాసు వీరమణీంద్రను నియమిస్తూ న్యాయమూర్తి జి.రామ్‌గోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు గుంటూరు బార్ అసోసియేషన్‌లో రాయపాటి సాంబశివరావును కన్నా తరుపున న్యాయవాది మున్నంగి సాంబిరెడ్డి విచారించారు. మొత్తం ఆయనపై 117ప్రశ్నలు సంధించారు. మేయర్ ఎన్నికల సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ కార్పొరేటర్లను బెదిరించారనే అంశంపై తాను ఎవ్వరికి ఫిర్యాదు చేయలేదని, ఆ ఎన్నికల సందర్భంగా బహుమతులు ఇచ్చిన విషయం కూడా తనకు తెలియదని సాంబశివరావు పేర్కొన్నారు. తన ఆరోపణలన్ని వ్యక్తిగతమైనవి కావని పార్టీని రక్షించుకునేందుకు మాత్రమే చేసినవని చెప్పుకొచ్చారు. కన్నాపై విజిలెన్స్, లోకాయుక్తా, ఏసిబి, సిబిఐ, హైకోర్టు లాంటి ఏ సంస్థకు తాను ఫిర్యాదు చేయలేదని, కన్నాపై కేసులు ఉన్నట్లు ఇన్‌కంటాక్స్, ఎన్నికల కమీషనర్‌కు తాను ఎన్నడూ ఫిర్యాదు గాని తెలియపరరడం గానీ చేయలేదన్నారు. చాలా అంశాలకు ఆరోపణలు ఉన్నాయి గానీ, ఆధారాలు లేవని చెప్పారు. ఎక్కువ ప్రశ్నలకు తెలియదు, గుర్తులేదు, 12ఏళ్ళ క్రితం సంఘటనలు అంటూ దాటవేశారు. రాయపాటి తరపున మరో సీనియర్ న్యాయవాది నీలం రామమోహన్‌రావు పలు అంశాలలో తన అభ్యంతరాన్ని పిటిషనర్ కౌన్సిల్ వద్ద వ్యక్తంచేశారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు ప్రారంబమైన విచారణ రాత్రి 7గంటల వరకు ఇరుపక్షాల న్యాయవాదుల తీవ్ర వాదోపవాదాల మధ్య ముగిసాయి. ఈ నెల 20వ తేది లోపు కమీషనర్ వీరమణింద్ర న్యాయమూర్తి ఎదుట విచారణ అంశాలను దాఖలు చేయనున్నారు.

## ఆటోడ్రైవర్ కుమారుడి చదువుకు జనసేన ఆర్థికసాయం



గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : చదువుకు పేదరికం అడ్డుకారాదనే సద్దుద్దేశ్యంతో నిరుపేద ఆటో కార్మికుడి కుమార్డు చదువుకు జనసేన నేతలు ఆర్థిక సాయం అందజేశారు. గుంటూరు రూరల్ మండలం చినపలకలూరు గ్రామంలోని బొందలపాటి శ్రీనివాసరావు ఆటో నడుపుకుంటూ జీవనంసాగిస్తూంటాడు. ఆయనకు ఇద్దరు కుమార్లు వారిలో మొదటి కుమార్డు ఈ ఏడాది కాలేజ్ లో చేరాల్సి ఉండగా, ఆర్థిక సమస్యల కారణంగా చదువుకు అడ్డంకి ఏర్పడింది. విషయం తెలుసుకొని స్పందించిన జనసేన పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ నేతృత్వంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు యడ్ల వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండల కార్యదర్శి ముళ్ళమూడి చిన్నా కాలేజీ ఫీజుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో జనసైనికులు ఎల్లవేళలా ముందుండి తమవంతుగా సహాయ సహకారాలందిస్తారని స్పష్టంచేశారు.

## జలజీవన్ కింద రూ.16.35 కోట్లు మంజూరు

తుళ్లూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త: జలజీవన్ పథకం కింద నియోజకవర్గ పరిధిలో పనులకు రూ.16.35 కోట్లు మంజూరయ్యాయని తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే శ్రీదేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల పరిధిలోని అత్యవసర వనులకు మంజూరైన నిధులను పైపులైన్, ఫిల్లర్ ఏర్పాటు వంటి పనులకు వినియోగించాలన్నారు. తాగునీరు, డ్రైనేజ్ వంటి పనులు కూడా



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ కింద నియోజకవర్గానికి 2023-24కు సంబంధించి 16.35 కోట్లు మంజూరయ్యాయన్నారు. మేడికొండూరు మండలానికి రూ.2.9 కోట్లు, ఫిరంగిపురం మండలానికి రూ.4.63 కోట్లు, తాడికొండ మండలానికి రూ.7.4 కోట్లు, తుళ్లూరు మండలానికి రూ.1.4 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన క్వశ్చన్ హవర్‌లో నియోజవర్గంలో పలు సమస్యలను ఎమ్మెల్యే శ్రీదేవి సభ దృష్టికి తీసుకెళ్లారని.. సదరు సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో ఆరడబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణ, ఫిరంగపురం ఏఈ వెంకటేశ్వరరావు, తాడికొండ ఏఈ శ్రీనివాస్, తుళ్లూరు ఏఈ రేష్మ పాల్గొన్నారు.

## యార్డుకు 40వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 40,238 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 40,050 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 7,149 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 25,500వరకు, ఐదవ నంబర్ రకం రూ.15,500నుంచి 23,000 వరకు, 273 నంబర్ రకం రూ.10,500 నుంచి రూ.24,000 వరకు, 341 నంబర్ రకం రూ.16,000 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.22,500వరకు, బాడిగి రూ.13,000 నుంచి 26,500వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

## నల్లపాడు మహిళా ఎస్ఐ కారు ధ్వంసం

### - రెచ్చిపోయిన మందుబాబులు

గుంటూరు క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః మందు బాబులు రెచ్చిపోయారు. మద్యం మత్తులో ఏకంగా ఎస్సై కారు అద్దాలను ధ్వంసం చేశారు. గుంటూరు నగర శివారునల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు యువకులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... నల్లపాడు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తరంగిణి విధుల్లో భాగంగా రెడ్డిపాలెం నుంచి సమీపంలోని తన ఇంటికి వెళుతోంది. మార్గం మధ్యలో రోడ్డుపై ఇద్దరు యువకులు మద్యం సేవిస్తూ ఆమె కంట పడ్డారు. రాత్రి సమయంలో రోడ్డుపై మద్యం సేవించడం ఏమిటని వారిని వారించింది. వెంటనే తన కారుతో సమీపంలోనిఅపార్ట్‌మెంట్‌కు వెళ్లింది. విషయం గుర్తించిన ఇద్దరు ఆమెను అనుసరిస్తూ అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లారు. అక్కడ నిలిపిన కారు అద్దాలను ధ్వంసం చేశారు. అగంతకులు పెదకాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన భీమినేని అరవింద ప్రభు, బొమ్మిశెట్టి రాముగా గుర్తించారు. సీఐ బత్తుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎస్సై జెత్యానాయక్ కేసు నమోదు చేశారు. సమాచారం తెలిసిన వెంటనే పెదకాకాని సీఐ సురేష్‌బాబు వెంటనే స్పందించారు. అగంతకులను పట్టుకొని నల్లపాడు పోలీసులకు అప్పగించారు. వారిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరచినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు.

## ఉరివేసుకుని లారీ క్లీనర్ ఆత్మహత్య

గుంటూరు క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః ఉరేసుకొని కిక్కురు వీరారెడ్డి(68) అనే లారీ క్లీనర్ మృతి చెందిన సంఘటనపై మంగళవారం నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు మండలం మల్లవరంకు చెందిన ఇతను లారీ క్లీనర్‌గా విధులు నిర్వహిస్తూ ఒంటరిగా జీవనం సాగిస్తూఉంటాడు. మద్యానికి బానిసగా మారడంతో పాటుగా అనారోగ్య సమస్యలు ఇతన్ని వెంటాడుతున్నాయి. ఇతన్ని పరామర్శించడం కోసం మంగళవారం తాళ్లచెరువు నుంచి చెల్లెలు శివమ్మ ఇంటికి వచ్చి తలుపులు తెరచి చూసింది. ఇతను ఉరేసుకొని వ్రేలాడుతూ కన్పించాడు. మృతదేహం కూడా దుర్గంధం రావడంతో చనిపోయి మూడు రోజులు అయివుంటుందని పోలీసులు భావిస్తున్నారు. సీఐ బత్తుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎస్సై స్వామి కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

# అమరావతి వార్త





# జై అమరావతి... నామస్మరణతో మార్మోగిన మంగళాద్రి

-లక్ష్మీనృసింహుని ఆలయంలో ప్రత్యేక పూజలు
-రాజధాని రైతులు మహాపాదయాత్రకు అపూర్వ స్పందన

మంగళగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని రాజధాని రైతులు చేపట్టిన అమరావతి నుండి అరసవెల్లి మహాపాదయాత్ర రెండోరోజు మంగళవారం మంగళగిరి పట్టణం నుంచి దుగ్గిరాల గ్రామం వరకు కొనసాగింది. 18కిమీ పాదయాత్రలో రైతులకు రైతులపాదయాత్రకు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. సంఘీభావంగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అమరావతి మద్దతుదారులు, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. మంగళగిరి వైష్ణవి కళ్యాణ మండపం నుండి సీతారామ కోవెల మీదుగా మిద్దెసెంటర్ నుండి మెయిన్‌బజారు మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్దకు చేరుకుంది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు ప్రభుత్వ వైఖరి మారాలని, మూడు రాజధానుల సిద్ధాంతం వీడి, అమరావతిని అభివృద్ధి పరచాలని కోరుకున్నారు. అనంతరం ద్వారకానగర్, రాజీవ్‌సెంటర్ మీదుగా తెనాలి రోడ్డు ఫ్లైఓవర్ మీదుగా పాదయాత్ర కొనసాగింది. ఆత్మకూరు రోడ్డు ఆర్చ్‌వద్ద సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘన స్వాగతం పలికారు,. అరటిపండ్లు పంపిణీచేశారు. స్వాగతించారు. సాయిబాబా గుడి వద్ద బిజేపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణలు, పాతూరి నాగభూషణం లు రైతులకు స్వాగతం పలికారు. శివాలయం సెంటర్‌లో పెద్దసంఖ్యలో గ్రామస్తులు రాజధాని రైతులకు మద్దతు ప్రకటించారు. పెదవడ్లపూడి కొత్తపాలెం సెంటర్లో జనసేన నాయకులు, కార్యకర్తలు రాజధాని రైతులకు సంఘీభావం తెలియజేశారు. రేవేంద్రపాడు సెంటర్‌లో మధ్యాహ్నం భోజనం విరామం అనంతరం 3గంటలకు పాదయాత్ర దుగ్గిరాల వరకు కొనసాగింది.

### పాదయాత్రలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

మంగళగిరి నియోజకవర్గ టిడిపినాయకులు, కార్యకర్తలు మహాపాదయాత్రలో భాగస్వాములైయ్యారు. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎదుట బిల్డ్ అమరావతి, సేవ్ అమరావతి ప్లకార్డులు పట్టుకొని మోకాళ్ళపై కూర్చొని తమ నిరసన తెలియాజేశారు. పాదయాత్రలో పాల్గొన్న వారిలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జిల్లా కార్యదరి పోతినేని శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, కళ్ళం రాజ




### మహాపాదయాత్రకు 4లక్షల విరాణం అందజేత

పెదవడ్లపూడి గ్రామస్తులు మహాపాదయాత్ర కమిటీకి రూ.4లక్షల విరాణంను అందజేశారు. కోకో కోలా కంపెనీ వద్ద పెద్దవడ్లపూడి టిడిపి నాయకులు జవ్వాది కిరణ్ చంద్, మాదల రమేష్, అన్నే చంద్రశేఖర్, యార్ల శివరామయ్యలు ఘనస్వాగతం పలికారు. గుమ్మడి కాయలు కొట్టి, హారతులు ఇచ్చి శేఖర్‌రెడ్డి, ఆరుద్ర భూలక్ష్మీ, దామర్ల రాజు, జంగాల సాంబశివరావు, అమరా సుబ్బారావు, వల్లభనేని వెంకట్రావు, వంగర లక్ష్మయ్య, పల్లపు పిచ్చియ్య, ఊట్ల కనక మల్లేశ్వరీ, మన్నెం అరుణ, కారంపూడి అంకమ్మరావు, పోట్లా బత్తునిలక్ష్మణరావు, వాకామాధవరావు, నుభాని, కరీముల్లా, మున్నంగి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ సీఎం వైఎస్ జగన్: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

గుంటూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి గుర్తింపు పొందినట్లు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కొనియాడారు. ఎన్నికల హామీలతో పాటుగా కీలక హామీలను 98.55 శాతం పూర్తిచేసి దేశంలోనే ఉత్తమ సీఎంగా గుర్తింపు పొందారని అన్నారు. గుంటూరు లక్ష్మీపురంలోని మదర్ థెరిసా విగ్రహం వద్ద వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల తరపున సీఎంకు కృతజ్ఞత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి పూల జల్లులు కురిపించారు. కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధంరావు, వైకాపా నాయకులు నూనె ఉమామహేశ్వరరెడ్డి, విఠల్, వినోద్, గంటి, రవి, బాజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంకల్పం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.శిరీష ఆధ్వర్యంలో పలువురు విభిన్న ప్రతిభావంతులు ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని కలసి తమ సమస్యలను విన్నవించారు. తాము మెడికల్ సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. . కార్యక్రమంలో సంకల్పం సంస్థ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## 'దూరవిద్య' డిగ్రీ చివరి ఏడాది ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త: యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం జూన్/జూలై నెలల్లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల చివరి ఏడాది ఫలితాలను మంగళవారం ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. బి.ఏ, బి.కాం (జనరల్, కంప్యూటర్స్), బి.యస్సీ, బి.హెచ్‌యం కోర్సుల ఫలితాలు విడుదల చేసినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్ మాట్లాడుతూ ఫలితాలకు సంబందించి ఎవరైనా రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే ఒక్కో పేపర్‌కు రూ.770లను ఈనెల 30వ తేదీలోగా ఫీజు చెల్లించి వచ్చే నెల 3వ తేదీలోగా కో-ఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని సూచించారు. కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు సకాలంలోనే సర్టిఫికెట్‌లు పంపనున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య పి.సిద్దయ్య, దూరవిద్య డిప్యూటీ రిజిస్ట్రార్ సి.హెచ్.ఉషారాణి, సిటిప డాక్టర్ నాగరాజు, సూర్య సిస్టమ్ ప్రతినిధి వలి పాల్గొన్నారు.



## ఏఎన్‌యు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు13, ప్రభాతవార్త: ఏఎన్‌యులో విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ఉచితంగా అందిస్తున్నట్లు ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. మంగళవారం వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ డైనమిక్ కరాటే సంస్థ మార్షల్ ఆర్ట్స్ శిక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మార్షల్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు కిషోర్ శిక్షణ ఉద్దేశాలను వివరించారు. ఏఎన్‌యు విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తామని పేర్కొన్నారు. బాలబాలికలకు వేర్వేరుగా ఈశిక్షణ ఉంటుందని వివరించారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, బాలబాలికల వసతిగృహాల ఛీఫ్ వార్డెన్, వార్డెన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ షకీలా, డాక్టర్ అఖిలా జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాపాదయాత్రకు అవగాహన సంఘీభావం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అమరావతినే ఏకైకరాజధానిగా కొనసాగించాలని అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమం 1000రోజులు చేరుకున్న సందర్భంగా అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్రకు అవగాహన సంస్థ సంఘీభావం ప్రకటిస్తుంది. ఎన్నోమైలు రాళ్ళను అధిగమిస్తూ, చరిత్రలో నిలిచిపోయేలా ముందుకు సాగుతున్న ఈ అమరావతి ఉద్యమం వేయి రోజులుపూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో అమరావతి నుండి అరసవల్లి వరకు నిర్వహించబడుతున్న మహాపాదయాత్ర విజయవంతం కావాలని అవగాహన సంస్థ ఆకాంక్షిస్తుంది.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



పెదనందిపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పెదనందిపాడు బిసి 3కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ డయేరియా రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉండాలని వేడిగా ఉన్నప్పుడు ఆహార పదార్థాలు పిల్లలకు తినిపించాలని ఈగలు వాలకుండా పరిసరాలు, వంట పాత్రలపై మూతలు పెట్టడం గురించి వివరించారు. పెదనందిపాడు వెలుగు ఎపిఎం సుబ్బారావు హ్యాండ్ వాష్ వివిధ పద్ధతులు గురించి వివరించారు. వైఎస్సార్ క్రాంతి పథకం సిసి సుబ్బారావు, వి.శ్రీనివాసరావు, సైదావలి, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.


## రీ వెరిఫికేషన్ పేరుతో జాప్యం తగదు



గుంటూరు విద్య, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అర్హులైన బాదితులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వ అధికారులు జాప్యం చేయడం తగదని సామాజికవేత్త ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందరబాబు పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు ఆర్డిఓ కార్యాలయంలో ఇద్వానగర్ స్వర్ణభారతి నగర్ అర్హులైన బాధితుల అందరికి 5సెంట్లు స్థలం ఇప్పించాలని ఆర్డివోకి వినతిపత్రాలు అందించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ చట్టప్రకారం ఇళ్ళ స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇళ్ళ స్థలాలు కల్పించవలసి ఉంటుందని బహిరంగ విచారణ ద్వారా జిల్లా కలెక్టర్ అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అయితే అనేక విచారణలు జరిగిన విచారణల పేరుతో జాప్యం చేస్తున్న సందర్భంలో హైకోర్టులో రిట్ వేయడం జరిగిందని తెలిపారు కోర్టు చెప్పిన ప్రకారం ఎసీ ఎస్టీ చట్టప్రకారం బాధితులకు నష్టపరిహారం అందించకపోతే చట్ట ఉల్లంఘన అవుతుందని డాక్టర్ గోళ్ళమూడి తెలియజేశారు. దీనిపై అధికారులు జాప్యం చేయకుండా అర్హులైన బాధితులు అందరికి ఐదు సెంట్ల స్థలం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇద్వా అధ్యక్షురాలు బేతపూడి భారతీ, కార్యదర్శి చందోలు కళ్యాణి, ఇద్వా నాయకులు రాజకుమారి, దీవెన, కేజియ, సుకన్య, జయలలిత, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మీడియా మాజీ ఇన్‌చార్జి హరిబాబు మృతి

మంగళగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవులూరుకి చెందిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మీడియా మాజీ ఇన్‌చార్జి పోలవరపు హరిబాబు గుండెపోటుతో మంగళవారం ఉదయం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయస్సు 39సంవత్సరాలు, భార్య, కుమార్తె, కుమార్డు కలరు. హరిబాబు ఏడాది క్రితం హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు హాస్పటల్లో లివర్‌కు సంబంధించిన సర్జరీ చేయించుకున్నారు. హరిబాబు ఈనెల 1వ తేదిన హైదరాబాదులోని తన బంధువుల ఇంటికి వెళ్ళారు. అయితే గత 4రోజులు నుండి వాంతులు, విరోచనాలు అవడంతో హైదరాబాదులో ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. హాస్పటల్లోనే మంగళవారం ఉదయం గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ మరణించారు. హరిబాబు గతంలో తెలుగుదేశం పార్టీలో చురుగ్గా తిరిగేవారు, సుమారు రెండు సంవత్సరాల నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ తటస్థంగా ఉంటున్నారు. హరిబాబు మృతదేహాన్ని సాయంత్రం 5గంటలకు నవులూరులోని ఆయన నివాస గృహానికి తరలిస్తున్నారు. 14వ తేది ఉదయం 11గంటలకు నవులూరులో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.



# అప్రెంటిస్ మేళాకు స్పందన

**చెరుకుపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
టిఆర్‌సి ప్రభుత్వ ఐటిఐ గూడవల్లిలో జరిగిన 2వ విడత అప్రెంటీస్ మేళాకు 162 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల ̄ హుల్దాలాల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్వ్యూకు వచ్చినవారికలో 73 మందిని ఎంపిక చేశారన్నారు. జిల్లాలోని వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేశారన్నాని ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్ చందోలు 13 మందిని, అమరరాజా బ్యాటరీస్ చిత్తూరు కంపెనీ 34 మందిని, జయలక్ష్మీ ఆటోమోటీవ్స్ గుంటూరు 12 మందిని, మోండలైజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సిటి నెల్లూరు 10 మందిని, లావణ్య ఎలక్ట్రికల్స్ బాపట్ల కంపెనీ 4గురిని ఎంపిక చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా ఐటిఐల కన్వీనర్ సుధాకరబాబు ఆధ్వర్యంలో జరిగిందన్నారు.

# చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి

**కొల్లూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవటం వల్ల అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజన్ విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం కొల్లూరులో హ్యాండ్‌వాష్, మంచినీరు తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటిని తీసుకోవటం వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

**కొల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కొల్లూరుమండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఎజెండాలో అంశాలను ఆమోదించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, జడ్‌పిటిసి సభ్యులు చొప్పర సుబ్బారావు, ఎంపిడిఓ ఐ సత్యనారాయణరావు, తహశీల్థార్ శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి చేబ్రోలు రవిబాబు, ఎఓ ఆర్ వెంకటేశ్వరరావు, మండల స్థాయి అధికారులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలకు టిడిపి శ్రేణులు సిద్దంగా ఉండాలి

**చెరుకుపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలకు టిడిపి శ్రేణులంతా సిద్దంగా ఉండాలని , గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రేపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని గూడవల్లి గ్రామంలోని కల్యాణ మండపంలో మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రేపల్లె నియోజకవర్గ పర్యటనలో భాగంగా చెరుకుపల్లి మండలంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. 17వ తేదీ ఉదయం మండలంలోని కనగాలలో పార్టీ అధినేత పాదయాత్ర ప్రారంభం అవుతుందని కనగాల, గూడవల్లి, రాజవోలు, తూరు ్వపాలెం గ్రామాల్లో పర్యటన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రతికార్యకర్త ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించటమేకాకుండా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా ఇప్పటి నుంచి తగిన ప్రణాళిక రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా తాను ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంఆర్‌కె మూర్తి, పూషడపు కుమారస్వామి, మాజీ జడ్‌పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి, పఠాన్ మునా ్న, ఉపా ్వల సాంబశివరావు, దండమూడి ధరణికుమార్, మండలంలోని అన్ని గ్రామాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్నపనేనిని అరెస్టు చేయాలి

### - ఎంపిపి భవనం పద్మలీల డిమాండ్

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఆయన సతీమణిపై, మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని)పై అనుచితంగా,అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన టిడిపి నాయకుడు నన్నపనేని కోటేశ్వరరావును తక్షణమే అరెస్టు చేయాలని ఎంపిపి భవనం పద్మలీల డిమాండ్ చేశారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నన్నపనేని వ్యాఖ్యలు పూర్తి అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి భవనం పద్మలీల, వైకాపా నాయకులు

నన్నపనేని తన స్థాయి మరచి అసభ్యపదజాలంతో దూషించడాన్ని సభ్య సమాజం సహించబోదన్నారు. పోలీసులు తక్షణమే నన్నపనేనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు చేబ్రోలు వెళ్ళి స్టేషన్ ముందు భైఠాయించి నన్నపనేనిని అరెస్టు చేసే వరకు కదలబోమని భీష్మించారు. సిఐ ఆందోళన కారులతో మాట్లాడారు. సమస్యకు పరిష్కారాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, యందేటి వెంకటసుబ్బయ్య, రమేష్, గేరా సంజీవ్, కందుల వెంకట సుబ్బారావు, ప్రగడ బాలాజి, మంద్రు అనిత, అంబటి వెంకటేశ్వరరావు, కిలారి శివప్రసాద్ తదితరులున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుకి ఘన సత్కారం

**దుర్గి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఓబులేశునిపల్లె కోటాసైదయ ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఆలేటి రమేష్‌కు ఘన సత్కారం జరిగింది. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రమేష్ దంపతులను పూలమాలలు, శాలువాలతో సహోపాధ్యాయులు, పలువురు గ్రామస్థులు ఘనంగా సత ్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై అవార్డును అందుకోవటం అభినందనీయమన్నారు. విద్యార్థులను ఇన్‌స్పైర్ మానక్ లాంటి పోటీలకు శిక్షణ ఇచ్చి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో కూడా అవార్డులను పొంది పాఠశాల పేరును జాతీయస్థాయిలో నిలిపిన ఘనత రమేష్‌కు దకి ్కందన్నారు. విద్యార్థులు ఆవిష్కరించిన ప్రాజెక్టుకు పేటెంట్ హక్కును సాధించి పల్నాడు జిల్లా పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత రమేష్‌ది అన్నారు. కార్యక్రమంలో యంఈఓ అల్లిసురేష్, యస్.ఐ పాల్ రవిందర్, పాఠశాల యస్.యం.సి చైర్మన్ నరసింహరావు, రిటైర్డు యంఈఓ వీరయ్యచౌదరి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, భీమా అప్పారావు, మస్తాన్‌రావు, మల్లిఖార్జునరావు, ఏడుకొండలు, ఆదెయ్య, హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

### జెపివిఎల్ అనుమతించిన వ్యక్తులకు మాత్రమే

# ఇసుక విక్రయాలుల నిర్వహించే హక్కు ఉంది

**బాపట్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో జెపివిఎల్ అనుమంతించిన వ్యక్తులకు మాత్రమే ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు అనుమతి ఉందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక త్వకాలువిక్రయాలను నిర్వహించేందుకు మెస్సర్స్ జయప్రాష్ పవర్ వెంచెస్ లిమిటెడ్ సంస్థ టెండర్ల ద్వారా అనుమతి పొందిందాన్నరు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్, లేదా ఇతర పేర్లతోఎటువంటి ఇసుక లావాదేవీలు నడిపినా చట్ట పరరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కొందరు వ్యక్తులు, తాము సబ్ కాంట్రాక్ట్ పోందారని, జిల్లాల వారిగా వస్తున్న వార్తలను జెపిఎల్ సంస్థ పత్రికా ప్రకటన ద్వారా ఖండించిందన్నారు. అవిధంగా ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జెపివిఎల్ సంస్థ పోలీసు శాఖను కొరిందనిఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**పిట్టలవానిపాలెం, సప్టెంబర్13, ప్రభాతవార్త:**
పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని డిప్యూ ్యటీస్పీకర్ కోనా రఘుపతి



గడప గడపు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి

అన్నారు. మండల పరిదిలోని ఖాజీపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల సోమ్మును నేరుగా జమ చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ,సచివాలయ సిబ్బ ంది అదేశించారు. ఎంత ఆస్తీ సంపాదించాము అనేది ముఖ్యం కాదని, ప్రజలకు సేవ చేసి ఎంత పేరుప్రఖ్యాతులు సంపాధించామనేది ముఖ్యమన్నార. నాడు కోనా ప్రభాకరరావు చేసిన అభివృద్ధిపనులను బట్టే నేటికి ప్రజలు ఆయనను మరవలేదన్నారు. వ్యక్తిగా మన మద ్య లేకున్నా ఆయనచేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నూతనజిల్లాలో గ్రామాల అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మౌళిక అవసరాను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంటం అనూషప్రసన్నరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, వైఎస్ఆర్ గ్రామ అధ్యక్షులు మండే విజయ్, వైసిపి పార్టీ నాయకులు మునీర్ అన్నా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, సచివాలయ సిబ్బ ంది, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**బాపట్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ స్పందన పిటీషన్‌ల గురించి. దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల గురించి పెడ్డింగ్‌లో ఉన్న గంజాయి, నాటు సారా కేసులలో తీసుకోవల్సిన చర్యల గురించి, చీటింగ్ కేసుల గురించి తదితర అంశాలపై సమీక్షించారు. పిటిషన్ అందిన తరువాత నిర్ధిష్ట గడువులోపు రిప్లై పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని అదేశించారు. స్పందన ద్వారా వచ్చిన అర్జీలను నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలన్నారు. ఏ పోలీసు అదికారి వద్ద స్పందన పిటీషన్ పెడ్డింగ్‌లో ఉంటుందో అ అధికారి పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో విచారణ దశలో ఉన్న కేసుల గురించి సంబందిత అధికారులను అ కేసులలో దర్యాప్తు జరిగిన తీరు, ముద్దాయిల అరెస్టు ఆర్ ఎఫ్ ఎన్ ఎల్, ఎఫ్ ఎన్ ఎల్ రిపోర్టుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దొంగతనం కేసులు పెండ్డింగ్‌లో ఉన్న పోలీసు స్టేషన్ అధికారులు ప్రత్యేకంగా టీమ్‌లు ఏర్పాటు చేసుకుని భౌతిక



అదారాలు ప్రత్యక్ష సాక్షులలు ఇచ్చిన వాంగ్మూలాన్ని క్రోడీకరించుకుని ముద్దాయిలను అరెస్టు చేసి వారు దొంగలించబడిన సోత్తు రికవరీ చేసి బాధితులలకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చీటింగ్ కేసులు, అన్‌లైన్ మోసాలు పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో నమోదైన సిఆర్‌పి కేసులు, మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలనా ్నరు. మిస్సింగ్ కేసులలో అలస్యం చేస్తు కేసు చేదించటం కష్టమవుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారించాలని మన జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకుంటున్న చర్యల వలన చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. బాపట్ల నుంచి రెపల్లే వరకు 216వ జాతీయ రహాదారి పై 32 ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదలు జరగటానికి అవకాశం ఉందన్నారు. అప్రదేశాల్లో తప్పని సరిగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రదాన కారణం వాహనదారులు రోడ్డు నియమ నిబందలను పాటించకపోవడం, అతివేగంగా వాహానాలను నడపడం, మద్యం సేవించి వాహానాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు అధిక సంఖ్యలో మరణిస్తున్నారన్నారు. నాటుసారా, అక్రమ, మద్యం పిడిఎస్‌రైస్ అక్రమ రవాణా, గుట్కా ,గంజాయివంటి నిషేదిత ఉత్పత్తుల పై పేకాట, కోడి పందాలువంటి ఇతర అసాంఘీక కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అం ధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అదేశాల మేరకు రౌడీషీటర్ల పట్ల నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్‌బి డిఎస్‌బి లక్ష్మయ్య, బాపట్ల ఎస్‌డిపివో ఎ.శ్రీనివాసరావు, చీరాల ఎస్‌డిపివో పి.శ్రీకాంత్, డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఎమ్ మురళీకృష్ణ, జిల్లాలో అని ్న సర్కిల్ సిఐలు, స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు,ు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిఎల్‌డివో సువార్తమ్మ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిఎల్‌డివో పంచాయితి సిబ్బ ంది తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌డివో సువార్తమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. నూతన సచివాలయాలు నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయి అని కార్యదర్శులను అడిగితెసుకున్నారు. అదే విధంగా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు సక్రమంగా అందుతూన్నయా లేదా అని తెలుసుకున్నారు. జగనన్న కాలనీల పరిస్థితి అరా తీసారు. వీటి పై ప్రత్యేక దృషి సారించి కనీసం మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి పద్మజ, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల్లో టిడిపి నాయకుడు నన్నపనేనిని అరెస్టు చేయాలి

### - ఎమ్మెల్యే కిలారి వ్యతిరేక వర్గం డిమాండ్

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతి, మాజీ మంత్రి కొడాలి నానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాక అసభ్యకర పదజాలంతో బూతులు తిట్టిన టిడిపి నాయకుడు నన్నపనేని కోటేశ్వరరావును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వైకాపా నాయకులు (ఎమ్మెల్యే అసమ్మతి వర్గం) ఐలాండ్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. పోలీసులు 24గంటల్లో నన్నపనేని కోటేశ్వరరావును అరెస్టు



)ఐలాండ్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే అసమ్మతి వర్గం

చేయాలని లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నన్నపనేని కోటేశ్వరరావు దిష్టిబొమ్మను దగ్ధ ం చేశారు. పొన్నూరు పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యహరించాలని, నన్నపనేని కోటేశ్వరరావు అసభ్యపదజాలంతో వ్యవహరించిన సీడీలను, వీడియోలను పరిశీలన చేసి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు, ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్, పట్టణ సీనియర్ నాయకులు నన్నపనేని అంకినీడు చౌదరి, షేక్ సుల్తాన్, పట్టణ ముస్లీం మైనార్టీ అధ్యక్షుడు మొల్లా కరీమ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డక్కుమళ్ళ రవి, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు కొండిబోయిన బ్రహ్మయ్య, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర లీడర్ బోయిన శివనాగరాజు, బీసీసెల్ నాయకుడు బివిఎస్ కృష్ణ, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ, నాయకులు మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, షేక్ సంధాని, షేక్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** వాహనదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాల్సిందేనని అర్బన్ సిఐ మాతంగి బాబి హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో



ఆయన మంగళవారం పర్యటించి నిబంధనలకు విరుద్దంగా వాహనాలు నడుపుతున్న యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ బాబి మాట్లాడుతూ మైనర్లు వాహనాలను నడిపితే వారి తల్లిదండ్రులను బాధ్యులుగా చేస్తామని చెప్పారు. వాహనదారులందరూ తప్పని సరిగా లైసెన్సు కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్దంగా వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడవద్దని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పౌరులు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. నిర్దేశంచిన ప్రదేశంలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. ట్రాఫిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.

# కాలువలను పరిశీలించిన వ్యవసాయ సలహా మండలి సభ్యుడు

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిడుబ్రోలులోని గోగులగుంట దగ్గర నుంచి నిడుబ్రోలు, వడ్డిముక్కల, మాచవరం గ్రామాల పంట పొలాల మధ్యగా వెళుతున్న మురుగు కాలువను రైతుల కోరిక మేరకు పరిశీలించారు. భారీ వర్షాల వల్ల మురుగు కాలువలో తూటికాడ, గుర్రపు డెక్క, పిచ్చి తుమ్మచెట్లు పెరిగినందు వల్ల ప్రవాహము లేక వరిచేలు మునిగిపోతు న్నాయి. మురుగు కాలువ లోతుగా వున్నందు వల్ల పెద్ద జెసిబిలతో కాలువ బాగు చేయాల్సి వుందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బొద్దులూరి వెంట పి.కోటేశ్వరరావు, ఎస్.అశోక్, జి.ప్రభుదాసు, జె.వీరయ్య, వి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కొడాలిని తక్షణమే అరెస్టు చేయాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు, ఆయన కుటుంబసభ్యుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని)ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పొన్నూరు పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లలో టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రిపై కేసు నమోదు చేసి అరెస్టు



చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో అలజడి సృష్టించి వివిధ వర్గాల మధ్య విద్వేషాలు పెంచడం కోసం నాని ఈ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. నిరాదారమైన వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కొడాలి నానిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో టిడిపి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, లక్ష్మీనారాయణ చౌదరి, మాదల వెంకటేశ్వరరావు, ఫైరోజ్‌ఖాన్, చలమశెట్టి సీతారామయ్య, బుడ్డా బీరయ్య, లాడెన్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:**
చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈఈఈ విభాగానికి చెందిన కోట్ల రాహుల్ విల్సన్ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మంగళవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వీసీ కార్యాలయం తెలిపింది. ఫర్ఫార్మెన్స్ ఎవాల్యూషన్ ఆఫ్ ఎన్‌హ్యాన్స్‌డ్ యాక్టివ్ పవర్ కంట్రోల్ మాక్సిమమ్ పవర్ పాయింట్ ట్రాకింగ్ అల్గారిథమ్ ఫర్ ఫోటోవోల్టాయిక్ గ్రిడ్ టైడ్ సిస్టమ్స్ అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. ఈ విద్యార్థికి యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈఈఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 స్కూపస్ జర్నల్ పబ్లికేషన్స్, 2ఎస్‌సీఐఈ, 1ఈఎస్‌సీఐ, 2 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది.



# పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. 11వ వార్డులో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాగులూరి



పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

రమణారెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సన్నిధి ఫంక్షన్‌హాల్లో పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే గోపిరెడ్డి తన చేతుల మీదుగా అందించారు. స్థానిక లాల్‌బహదూర్ కూరగాయల మార్కెట్ వద్ద పార్టీ నాయకులు రామిరెడ్డి కొండా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పెద్దచెరువులో బిసి నాయకులు అచ్చి శివకోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించి పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గ్రామ నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో సేవా కార్యక్రమాలను నిర్వహించినటువంటి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**రొంపిచర్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పలు కుటుంబాలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం పరామర్శించారు. టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామిరెడ్డిపాలెం గ్రామంలో మృతిచెందిన పరమేశ్వరరెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రావిపాడు గ్రామంలో లూర్ధురాజు, పెదరెడ్డిపాలెం గ్రామంలో సుబ్బాయమ్మ పార్థివ దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, అనీల్ పాల్గొన్నారు.

# దుల్హన్ పథకంపై షరతులు ఎత్తివేయాలి

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** దుల్హన్ పథకంపై షరతులు ఎత్తివేయాలని ఎంఐఎం నాయకులు షేక్.మౌలాలి మంగళవారం డిమాండ్ చేశారు. టెన్త్ సర్టిఫికెట్, కరెంట్ బిల్లు 300 యూనిట్ల లోపు ఉండే విధంగా ఈ పథకం ఉంటే ఇబ్బందిగా ఉందన్నారు. మదరసాలో చదివే వారికి టెన్త్ సర్టిఫికెట్ ఉండదన్నారు. 300 యూనిట్లు రావాలంటే కరెంట్ బిల్లు ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం షరతులు తొలగించి వెసులుబాటు కల్పించాలని, అందరికీ వర్తించేలా చూడాలని మైనార్టీల తరపున షేక్.మౌలాలి కోరారు.

# క్రోసూరు మండల నూతన ఎస్.ఐ గా మణికృష్ణ



**క్రోసూరు సెప్టెంబర్ 13 ప్రభాత వార్త :** క్రోసూరు మండల నూతన ఎస్.ఐ గా సిహెచ్ మణికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మణికృష్ణ అచ్చంపేట మండల ఎస్.గా పనిచేసారు. క్రోసూరులో పనిచేసిన ఎస్.ఐ నారాయణ వీర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూనత ఎస్.ఐ మణికృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తనను సంప్రదించాలని తెలిపారు. బెల్టుషాపులు నిర్వహించినా, పేకాట శిభిరాలు ఏర్పాటు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రోసూరులో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన ఎస్.ఐ మణికృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** బడికి పోదాం "స్కూల్ డ్రాప్ అవుట్స్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించే సర్వేలో భాగంగా 75 తాళ్ళూరు గ్రామంలో ఎస్టి కాలనీ నందు డ్రాప్ అవుట్స్ విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చదువుకునే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ జి.శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ఎస్‌జెబి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.గాయత్రి, మహిళా పోలీస్ శిల్ప, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జె.అమర్నాథ్, తాళ్ళూరు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ వి.శివ పాల్గొన్నారు.

# నాడు - నేడు పనుల పరిశీలన

**పెదకూరపాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు - నేడు ఫేస్ టు కింద మంజూరైన అదనపు గదులను మంగళవారం జిల్లా వైకాపా కార్యదర్శి, మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి, పీసీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



త్వరగా వచ్చిన ప్లాస్టింగులు ప్రారంభించి అందించాలని కాంట్రాక్టర్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏకుల ప్రసాదరావు, సొసైటీ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సిఆర్‌పి శివ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన హెచ్‌ఎం శాంతా భూలక్ష్మి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ప్రధానోపాధ్యాయురాలుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న 70 తాళ్ళూరు జెడ్పీ ప్రధానోపాధ్యాయురాలు శాంతా భూలక్ష్మి అని జిల్లా వైకాపా కార్యదర్శి, మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి అన్నారు. మంగళవారం 75 తాళ్ళూరు జెడ్పీ పాఠశాల నందు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న హెచ్‌ఎం అంకాల శాంత భూలక్ష్మి, జోసెఫ్




హెచ్‌ఎం శాంతా భూలక్ష్మి, జోసెఫ్ అరుణ్‌కుమార్‌లకు పౌర సన్మానం నిర్వహిస్తున్న దృశ్యం

అరుణ్‌కుమార్‌లకు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఈద సాంబిరెడ్డి హాజరై మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా 75 తాళ్ళూరు జెడ్పీ పాఠశాల అభివృద్ధికి అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీ కమిటీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం కే నరసింహారెడ్డి, ఎంఈఓ ఏకుల ప్రసాదరావు, గారపాడు హెచ్‌ఎం చంద్రశేఖర్, పెదకూరపాడు హెచ్‌ఎం వీరాంజనేయరావు, సొసైటీ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అల్లం భవాని, మాజీ సర్పంచ్ వజ్రాల పద్మావతి, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి, మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మృతిచెందిన పోలీస్ కుటుంబాలకు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయం చేశారు. విధులు నిర్వహిస్తూ



కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, పోలీస్ కుటుంబాల సభ్యులు

అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలతో పోలీస్‌శాఖలో మృతిచెందినటువంటి ఆయా కుటుంబసభ్యులకు నగదును అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్ సతీమణి వేదాశ్రీ, ఆలీఖాన్ సతీమణి సుల్తానా, సత్యనారాయణ సతీమణి లక్ష్మి, ప్రవీణ్‌కుమార్ సతీమణి శైలజ, భాస్కరరావు సతీమణి రాజ్యలక్ష్మిలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. కనుమూసిన పోలీసులు సమాజానికి ఎంతో సేవ చేశారని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ సి.హెచ్.విజయప్రతాప్‌రెడ్డి పల్నాడు జిల్లాలో మంగళవారం పర్యటించారు. పౌరసరఫరాలశాఖ, సంక్షేమశాఖ, ఐసిడిఎస్ శాఖల అధికారులు ఆయన వెంట ఉన్నారు. స్థానిక లింగంగుంట్ల శంకరభారతీపురం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్లు, సివిల్ సప్లయ్ గోడౌన్‌లను పరిశీలించడం జరిగింద న్నారు. ఈ నెల 15న గుంటూరులోని కలెక్టర్ కార్యాలయంలో గుంటూరు, పల్నాడు జిల్లాలకు సంబంధించి సమీక్ష



చిన్నారులకు భోజనం అందిస్తున్న రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

జరుగుతుందన్నారు. అనంతరం కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం, వరవకట్ట వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని, మొదటి రైల్వేగేటు వద్ద ఉన్న ఎస్.టి. గురుకుల పాఠశాలను, వినుకొండ రోడ్డులోని పౌరసరఫరాల గిడ్డంగులను వారు పరిశీలించారు. వరవకట్ట అంగన్‌వాడీ కేంద్రం టీచర్‌కు రిజిస్టర్ సక్రమంగా లేకపోవడంతో ఛైర్మన్ సి.హెచ్.విజయప్రతాప్‌రెడ్డి షోకాజు నోటీసు ఇచ్చారు. కార్యక్రమంలో ఏపి ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, జిల్లా సప్లయ్ అధికారి మోహన్‌బాబు, పౌరసరఫరాలశాఖ డిఎం వరలక్ష్మి, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కాసును కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు ఆయన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కలిశారు. కాసును కలిసిన వారిలో ప్రముఖులు బత్తుల మురళి, కాకుమాను ప్రసాద్, పెనుగొండ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులతో కాసు ముచ్చటించారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు పల్నాడు జిల్లాలోని వివిధ అంశాలను వారు మాట్లాడుకున్నారు. అదే విధంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మారిన పరిస్థితులు, అధికారులు, ప్రజలకు సంబంధించి వివిధ అంశాలను చర్చించుకున్నారు. మర్యాదపూర్వకంగా మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని కలిసినట్లు ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు తెలిపారు.

# సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని ప్రచారం

**రొంపిచర్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు మండలంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మాచవరం తదితర గ్రామాల్లో వారు పర్యటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, నాయకులు సత్యనారాయణరాజు, వైదన వెంకట్, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, అచ్యుతరెడ్డి, వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. మహాసభల నిర్వహణ, హాజరయ్యే జాతీయ నాయకుల వివరాలను వారు తెలియజేసి బహిరంగ సభ ర్యాలీలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని లిటిల్‌హార్ట్స్ అనాథ శరణాలయంలో వైకాపా ఎస్.సి.సెల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనాథ శరణాలయంలోని చిన్నారులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత



ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా, గోపిరెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్‌కుమార్, కాల్వ రవి, పౌలు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగాలు సాధించిన విక్టరీ విద్యార్థులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** విక్టరీ డిగ్రీ కళాశాలలో ఐసిఐసిఐ బ్యాంక్ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను మంగళవారం నిర్వహించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ యేరువ కోటిరెడ్డి తెలియజేశారు. బ్యాంక్‌లోని క్యాషియర్, క్లర్క్, హెల్ప్ డెస్క్ పోస్టులకు వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలు




నిర్వహించారు. 127 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 37 మంది ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ యేరువ కోటిరెడ్డితో పాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి గణేష్‌లు అభినందనలు తెలిపారు.

# ప్రతి చిన్నారి బడి బాట పట్టేలా కృషి

## జిల్లా కలెక్టర్ శివశంకర్

**వినుకొండ, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** ప్రతి చిన్నారి బడి బాట పట్టేలా ప్రాథమిక విద్యకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని, బడి బయట చిన్నారులను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటిశివశంకర్ పిలుపునిచ్చారు. బడికి పోదాం-బాగుపడదాం అనే నినాదంతో బడిబాట కార్యక్రమాని ్న జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ శివశంకర్




మంగళవారం ప్రారంభించారు. అందులో భాగంగా శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 30500 డ్రాపౌట్స్ ఉన్నాయని వీటిని 3 నెలల వ్యవధిలో నూరు శాతం పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని సఫలీకృతం చేయాలని ఆదేశించారు. అనంతరం శావల్యాపురం కాంప్లెక్స్ పరిధిలో 18 మంది డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పించి విద్యాకానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డిఎల్‌డివో వెంకటరెడ్డి, ఎంపిడివో శీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్, ఎంఈవో సాంబశివరావు, ఏపీఎం వాసుబాబు, ఏపీవో రాజు, కార్యదర్శి అశోక్‌చౌదరి, ఎంపిటిసి పోతురాజు, సీఆర్పిలు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యం

**బొల్లాపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందిస్తున్న ప్రభుత్వం వైకాపా అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని గరికపాడు, పమిడిపాడు గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే బొల్లాకు సాదర స్వాగతం పలికారు. కార ్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామాల్లోని ప్రతి వీధిలోని ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్ళ పాలన ద్వారా అందించిన లబ్ధిని గణాంకాలతో వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్



జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడంతోపాటు ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం దృష్ట్యా అమలు చేశారన్నారు. గత టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకుఅందలేదన్నారు. టీడీపీ నాయకులు అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. బొల్లాపల్లి మండల అభివృద్ధికి పూర్తి స్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు అండగా పార్టీ వైకాపా అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో టీడీపీ పటిష్టంగా ఉంది

**వినుకొండ, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని, అధికార వైకాపా అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యపరచడంలో ముందుంటున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు 2024లో ఘన విజయం సాధించడం ఖాయమని జీ.వీ పనితీరుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కితాబిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని నివాసంలో నారా చంద్రబాబునాయుడు జీ.వీ ఆంజనేయులుతో ముఖాముఖి భేటి అయ్యారు. వినుకొండ నియోజకవర్గం రాజకీయ పరిణామాలపై జీ.వీతో చంద్రబాబునాయుడు కూలంకషంగా చర్చించారు. సభ్యత్వ నమోదులో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే నాల్గోవ స్థానంలో ఉందని టీడీపీ గెలుపు ఖాయమని జీ.వీ ఆంజనేయులు పనితీరు ఎంతో బాగుందని



వెల్లడించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనుసరించాల్సిన వ్యూహాలు, టీడీపీ బలోపేతానికి చేపట్టాల్సిన ప్రణాళికలు తదితర అంశాలపై చంద్రబాబునాయుడు పలు సూచనలు తెలియజేశారు.

# గురజాల గ్రంధాలయ అభివృద్ధి కి కృషి చేస్తా..

**గురజాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త,** డివిజన్ కేంద్రమైన గురజాల నగర పంచాయితీ తో గురజాల గ్రంధాలయ పుస్తక విభాగం ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ బత్తుల దేవానంద్ తెలిపారు. పట్టణంలో గ్రంధాలయ శాఖ ను ఆయన పరిశీలించారు. జిల్లా మార్కెట్ యార్డు ఛైర్మన్ ఏసురత్నం, జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ చిన్నిసాని శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్



వై.బ్రహ్మయ్య, గురజాల గ్రంధాలయాన్ని పరిశీలించారు. రాబోయే రోజుల్లో గురజాల గ్రంధాలయ పై భాగం నూతన పుస్తక విభాగం పనులు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చుట్టూ ప్రహరీ గోడలను పరిశీలించారు. గ్రంధాలయ ముందు ఉన్న మూడు షాపు లను పరిశీంచి వాటిని అద్దె కు ఇవ్వటానికి నిర్ణయించినట్టు తెలిపారు. పట్టణ గ్రంధాలయ శాఖ పనుల నిమిత్తం గురజాలమున్సిపల్ ఛైర్మన్ పోలు పవన్‌పై వీరారెడ్డి కలసి గ్రంధాలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని అడగటం జరిగింది. అనంతరం గురజాల గ్రంధాలయ శాఖ ఓఎస్‌హిమ భార్గవి జిల్లా ఛైర్మన్ దేవానంద్ ను ఘనంగా సన్మానించారు. గురజాల శాఖ సిబ్బంది జిల్లా మార్కెట్ ఛైర్మన్, జిల్లా గ్రంధాలయ అధికారులను దుశ్శాల తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సబ్ జైల్ గ్రంధాలయ రామచంద్రారెడ్డి, గంగవరం విలేజ్ లైబ్రరీ గురవమ్మ, సయ్యద్ బాల సైదా, వెంకట నర్స మ్మ, డి.నీరజ, శ్రీలత, షేక్ సుభాని, గురజాల గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

**పెదకూరపాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్‌కు చెందిన తూములూరి కోటేశ్వరరావు కుమార్తె సంధ్య బిఎస్‌ఇ పూర్తి చేసి బ్యాంకింగ్ కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ పొందుతున్న యువతికి ల్యాప్‌టాప్ అవసరమని గుర్తించి విద్యార్థి సంధ్యకు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సూచన, సహకారంతో కృష్ణమనేని చిన్న,



గుడిపూడి చినరాజు (డాక్టర్) జిల్లా తెదేపా కార్యదరి ్శ, పెదకూరపాడు మండల అధ్యక్షుడు ఆర్తిమళ్ళ రమేష్ ల్యాప్‌టాప్ సమకూర్చారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థి సంధ్యకు ల్యాప్‌టాప్‌ను మాజీ ఎంపిపి బెల్లంకొండ రాంగోపాలరావు, ఏటుకూరి బ్రహ్మయ్య, గుంటుపల్లి కోటేశ్వరరావు, కర్నాటి సాంబశివరావు, తూమాటి ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి షేక్.ముంతాజ్, మైనార్టీ నాయకులు అజిముల్లా, పెదకూరపాడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ మస్తాన్‌షరీఫ్, మాలతి, రఫీ, షబ్బీర్, సూదిరెడ్డి నరసింహారావు, మంచినీళ్ళ బాబు, నరిశెటి అప్పారావు, రామినేని నాగేశ్వరరావు, కూరపాటి వెంకట్రావు, పమిడాల వెంకట్రావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ భావన రాంబాబుతో కలిసి అందించారు.

# ఊటుకూరులో ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం

**క్రోసూరు సెప్టెంబర్ 13 ప్రభాత వార్త :** క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం రాత్రి వరకు ఉత్సాహంగా సాగింది. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును



షాదీ ఖానా నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? వలంటీర్ల సేవలు ఎలా ఉన్నాయి? అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లబ్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ కరపత్రాలు అందజేసారు. ఊటుకూరులో జరిగిన అభివృద్ధి, శాశ్వత వనరుల కల్పన, నిధుల వినియోగం వివరాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఊటుకూరులో మూడేళ్ళలో సంక్షేమం, అభివృద్ధికి రూ.9.5 కోట్లు ఖర్చు చేసామని అన్నారు. గత ప్రభుత్వాలు మాటలతో కాలం వెళ్లబుచ్చితే సియం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని అన్నారు. సియం జగన్ పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఇదే అభిమానాన్ని చూపించి సియం జగన్‌మోహన్‌రెడ్డికి, తనకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ముస్లీంకు అండగా సియం జగన్‌మోహన్ రెడ్డి**

రాష్ట్రంలో ముస్లీం, మైనార్టీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం ఊటుకూరులో నూతనంగా నిర్మిస్తున్న షాదీఖానా నిర్మాణానికి ఆయన మంగళవారం శంకుస్థాపన ఏసారు. డిఎంఎఫ్ మరియు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.20 లక్షలతో నిర్మిస్తున్న షాదీ ఖానాను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నియోజకవర్గంలో ముస్లీం, మైనార్టీలకు తఆను అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఇంకా 15 గ్రామాల్లో షాదీఖానాలు, కమ్యునిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలో నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు.

# యాచకులు, వీధి బాలలుండకూడదు

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మనసు పెట్టి సేవా భావంతో పనిచేద్దామని, జిల్లాలో వీధి బాలలు, యాచకులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో వారి ప్రగతికిబాటలు వేసేలా నడుం బిగిద్దామని కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో, ప్రధాన కూడళ్ళల్లో తహశీల్దార్ రమేష్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు కలిసి వారిని విచారించి వారితో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీధులలో ఉన్న వీధి బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి పాఠశాలలో విద్య అవసరాన్ని వివరించి, వారిని బడికి పంపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుడి, మసీదు, చర్చి, బస్టాండ్, రైల్వేస్టేషన్, పట్టణ శివారు ప్రాంతాలు, వీధి బాలలుండే చోట్ల తిరిగి వారిని సేకరించి వారి ద్వారా వారి తల్లిదండ్రుల వివరాలు సేకరించి వారికి విద్య యొక్క విలువను తెలిపి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి వీధి బాలలను, డ్రాప్‌అవుట్ బాల బాలికలను, పనికి వెళ్తున్న చిన్నారులను ఇలా 14సం॥రాలలోపు చిన్నారులను పాఠశాలలకు పంపించేందుకు, యాచకులకు తగిన సంరక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మానసిక దివ్యాంగులు, అనాధ వృద్ధులను పొన్నూరులోని ట్రస్టులో చేర్చేందుకు కలెక్టర్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల వాహనాన్ని ఆకస్మిక తనిఖీ

**నాదెండ్ల, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో మంగళవారం నిత్యావసర వస్తువుల వాహనాన్ని రాష్ట్ర ఫుడ్ కమీషనర్ విజయప్రతాప్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ ప్రజలకు రేషన్‌బియ్యం సక్రమంగా అందుతుందా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బియ్యం ఇస్తున్న ందుకు ఏమైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అని ఆరా తీసారు. అదేవిధంగా అంగన్‌వాడి కేంద్రాన్నికూడా ఆయన పరిశీలించారు. ఈ



కేంద్రాలలో పిల్లలకు అందించే పోషక ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం హాజరు పట్టీని కమీషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తలతో పోషకాహారం యొక్క విలువలను పిల్లలకు తెలిసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కరాటే పోటీలలో మోడరన్ విద్యార్థులకు బంగారు పతకాలు

**చిలకలూరిపేట టౌన్, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** సామర్లకోటలో జరిగిన జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీలలో పట్టణంలోని గాంధీపేట మోడరన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కార్తీక్, మోహన్‌కృష్ణలు కటాస్ విభాగంలో బంగారు పతకాలను సాధించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈ విద్యార్థులిద్దరిని మోడరన్ డైరక్టర్లు చేబ్రోలు మహేష్, చేబ్రోలు మస్తాన్‌రావు, గాంధీపేట మోడరన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి రాజ్యలక్ష్మీ అభినందించారు.

# సీజన్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమం

**చిలకలూరిపేట, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డు పరిధిలో పలు వీధుల ప్రక్కన ఉన్న పిచ్చిమొక్కలను తొలగించే



కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ పారిశుధ్య అధికారి తన సిబ్బందితో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నీటి నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి, నిల్వ ఉన్న నీటిని పారబోయించడం, ఖాళీగా ఉన్నటువంటి తొట్లను పగలగొట్టించడం, యాంటీ లార్వా స్ప్రే చేయించడం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ మేస్త్రీ నారాయణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బడిబాట కార్యక్రమం : ఎంఇవో

**యడ్లపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** నేటి నుండి ఈ నెల 20వ తేది వరకు బడి బాట(బడికిపోదాం-బాగుపడదాం) కార్యక్రమం ప్రారంభమైందని మండల విద్యాశాఖాధికారి అబ్బరాజు శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని జెడ్పీ పాఠశాల పరిధిలో పాఠశాల మానేసిన విద్యార్థులను గుర్తించి వారి గృహాలకు వెళ్లి అవగాహన కలుగజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో హనుమారెడ్డి, హెచ్‌ఎమ్ రాజు, ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు, సచివాలయ మహిళా పోలీస్, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీంకు అండగా వైకాపా

**చిలకలూరిపేట, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన వైయస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా, యస్‌సి, యస్‌టిలకు కళ్యాణకానుకలపై




పట్టణంలో వైయస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫాపై నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి విడదల రజిని

మంగళవారం సాయంత్రం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. నరసరావుపేట సెంటర్‌లోని వైయస్ఆర్‌సిపి కార్యాలయుం నుంచి నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రదర్శన వైయస్ఆర్ విగ్రహాల వరకూ కొనసాగింది. అక్కడ వైయస్ఆర్, సోమేపల్లి విగ్రహాలకు మంత్రి విడదల రజిని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ ప్రదేశంలో ముఖ్యమంత్రి వైయస్‌జగన్ చిత్రపటానికి మంత్రి విడదల రజిని, పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి కార్పొరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, ఆర్థిక సంఘం సభ్యుడు కోటానాయక్, ముస్లిం పెద్దలు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి నాయకులు షేక్ అలీమియా, తోట బ్రహ్మస్వాములు, షేక్ సుభాని, బేరింగ్ మౌలాలి, సాపా సైదావలి, వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియ క్షేత్ర పరిశీలన

**చిలకలూరిపేట, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** మండలంలోని కుక్కపల్లివారిపాలెం గ్రామమందు జరుగుచున్న భూముల రీ సర్వే ప్రక్రియను 9మంది ట్రైనీ కలెక్టర్ల బృందం మంగళవారం



కుక్కపల్లివారిపాలెం గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమం పరిశీలిస్తున్న 9మంది ట్రైనీ కలెక్టర్లు

క్షేత్ర పరిశీలన చేశారు. శిక్షణ నిమిత్తం చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అమరావతినుంచి ఈ బృందం మండలానికి వచ్చింది. క్షేత్ర పరిశీలన అనంతరం చిలకలూరిపేట తహసిల్దార్ కార్యాలయంలో సర్వే ప్రక్రియ గురించి షేక్ అప్రోజ్, గ్రామ సర్వేయర్లు సర్వే ప్రక్రియను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ల బృందంలో పి ధాత్రి రెడ్డి, వై మేగాస్వరూప్, ప్రకార్‌జైన్, గోబిల్ల విధ్యాధరి,శివనారాయణ శర్మ, అసుతోష్ శ్రీ వాత్సవ, అపూర్వ భరత్, రాహుల్‌మీనా, సూరపాటి ప్రశాంత్‌కుమార్‌లతో పాటు సిసియల్‌ఎ స్పెషల్ కలెక్టర్ నరసింహులు, ఎపిహెచ్‌ఆర్‌డిఐ బాపట్ల సి రవీంద్ర, సర్వేఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ కలెక్టర్ జి వసంతబాబు, డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే నరసరావుపేట డివిజన్ అజయ్, టెక్నికల్ టీమ్, చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కుంగ్‌ఫూ పోటీలలో న్యూమాంక్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** సామర్లకోటలో జరిగిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో చిలకలూరిపేటకు చెందిన న్యూమాంక్స్ విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో బంగారుపతకాలు సాధించారు. కటా విభాగంలో టి షయాన్‌ఖాన్, షేక్ అస్లం బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా బాలికల విభాగంలో



షేక్ సుహానా, పఠాన్ అఫ్షియాలు రజిత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. స్పారింగ్ విభాగంలో పఠాన్ అఫ్షియా, షేక్ సుహనాలు రజిత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. కాగా వీరికి శిక్షణ ఇచ్చిన మాష్టర్ షేక్ కరిముల్లా, ఇన్‌స్ట్రక్టర్ షేక్ మహ్మద్‌అఫాన్‌లు విద్యార్థులను అభినందించారు. న్యూమాంక్స్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాష్టర్ యస్‌యం కమల్‌భాష, వలియా మేస్త్రి, మాష్టర్ తాహీర్‌లు మంగళవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందించారు.

# డ్రాప్‌ఔట్స్ పై శారదా మున్సిపల్ పాఠశాల ప్రత్యేక కార్యక్రమం

**చిలకలూరిపేట, సెప్టెంబరు13,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలలలో చదువుమానేసిన పిల్లలను గుర్తించి పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు ఆవశ్యకతను వివరించే కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో పలు పాఠశాలల పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు ప్రారంబించారు.దీనిలో భాగంగా 18వ వార్డు పరిధిలోని శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్ విజయశ్రీ, సచివాలయ ఎడ్యుకేషన్ కార్యదర్శి, మహిళా పోలీస్, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు. అదే విధంగా మద్రి చెన్నారెడ్డి ప్రాథమిక పాఠశాల పరిధిలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సుధ, పాటిమీద కెయల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊసా సుబ్బారావు, ఆయా వార్డుల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాల ఆవిష్కరణకు ఆర్థిక మంత్రికి అహ్వానం పలికిన శివారెడ్డి

**యడ్లపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

రాష్ట్ర అర్ధిక శాఖా మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్‌ను గ్రంథాల అవిష్కరణకు అహ్వానం పలకటం జరిగిందని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ సప్తశతి సారము, అమరుకము గ్రంథాల అవిష్కరణ మరియు కొండవీడు కోట పరిశీలన చేయవల్సిందిగా కోరటమైందని అయన తెలిపారు.

# ఉన్నవ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

**యడ్లపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో జ్వరములతో బాదపడుతున్న వారి సంఖ్య అధికంగా ఉండటంతో స్థానిక ప్రాథమిక వైద్యులు అర్ గోపి నాయక్ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేయటం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలో అరోగ్య కార్యకర్తలు, అశా కార్యకర్తలు మరియు మిడ్ లెవెల్ ప్రోవైడర్‌చే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జ్వర బాదితులను గుర్తించి వైద్య శిబిరంనకు తీసుకు వచ్చి రక్త నమూనాలు సేకరించటం మరియు జ్వరం తగ్గుటకు మందులు పంపిణీ, తీవ్రంగా బాదపడుతున్న వారిని స్థానిక మండల ప్రాథమిక అరోగ్య కేంద్రమునకు మెరుగైన చికిత్స కొరకు పంపుట జరిగిందన్నారు. అలాగే గ్రామములో జ్వర తీవ్రతకు కారణమగుచున్న శానిటేషన్ చేయుట, కాలువల పూడిక తీయించుట, బావులలో,చెరువులలో గంబుషీయా చేపల పెంపకం, దోమల నిర్మూలన కోరకు మందుల పిచికారి చర్యల గురించి గ్రామ సర్పంచ్, సెక్రటరీలకు తగు సూచనలు అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి అర్ గోపినాయక్, ఎస్ పున్నారావు, సామాజిక అరోగ్య అధికారి ఎన్ కోటేశ్వరరావు, బి గంగానమ్మ, అరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# 'అధిక యాంటీబయోటిక్స్ వినియోగంతో ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం'

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**



డాక్టర్ రావూరి హరికృష్ణ

అధిక మోతాదులో యాంటీబయోటిక్ మందుల వినియోగం వలన ఇన్‌ఫెక్షన్లు సోకి ప్రాణాపాయంగా మారే ప్రమాదముందని ధృతి హాస్పటల్ నిర్వాహకులు,ప్రముఖ ఇన్‌ఫెక్షన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ రావూరి హరికృష్ణ పేర్కొన్నారు.వరల్డ్ సెప్సిస్ డే ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కొత్తపేటలోని హస్పిటల్లో వివిధ రకాల ఇన్‌ఫెక్షన్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రాణాంతకమైన సెప్సిస్ సూక్ష్మ క్రిముల ద్వారా సంక్రమిస్తుందన్నారు.దీని కారణంగా శరీర ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు నమోదై వ్యాధి నిరోధకశక్తి క్షీణిస్తుందన్నారు.ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఊపిరితిత్తులు,కిడ్నీలు,మెదడు వంటి కీలక శరీర అవయవాలపై పెనుప్రభావం చూపుతుందని స్పష్టంచేశారు.దేశంలో ఏడాదికి 1.5కోట్ల మంది సెప్సిస్ బారినపడి వీరిలో 15లక్షల మంది మరణిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు.గుండె వేగంగా కొట్టుకోవడం,విపరీతమైన జ్వరం,బిపిలో హెచ్చుతగ్గులు,చలి ఆయాసం,శ్వాస ఇబ్బందులు,మూత్ర విసర్జన తగ్గిపోవడం వంటి లక్షణాలు సెప్సిస్ బాధితుల్లో కనిపిస్తామని వివరించారు.సెప్సిస్ బారినపడిన వారికి తొలి ఆరు నుండి పన్నెండు గంటల్లో తగు సమయంలో వైద్యం అందించకుంటే అవయవాలు చెడిపోయి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు.పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛమైన నీరు,శరీర శుభ్రత,పౌష్టికాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**మాచర్ల క్రైం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** పట్టణంలోని పాత మాచర్లలోని ఓ దేవాలయంలో వాచ్‌మెన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి అప్పుల బాధ తాళలేక మంగళవారం ఉదయం పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా పాత మాచర్లలోని అమ్మవారి దేవాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న షేక ఆదాం (35) కుటుంబ కలహాల నేపథ్యంలో గత సంవత్సరం నుంచి భార్య నుంచి వేరుగా ఉంటున్నాడు. అమ్మవారి ఆలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఆదాం అప్పులు బాధతాళలేక మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య కోటేశ్వరి, అబ్బాయి, అమ్మాయి ఉన్నట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నిరంతర విద్యుత్‌కు చర్యలు..

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కే

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రూ.10లక్షలతో పట్టణంలోని కెనారా బ్యాంక్, కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలు ఎంతో కాలంగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలుకున్నట్లు



తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తురక కిషోర్, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, కమీషనర్ రమణబాబు, శ్రీనివాసశర్మ, డిఈ హరిబాబు, ఎడిఎ, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కే

**కారంపూడి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి బాలునాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి బాలునాయక్



ఆధ్వర్యంలో ఈ నెల 24న మాచర్ల పట్టణంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 కంపెనీలు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 1140 మంది నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాచర్ల, దుర్గి, కారంపూడిలోని మండల సమైఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా సమైఖ్య సభ్యులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి నిరుద్యోగులు ఎక్కువ మంది జాబ్‌మేళాకు హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో మహిళా సమైఖ్య ఏరియా కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, ఎపిఎం జయరాం, మహిళా సమైఖ్య ప్రతినిధులు, విఓలు, సీసీలు పాల్గొన్నారు.

జాబ్ మేళా వివరాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కేకు వివరిస్తున్న డిఆర్‌డిఎ పిడి బాలునాయక్

నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అర్హులైన వారికి ఉపాధి కలిన్పంచాలన్నదే డిఆర్‌డిఎ పిడి బాలునాయక్ అన్నారు. మాచర్ల పట్టణంలో నిర్వహించనున్న జాబ్ మేళా వివరాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కేకు వివరించారు. మొట్టమొదటిసారిగా నియోజక వర్గంలో మెగా జాబ్ మేళాకు అధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ బాజీబాబు, బాజ్స్ జిల్లా మేనేజర్ శివప్రసాద్‌రెడ్డి, అధ్యక్షురాలు అనూష ఉన్నారు.

# రైతుల అభివృద్ధికి అండగా ఆర్‌బికెలు.

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రైతుల అభివృద్ధికి కృషి చేసే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న సాయి మార్కొండారెడ్డి

అన్నారు. మంగళవారం వెల్దుర్తిలో నూతనంగా నిర్మించిన ఆర్‌బికె, సచివాలయాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్‌బికెలు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందించేందుకు సచివాలయాలు, వాలంటీర్లు ఎంతగానో దోహదపడుతున్నారన్నారు. ప్రతి ఒక్క అర్హుడుకి అవినీతి రహితంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా శివరామయ్య, మండల కన్వినర్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మేకల కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ పులుసు నారాయణరెడ్డి, కేశిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎండిఓ డి ప్రసాదరావు, ఎఈ పాశం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అలుగుమల్లి సంజీవరెడ్డి తదితరులున్నారు

# యూరియా యేతర ఉత్పత్తుల ధరలు పెరగనీయం

## దేశంలో ఎరువులకు కొరత లేదు

### కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయ

**గ్రేటర్ నోయిడా, సెప్టెంబరు 13:** దేశంలో పంటల పోషకాలకు, సస్యరక్షణకు ఎటువంటి కొరత లేదని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మాన్‌సుఖ్‌మాండవీయ మంగళవారం తెలిపారు. యూరియాయేతర ఉత్పత్తుల ధరల పెరుగుదల ఎట్టిపరిస్థితుల్లోనూ ఉండబోదని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు. రబీ సీజన్ (అక్టోబరు 2022 నుంచి మార్చి 2023)కు అవసరమైన ఫోస్ఫాటిక్, పోటాసిక్ (పి అండ్ కె) ఎరువులకు సంబంధించిన పంటల పోషకాల ఆధారిత విధానాన్ని (ఎన్‌బిఎస్) త్వరలో ప్రకటించనున్నట్లు కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. అంతర్జాతీయ డెయిరీ ఫెడరేషన్ (ఐడిఎఫ్) ప్రపంచ డెయిరీ సదస్సు సందర్భంగా మాండవీయా మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎరువులకు కొరత లేదన్నారు. వచ్చే నెల నుంచి మొదలు కానున్న రబీ సీజన్‌లో సాగుకు అవసరమైన ఎరువుల సరఫరాపై అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి మాండవీయ పైవిధంగా సమాధానమిచ్చారు. అలాగే ఎన్‌బిఎస్ పాలసీని కేంద్రప్రభుత్వం ఎప్పుడు ప్రకటిస్తుందన్న ప్రశ్నకు ఎరువులకు సంబంధించి అంతర్జాతీయ ధరలను విశ్లేషించిన తర్వాత ప్రభుత్వం నుంచి త్వరలో ప్రకటన వెలువడుతుందన్నారు. యూరియా యేతర ఎరువులు, డిఎపి ఎరువుల రిటైల్ ధరలను ఎటువంటి పెరుగుదలను కేంద్రం అనుమతించబోదని కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ అన్నారు. అధిక ధరల భారాన్ని కేంద్రమే భరిస్తుందన్నారు. అంతకుముందు రైతులకు గత ఆర్థిక సంవత్సరం 1.62 లక్షల కోట్ల సబ్సిడీని కేంద్రం అందించగా ఈ ఆర్థిక సంవత్సరం కర్షకులకు అందజేసే సబ్సిడీ 2.25 నుంచి 2.5 లక్షల కోట్ల మేర ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా నానో ద్రవరూప యూరియాను వినియోగిస్తున్నారని, సంప్రదాయ యూరియాతో పోల్చితే సాగు నేలకు మరింత పుష్టికరంగా ఉంటుందని కేంద్రమంత్రి అన్నారు. ఈ నానో యూరియాను దేశంలో సహకార రంగంలో అగ్రగామి అయిన ఇఫ్కో విడుదల చేసింది.



దేశీయంగా రైతులకు సాలీనా అవసరమైన సంప్రదాయ యూరియాతోపాటు నానో లిక్విడ్ యూరియా దేశం లోనే ఉత్పత్తి అవుతుందని, 2025 వరకూ కూడా మనం యూరియాను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం రాదని కేంద్ర మంత్రి అన్నారు. ప్రస్తుతం దేశంలో 260 లక్షల టన్నుల సంప్రదాయ యూరియా ఉత్పత్తి జరుగుతున్నదని, దాదాపు 90 లక్షల టన్నుల యూరియా దిగుమతి అవుతున్నది. అలాగే ఎరువులు ఉత్పత్తిదారులు, దిగుమతిదారుల నుంచి సబ్సిడీ ధరలకే యూరియాను, 25 గ్రేడ్ల పిఅండ్‌కె ఎరువులను కేంద్రం రైతులకు అందుబాటులో ఉంచు తుందని కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ వివరించారు.



# గుజరాత్‌లో అధికారం విపక్షాలకు కలే!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**అహ్మదాబాద్, సెప్టెంబరు 13:** గుజరాత్ అసెంబ్లీఎన్నికలు ఇపుడు ఎవరి కలలు సాకారం అవుతాయన్నది పెద్ద ఉత్కంఠగా మారుతోంది. ఇప్పటికే గుజరాత్‌లో మకాం వేసిన ఆప్ అధినేత కేజ్రీవాల్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలమధ్య మాటలయుద్ధం నడుస్తోంది. గుజరాత్‌లో అధికారంలోకి రావాలని కలలుకనేవారికి ఎంతమాత్రం సఫలీకృతులు కాలేరని అమిత్‌షా ఇప్పటికే పరోక్ష వ్యాఖ్యలుచేసారు. ఆప్ బాస్ కేజ్రీవాల్‌కూడా అదికూడా నిజమేనని, ఎవరైతే నల్లధనం వెలికితీసి ప్రతి ఒక్కరికీ 15 లక్షలు ఇస్తామని చెప్పారో అదికూడా ఎంతమాత్రం సాధ్యం కాదని ఎద్దేవాచేసారు. తన లోక్‌సభా నియోజకవర్గం గాంధీనగర్‌లో కొన్ని ప్రాజెక్టులనుప్రారంభిస్తూ విడియోకాల్‌లో మాట్లాడిన అమిత్‌షా బిజెపి గుజరాత్‌లో అధికారంలో కొనసాగడమే కాకుండా భారీ మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. అమిత్‌షా వ్యాఖ్యలపై కేజ్రీవాల్ అహ్మదాబాద్‌లో స్పందిస్తూ ఆయన చెప్పింది నిజమేనని, ఎవరైతే అబద్దాలు వల్లెవేస్తారో, భూటకపు కలలను ప్రచారంచేస్తారో వారిని నమ్మకూడదని చెప్పారు. ఇపుడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి వ్యతిరేకిస్తున్న ఉచితాలపైనే అందరి ఫోకస్‌పడింది. కేజ్రీవాల్ ఇప్పటికే ఉచిత విద్యుత్ బిల్లులు, ఇతరత్రా పలు హామీలు కుమ్మరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆరాష్ట్రానికి సుమారు 12 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. కేజ్రీవాల్ అమిత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ బిజెపి కలలు కంటున్నదని, అమిత్‌షా ఆయన సొంతపార్టీకే వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కల్లబొల్లి కలలు మాటలు చెప్పేవారిని నమ్మవద్దని ఆయనే స్వయంగా చెపుతున్నారన్నారు. ఆపార్టీనుంచి ఎవరు వచ్చినా 15 లక్షలు మీ బ్యాంకు ఖాతాలో జమచేస్తామని చెపుతున్నారని, ఇలాంటి వారిని ఎప్పుడూ నమ్మదవద్దని చెపుతున్నారని, ఇదే నరేంద్రమోడీ 2014 ఎన్నికలకు ముందిచ్చిన హామీ అని కేజ్రీవాల్ చెప్పారు. ఇలాంటి హామీలు అన్నీ బోగస్ అని ప్రసంగానికి మాత్రమే పనికొస్తాయని అన్నారు. అభివృద్ధిపై తలసరి 15 లక్షలు ఖర్చుచేస్తామని చెప్పారని బిజెపి వివరణ ఇచ్చుకుంది. వాస్తవానికి ఆమ్ ఆద్మీపార్టీకి గుజరాత్ అతిపెద్ద సవాల్‌గా నిలుస్తోంది. 2022 డిసెంబరులో జరిగే ఎన్నికలకు ఇప్పటినుంచే కసరత్తులు ముమ్మరం చేసింది. కేవలం ఆరునెలల్లోనే ఎన్నికలకు వస్తోంది. 2017లో కూడా ఒకసారి ప్రయత్నం చేసినా విఫలం అయింది. పంజాబ్ కంటే తక్కువ అంచనాలే వెలు వడ్డాయి. ఆప్ అధినేత కేజ్రీవాల్ రాష్ట్రంలో సుడిగాలిపర్యటనలుచేస్తున్నారు. కొన్ని కెమేరా ఆకర్షక కార్యక్రమాలుకూడా నిర్వహిస్తున్నారు. ఆటోరిక్షా డ్రైవర్ ఇంట్లో భోజనం చేయడం, పోలీసులతన కాన్వాయ్‌ను చెక్‌చేయడంపై భారీ ఎత్తునధుమారంరేపడంలో కృతకృత్యులయ్యారు. అయితేపోలీసులు మాత్రం ఆయన్ను ఆటోలో ప్రయాణించవద్దని, సెక్యూరిటీ సమస్యలున్నాయని హెచ్చరించారు. అయినా కూడా ఆయన తనదైనశైలిలో వెళుతూ ఆమ్ ఆద్మీపార్టీ గుజరాత్‌లో బల పడుతుండటంతో బిజెపికి ఓటమి భయం పట్టుకుందని ఎన్నికల ప్రచారంలో పదేపదే చెపుతుండటంచూస్తే ఇపుడు గుజరాత్‌ఎన్నికలు ప్రధాని మోడీకి ప్రతిష్టాత్మకం అనేకంటే అమిత్‌షా, కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయని చెప్పవచ్చు.

# బీహార్‌లో బహిరంగంగా మద్యం సరఫరా

## నితీష్ ప్రభుత్వాన్ని నిలదీసిన చిరాగ్ పాశ్వాన్

**బీహార్, సెప్టెంబరు 13:** భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో రాజకీయ సంబంధాలు తెంచుకున్నప్పటి నుంచి బీహార్ సిఎం నితీష్ కుమార్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఇతర పార్టీల నుంచి ఎడతెగనిదాడి ఎక్కువైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు చిరాగ్ పాశ్వాన్, ప్రశాంత్ కిషోర్, ఆర్‌సిపి సింగ్ వంటి నేతలు నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని విమర్శించడంలో ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీహార్‌లో నేరాలు పెరిగిపోతున్నాయంటూ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ ఇటీవలే నితీష్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమాల్లో కూడా అతనిపై పలు విమర్శలు చేస్తూ, ట్వీట్లు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే చిరాగ్ పాశ్వాన్ బీహార్‌లో మద్యం పూర్తిగా నిషేధించబడిందంటూ నితీష్ కుమార్ ప్రభుత్వం చేస్తున్న వానలను తిప్పికొట్టే ప్రయత్నంలో భాగంగా ఒక విడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఆ విడియోలో ఒక వ్యక్తి బల్లియా నుంచి దరౌలికి బహిరంగంగా మద్యం సరఫరా చేస్తానంటూ బైక్ నడుపుతూ వెళ్లుతుంటాడు. అయినా సిఎం దృష్టి ప్రధాని కుర్చీపైనే ఉంది. ఆయన దయచేసి ఇక్కడ దృష్టిసారించి ఉంటే ఇదంతా జరిగేది కాదు అని ఆరోపణలు కూడా చేశాడు. ఆ విడియోలో పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహించినట్లు కనిపిస్తుంది. వాస్తవానికి బీహార్‌లో 2016 నుంచి మద్యాన్ని నిషేధించడమే కాకుండా అతిక్రమించిన వారికి 10యేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే పెద్ద సంఖ్యలో నేరస్తులు జైళ్లల్లో శిక్ష అనుభవించడం ఎక్కువవ్వడం మరోవైపు కేసుల సంఖ్య పెండింగ్‌లో ఉండడం తదితర కారణాల రీత్యా నితీష్ కుమార్ ప్రభుత్వం ఆర్టికల్ 37 ప్రకారం మద్యపాన నిషేధ చట్టాన్ని సవరించింది. మొదటిసారి నేరానికి పాల్పడిఏత మేజిస్ట్రేట్ సమక్షంలో సుమారు రూ.2000నుంచి 5000 వరకు జరిమానా చెల్లిస్తే వదిలేస్తారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు, ఇతర పక్షాలు పెద్ద ఎత్తున నితీష్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ ఉధృతి

**జెనీవా, సెప్టెంబరు 13:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పదిలక్షల జనాభాలో 79 వేలమందికి కరోనా సోకుతోంది. అలాగే 836 మంది చనిపోతున్నారు. ప్రపంచ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 61.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.18 లక్షలమంది చనిపోయారు. మరో 41,501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.34 కోట్లకుపైగా నమోదు కాగా మరో 14.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 22.35 కోట్ల కుపైగా నమోదుకాగా వారిలో 19.09 లక్షల మంది చనిపోయారు. మరో 9047 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.78 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 38.40 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.53 కోట్లమందికి కరోనాసోకి 15.30 లక్షల మంది చనిపోయారు. మరో 8975 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.94 కోట్ల వరకూ నమోదయితే మరో 42.93 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.73 లక్షలమంది చనిపోయారు. మరో 11,988 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్ల మందికి కరోనాసోకి 13.27 లక్షల మంది చనిపోయారు. మరో 10,361 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.20 కోట్లకు పైగా నమోదు కాగా మరో 5.20 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,494 మంది చని పోయారు. రికవరీలు 1.19 కోట్లకు పైగా నమోదు కాగా మరో 4.04 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీప కల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.22 కోట్ల మందికి కరోనాసోకి 20,124 చనిపోయారు.

**61.44 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు**
**65.18 లక్షలకు చేరుకున్న మరణాలు**



# ఇద్దరు మాజీ మంత్రుల ఇళ్లల్లో డివిఎసి సోదాలు

**చెన్నై,సెప్టెంబరు 13:** తమిళనాడు విజిలెన్స్ అవినీతినిరోధకశాఖడైరెక్టరేట్‌నుంచి వచ్చిన అధికారులు ఎఐఎడిఎంకెకు చెందిన ఇద్దరు మాజీ మంత్రుల నివాసాల్లో సోదాలునిర్వహించారు. సుమారు 40 ప్రాంతాల్లో ఈదాడులుజరిగాయి. మాజీ మంత్రులు సి.విజయభాస్కర్, ఎస్‌పి వేలుమణిల ఇళ్లు, ఇతర ఆవాసాల్లో సోదాలునిర్వహించినట్లు తేలింది. వీరిద్దరిపైనా వేరువేరుగా రెండు అవినీతి కేసులునమోదయ్యాయి. మాజీ ఆరోగ్య మంత్రి సి.విజయ్‌భాస్కర్ ఇల్లుపూర్ నివాసంతోపాటు ర్హాష్టవ్యాప్తంగాను దాడులుజరిగాయి. 2020లో ఒక అత్యవసరసర్టిఫికేట్ జారీకి సంబంధించి లోపాలుచోటుచేసుకున్నాయని, వెల్స్ వైద్యకళాశాల ఆసుపత్రికి ఇచ్చిన ఈ ధృవపత్రం జారీలో అవినీతిచోటుచేసుకుందని, జాతీయ వైద్యకమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. ఏడుగురుసభ్యులున్న డివిఎసి టీమ్ ఉదయం ఆరున్నరగనుంచే సోదాలుప్రారంభించింది. ఎఫ్‌ఐఆర్‌ను కూడా రిజిష్టరుచేసారు. అయితే ఆ సమయంలో విజయభాస్కర్ ఇంట్లోలేరు. చెన్నై, సేలమ్, మధురై, థేణి, తిరువల్లూరుల్లో ఈ దాడులుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో కూడా ఇదే విధంగా ఏకకాలంలో సోదాలునిర్వహించారు. అలాగే మాజీ మున్సిపల్‌మంత్ర ఇఎస్‌పి వేలుమణి నివాసంలోకూడా దాడులుసోదాలుజరిగాయి. కోయంబత్తూరు ఇతర ప్రాంతాల్లో ఈసోదాలునిర్వహించారు. తన సన్నిహితులకు టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని, వీధిలైట్ల కొనుగోలుకుసంబంధించి ఈ తేడాలు చోటుచేసుకున్నట్లు డివిఎసికి ఫిర్యాదులు అందాయి. మున్సిపల్ మంత్రి నివాసం ఇతరప్రాంతాల్లో దాడులుసోదాలునిర్వహించడం ఇది మూడోసారి. వీధుల్లో ఏర్పాటుచేసే లెడ్‌లైట్లు, గ్రామీణప్రాంతాల్లో ఏర్పాటుకోసం 2015నుంచి 2018లో జారీచేసిన టెండర్లు ఆయన సన్నిహితులకు కట్టబెట్టారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 500 కోట్లు నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు వచ్చాయి. ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు అమ్మన్ కె అర్జునన్; విపి కందసామి, ఎకెసెల్వరాజ్; పిఆర్‌జి అరుణ్‌కుమార్,ఎస్ దామోదరన్, అమూల్ కందసామి, కెఆర్ జయరామ్ వంటి కీలకనాయకులు ప్రజాప్రతినిధులు వేలుమని నివాసంవద్దకు చేరుకుని మాజీ మంత్రికి తమ మద్దతును తెలిపారు. ఈదాడులు తనిఖీలు అన్నీ కూడా రాజకీయ కుట్రలతో చేస్తున్నవేనని మూడోసారి వేలుమణి ఇంట్లో సోదాలుజరిపారని ఆరోపించారు. డిఎంకెప్రభుత్వం విద్యుత్ బిల్లులనుపెంచడంద్వారా ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించే చర్యలుచేపడుతోందని, డివిఎసి దాడులన్నీ ఇలా ప్రజల ఆందోళనను పక్కదారిపట్టించేందుకేనని అమ్మన్ అర్జునన్ ఆరోపించారు. స్టాలిన్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు, ఎఐఎడిఎంకె కేడర్ మాజీ మంత్రి నివాసం వద్ద పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. కోయబత్తూరులోని తొమ్మిదిచోట్లతోపాటు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో డివిఎసి బృందాలు ఏకకాలంలో సోదాలు, దాడులునిర్వహించాయి.

# మూడున్నరేళ్ల బాలికపై స్కూలు బస్సులో అత్యాచారం

**భోపాల్, సెప్టెంబరు 13:** పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళుతున్న స్కూలు బస్సు డ్రైవర్ మూడున్నరేళ్ల నర్సరీ బాలికపై బస్సులోనే అత్యాచారంజరిపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర రాజధాని భోపాల్‌లోనే ఈసంఘటన చోటుచేసుకుంది. పోలీసులు బస్‌డ్రైవర్‌తోపాటు స్కూలుబస్సులో ఉన్న మహిళా అటెండెంట్‌ను కూడా అరెస్టుచేసారు. బాలిక తల్లితండ్రుల కథనం ప్రకారం బస్సులోనే ఆమె ఉన్న సమయంలోనే ఈ సంఘటనకు పాల్పడినట్లు వారు ఫిర్యాదులో వెల్లడించారు. మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. ఈసంఘటనను మాఫీచేసేందుకు స్కూలు యాజమాన్యం ప్రయత్నించిందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆధారాలున్నట్లయితే స్కూలుమేనేజ్‌మెంట్‌పైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆ బాలిక ఒక ఉన్నతస్థాయి ప్రైవేటు స్కూలులో చదువుతోందని, ప్రతిరోజూ బస్సులోనే ఇంటికి వస్తుందని, ఆసమయంలోనే ఈఘోరం జరిగిందని తల్లితండ్రులు వాపోయారు. బాలిక ఇంటికి రాగానే ఆ బాలిక దుస్తులను ఎవరో మార్చినట్లు గుర్తించారు. దీనితో ఆమె తల్లి స్కూలులోని క్లాస్ టీచర్, ప్రిన్సిపాల్‌ను వాకబుచేసింది. వారిద్దరూ కూడా బాలిక దుస్తులు మార్చలేదని చెప్పారు.

ఆ తర్వాత బాలిక తన మర్మావయవంలో నొప్పిగా ఉందని తల్లికి చెప్పింది. బస్సుడ్రైవర్ తనపై ఏదో చేసినట్లు ఆమెచెప్పింది. అంతేకాకుండా తన దుస్తులు కూడా మార్చారని వెల్లడించింది. వెనువెంటనే ఆలశ్యంచేయకుండా పోలీసులకు ఫిర్యాదులు చేసారు. తదు పరి రోజే తల్లి తండ్రులు స్కూలుకు వెళ్లి అధి కారులకు ఫిర్యాదులు చేసారు. బాలిక కూడా డ్రైవర్‌ను గుర్తిం చింది. వెంటనే అప్రమత్తం అయి బస్సు డ్రైవర్, ఆ సమ యంలో బస్సు మహిళా అటెం డెంట్‌ను కూడా అరెస్టు చేసామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. పోక్సో చట్టం కూడా డ్రైవర్‌పై నమోదు చేసినట్లు తెలిపారు.



# అంబులెన్స్‌లేక బుల్‌డోజర్‌లోనే ఆసుపత్రికి రోగి తరలింపు

**భోపాల్, సెప్టెంబరు 13:** రోడ్డుప్రమాదంలోచనిపోయిన వ్యక్తినిఆసుపత్రికి తరలించేందుకు బుల్‌డోజర్‌ను ఉపయోగించిన వైనం బయటపడింది. బిజెపి పాలిత రాష్ట్రంలో ఆరోగ్యపరంగా పూర్తిస్థాయిలోనిధులు కేటాయింపులుజరుగుతున్నప్పటికీ అవసరసమయాల్లో రోగులను తరలించేందుకు అంబులెన్సులు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని కంతి ప్రాంతంలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. అంబులెన్స్‌కోసం అర్ధగంటకుపైగా వేచి చూసామని, రోగికి రక్తం మరింత ఎక్కువ పోతుండటంతో పరిస్థితిపై ఆందోళన వ్యక్తం అయింది. రెండుటూవీలర్లు ఢీకొన్న ప్రమాదంలో గైరితలాయ్‌కి చెందిన మహేష్‌బర్మన్ అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. సకాలంలో అంబులెన్స్ రాకపోవడం వల్ల నిర్మాణరంగంలో పనిచేస్తున్న ఒక బుల్‌డోజర్‌ను తీసుకుని వచ్చి విశ్వకర్మ అనే యువకుడు ఆ బాధితుడిని ఆసుపత్రికి తరలించాడు. తన షాపుబయటనే ఈ ప్రమాదంచోటుచేసుకోవడంతో వెంటనే స్పందించాడు,. ప్రమాదంలో బర్మన్‌కాలికి తీవ్ర గాయం అయింది. ప్రాథమిక చికిత్స అనంతరం ఆతడిని జిల్లా ఆసుపత్రికి పంపించారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు పదేపదే చోటుచేసుకుంటున్నాయి. లాగుడు బండ్లపైనా, సైకిళ్లపైనా, మరికొందరిని భుజాలపైనా ఆసుపత్రులకు తీసుకెళ్లేసంఘటనలు రాష్ట్రంలో నిత్యం దర్శనమిస్తున్నాయి. లాగుడు బండిపై గర్భిణీ అయిన తన భార్యను ఆసుపత్రికి తరలిస్తున్న వైనంపై రాష్ట్రప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ అంబులెన్స్‌సేవలకు 108 డయల్‌చేయమని చెప్పారని, తన భార్యకు నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ రెండుగంటలయినా రాకపోవడంతో లాగుడుబండిపై తీసుకెళ్లానని చెప్పాడు. ఆరోగ్యకేంద్రానికి వెళితే అక్కడ నర్సు, వైద్యుడు ఇద్దరూ లేరన్నారు. ఆ తర్వాత తనభార్యను ప్రభుత్వ అంబులెన్స్‌లో హట్టాకు తరలించామని, అక్కడకూడా సరైన వసతులు లేకపోవడంతో దామోహ్‌జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లానని చెప్పాడు. ముఖ్యమంత్రి స్వయంగా ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ 2052 అంబులెన్స్‌లున్నాయని ప్రకటించారు. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు వాహనాలు 75 నుంచి 167కి పెంచామని, బేసిక్ సపోర్టు వాహనాలు అలేదా అంబులెన్స్‌లను 531నుంచి 835కి పెంచామని కూడా చెప్పారు. అయితే సకాలంలో అంబులెన్సులు ఇప్పటికీ అందడంలేదు. డయల్108 అంబులెన్స్ సర్వీస్‌కోసమే ప్రభుత్వం 220 కోటులన ఏటా ఖర్చుచేస్తోందని, అయినా కూడా రోజుకు ప్రతిజిల్లాలో కనీసం 53 కేసులను కూడా చూడలేకపోతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాలీనా ప్రైవేటు అంబులెన్స్‌లకోసమే రోగులు సుమారు పదిలక్షలు ఖర్చుచేయాల్సి వస్తోందని వాజ్‌పేయి సుపరిపాలన సంస్థ సర్వేలో తేలింది.



# అటార్నీ జనరల్‌గా మరోసారి ముకుల్ రోహత్గి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మరోఆసరి అటార్నీ జనరల్ (ఎజి)గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఎజి కెకె వేణుగోపాల్ రిటైర్మెంట్ తర్వాత రోహత్గి ఈ బాధ్యతలను చేపట్టవచ్చు. గతంలో ఎజిగా పనిచేసిన రోహత్గి 2017లో ఈ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో 15వ అటార్నీ జనరల్‌గా కెకె వేణుగోపాల్‌ను నాడు ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత ఎజి వేణుగోపాల్ పదవీ కాలాన్ని పొడిగించారు. అది కూడా ఈ యేడాది సెప్టెంబరు 30తో ముగియనుంది. ఆయన ఈ పదవిలో దాదాపు 5 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. 2020లోనే వేణుగోపాల్ మూడేళ్ల పదవీకాలం ముగిసింది. అప్పటికే ఆయన వయస్సు దాదాపు 89యేళ్లు. తన వయస్సును దృష్టిలో పెట్టుకొని విశ్రాంతిని ఇవ్వాలని అప్పట్లో వేణుగోపాల్ కేంద్రాన్ని కోరారు. కానీ, కేంద్రం ఆయన్ను మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగమని అభ్యర్థించడంతో ఆయన కొనసాగారు. ముకుల్ రోహత్గి పదవీకాలం అక్టోబరు 1 నుంచి మొదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నా శాఖలో దొంగలున్నారు, వారికి నేనే సర్దార్

## *బీహార్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు*

**పాట్నా, సెప్టెంబరు 13:** బీహార్ మంత్రి, ఆర్జేడీ నేత సుధాకరసింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తన శాఖలో ఎంతో మంది దొంగలున్నారని, వారికి తానే సర్దార్ అంటూ ఆయన మాట్లాడిన తీరు ఆ రాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది. అక్కడితో ఆగకుండా తనపైన కూడా సర్దార్లు ఉన్నారంటూ జెడియు, ఆర్జేడి అగ్రనేతలను వివాదంలోకి లాగారు. నా వ్యవసాయ శాఖలో చోరికి పాల్పడని విభాగం ఒక్కటీ లేదు. ఆ శాఖ నా నేతృత్వంలోనే నడుస్తోంది.

కాబట్టి వారందరికి నేను సర్దార్‌ను. నాపైన ఎంతో మంది సర్దార్లున్నారు. ప్రభుత్వం మారింది. పనిచేసే తీరు మాత్రం అదే. అంతా గతంలో వలె ఉంది అంటూ నితీష్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శనాత్మకంగా స్పందించారు. బీహార్ విత్తన సంఘంలో జరుగుతోన్న అవినీతిని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 4355, మృతులు 6

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,02,363

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4355కేసులు నమోదయ్యాయి.6 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,02,363కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,30,417మంది కోలుకోగా 43,761మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,185కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,11,246కి చేరగా,79,57,095మంది వరకు కోలుకున్నారు.1,48,289మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,72,995కి చేరింది.అందులో 66,90,884మంది కోలుకున్నారు.70,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,874కి చేరింది.అందులో 40,14,665మంది కోలుకున్నారు.40,264మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,74,093కి చేరింది.అందులో 35,31,216మంది కోలుకున్నారు.38,038మంది మరణించారు.

# బెంగాల్‌లో బిజెపి నబానా చలో మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు

**కోల్‌కతా, సెప్టెంబరు 13:** పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందంటూ ప్రతిపక్ష బిజెపి చేపట్టినే నబానా చలో మార్చ్ ఉద్రిక్తంగా మారింది. సచివాలయాన్ని ముట్టడించేందుకు బిజెపి నేతలు, కార్యకర్తలు చేపట్టిన మెగా ర్యాలీని బెంగాల్ పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకొంటున్నారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి సహా పలువురు బిజెపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిఎంసి పాలనలో అవినీతి జరుగుతోందని ఆరోపిస్తూ బిజెపి నేడు మెగా నబానా చలో ర్యాలీకి పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది బిజెపి కార్యకర్తలు రైళ్లు, బస్సుల్లో రాజధాని కోల్‌కతాకు బయల్దేరారు. అయితే రాష్ట్రంలో గతంలో జరిగిన ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని ఈ ర్యాలీకి పోలీసులు అనుమతివ్వలేదు. అయినప్పటికీ బిజెపి ర్యాలీపై ముందుకెళ్లడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఇతర జిల్లాల నుంచి కార్యకర్తలు కోల్‌కతాకు రాకుండా రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్ వద్ద భారీ బందోబస్తు ఉంది. హావుడా వంటి ప్రాంతాల్లో జల ఫిరంగులను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు చోట్ల పోలీసులు, బిజెపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా పలువురు నేతలను అరెస్టు చేశారు. కోల్‌కతా ర్యాలీలో పాల్గొనేందుకు వెళుతోన్న ప్రతిపక్ష నేత సువేందు అధికారి, మరో నేత లాకెట్ ఛటర్జీని మార్గమధ్యంలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ కొందరు ఆందోళనకారులు సచివాలంయ దిశగా మార్చ్ చేపట్టారు. దీంతో పోలీసులు జల ఫిరంగులు, భాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా దీదీ ప్రభుత్వంపై సువేందు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ప్రజల మద్దతు లేదని, అయినప్పటికీ ఆమె ఉత్తరకొరియా నియంత కిమ్‌లా పాలన చేస్తున్నారని విరుచుకుపడ్డారు.



**ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉత్తరికొరియా నియంత కిమ్‌లా వ్యవహరిస్తున్నారు : సువేందు అధికారి**

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఎస్పీ

## రవాణా, విక్రయ అనుమతులు పొందిన జెపివిఎల్ సంస్థ

## విక్రయాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే కేసులు నమోదు

**ప్రభాతవార్త-ఏలూరు:** అనుమతులు లేకుండా జిల్లాలో ఇసుకను అక్రమ రవాణా చేసినా, అనుమతులు వున్నాయని అక్రమ విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ హెచ్చరించారు.



రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు జరిపేందుకు మెస్సర్స్ జయప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ (జెపివిఎల్) సంస్థ టెండర్ల ద్వారా అధికారికంగా అనుమతి పొందిందన్నారు. అందువల్ల జెపివిఎల్ అనుమతించిన వ్యక్తులకు మాత్రమే రాష్ట్రంలో ఇసుక విక్రయాలను నిర్వహించే అనుమతి కలిగి వుంటారన్నారు. ఇతరులు ఎవరైనా ఇసుక విక్రయాలకు తాము సబ్ కాంట్రాక్టర్లు అని చెప్పినా ఇతర పేర్లతో ఎటువంటి ఇసుక అక్రమ రవాణా లావాదేవీలు జరిపినా అటువంటి వ్యక్తులు, సంస్థలపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కొందరు వ్యక్తులు సబ్ కాంట్రాక్ట్స్ తీసుకున్నామని, జిల్లాల వారీగా విక్రయాలను నిర్వహిస్తున్నారని వస్తున్న వార్తలను ఇప్పటికే జెపివిఎల్ సంస్థ ఖండించిందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ తరహా ప్రచారాలకు ఎవరైనా పాల్పడినా చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడానికి ఏపి ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వ్యవస్థను నెలకొల్పిందన్నారు.

ఈ ఎస్ఇబి శాఖకు కేటాయించిన అధికారులు జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేయడంతో పాటు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి ఎస్ఇబి అధికారులు టోల్‌ఫ్రీ నెంబర్ 14500ను ఏర్పాటు చేశారన్నారు. అందువల్ల ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పైన తెల్పిన టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలు కూడా గోప్యంగా వుంచడం జరుగుతుందని ఎస్పీ శర్మ చెప్పారు.

# బిజెపితో దేశ సమగ్రతకు ముప్పు

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసులు**

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**

అధికార దాహంతో ప్రజల మధ్య కులం, మతం చిచ్చు రేపుతున్న బిజెపి పాలన దేశసమగ్రతకే తీవ్ర ముప్పుఅని, ప్రతి ఒక్కరూ ఇలాంటి పాలనను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన అనంతపురం జిల్లాలో పర్యటించారు. ముందుగా జిల్లా అతిపెద్దదైన శింగనమల చెరువును పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడారు. అనంతరం అనంతపురంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వ విధానాలు,ప్రజలపై భారాలు, ఉద్యోగ ఉపాధి సమస్యలు అన్న అంశంపై ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యంలో బిజెపి వహించిన పాత్ర మొదలు మోది పరిపాలన చేపట్టిన నాటి నుంచి దేశ: ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ఎగ్జిబిషన్‌లో తెలియజేస్తూ ఫోటోలను ప్రదర్శించారు. అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజా సంక్షోభం నెలకొందన్నారు. కార్పోరేట్‌సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. అదానీ, అంబానీల రక్షణే దేశ రక్షణగా భావిస్తూ పరిపాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారమే పరమావధిగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య చీలికలు,మత ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. మానవాభివృద్ధిలో భారతదేశం 132వ స్థానంలో నిలవడం బిజెపి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

## మీడియా ముందు హాజరుపరిచిన ఎఎస్పీ హిమవతి



**నెల్లూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్దానిక పొదలకూరు రోడ్డు ఆఫీసర్స్ కాలనీలో ఆదివారం జరిగిన జంట హత్యల కేసుకు సంబందించిన ముద్దాయి ఎస్‌కె రఫీని మంగళవారం పోలీసులు అరెస్టు చేసి మీడియాముందు హాజరుపరిచారు. ఏఎస్పీ హిమవతి సంఘటనకు సంబందించిన వివరాలను వెల్లడించారు. కొత్తూరు, చవటమిట్టపాళెంకు చెందిన ఎస్.కె.రఫీ (36) ఆటోనడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. హత్య జరిగిన ముందు రోజు మద్యం దుకాణం వద్ద అదే ప్రాంతానికి చెందిన రమణారెడ్డి, శ్రీకాంత్‌లతో రఫీ గొడవపడడం జరిగిందని, మరుసటి రోజు ఆదివారం మద్యం సేవిస్తూండగా తిరిగి గొడవ జరగడంతో మద్యం మత్తులో ఉన్న రఫీ మృతులు రమణారెడ్డి, శ్రీకాంతులను కత్తితో పొడిచి హత్య చేసి పరారవడం జరిగిందన్నారు. సంఘటనకు సంబందించి సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ విజయారావు ఆదేశాలమేరకు నగర డిఎస్పీ సుభాన్ సంఘటనా స్దలాన్ని పరిశీలించారని, ఆయన ఆదేశాలతో 5వ పట్టణ సిఐ నరశింహారావు ప్రత్యేక బృందాలతో గాలించి నిందితుడు రఫీని పట్టుకోవడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే నిందితుణ్ని అరెస్ట్ చేశామన్నారు.

ఈకేసును చేధించడంలో 5నగర సిఐ నరశింహారావు, సిబ్బంది సుబ్బారావు, విజయమోహన్, శ్రీనివాసులు తదితరులను ఎఎస్పీ హిమవతి ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని వాణిజ్య, వ్యాపార సముదాయాలలో ప్రజలు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల నేరాలు తగ్గే అవకాశముందని చెప్పారు. ఎలాంటి నేరాలు జరిగినా వెంటనే నేరస్తులను పట్టుకొవచ్చని తెలిపారు.




# తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు సన్నద్ధం కావాలి

## ఉమ్మడి కృష్ణాజిల్లా టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో నేతలు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ, ప్రజావ్యతిరేక విధానాలతో నియంతృవ్వ పోకడలతోవున్న నేటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రతి కార్యకర్త కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవటమే లక్ష్యంగా సన్నద్ధం కావాలని ఆపార్టీ నాయకులు పిలుపునిచ్చారు. విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అధ్యక్షతన మంగళవారం ఎన్ఏసి కళ్యాణమండపంలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా విస్తృతస్థాయి సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని ప్రసంగించారు. ప్రజలు ఎన్నో విధాలుగా విసిగిపోయారని, రాష్ట్ర పరిస్థితి కూడా వ్యవస్థాపరంగా ఆందోళన కలిగిస్తుందని, ఇందుకు ప్రతి కార్యకర్త, పార్టీ శ్రేణులు అన్ని విధాలుగా టిడిపిని అధికారంలోకి తెచ్చుకునేదిశగా ఉద్యమించాలని అన్నారు. సభాధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ 16 నియోజకవర్గాల నుండి తరలివచ్చిన కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే ఇది మరింతై అసాంఘిక శక్తులు, క్రిమినల్స్, అరాచకవాదులపై ఎదురు తిరిగేందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు పాటించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ఈజిల్లాలోని మున్సిపల్ కేంద్రాలకు పార్టీ నాయకులు వస్తారని, అక్కడి కార్యకర్తలను కలుసుకుని వారందరిని సమాయత్తం చేస్తారని అన్నారు. సంఘటితంగా ముందుకు సాగాలని, ఏకత్వంగా ఉద్యమించాలని, పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎంపిలు కూడా పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా నేటి నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైల్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 14న బుధవారం నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేర నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 3-10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15 గురువారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్ నుంచి నాగర్ సోల్‌కు ఈ నెల 14న బుధవారం బయల్దేరే నెంబర్ 07089 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 7:00 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 9:25 గంటలకు నాగర్‌సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్ సోల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న గంటలకు నాగర్‌సోల్ నుంచి బయల్దేరి శుక్రవారం హైదరాబాద్ చేరుకుటుంది.



# నిరుపేద బాలికలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** నిరుపేదలను ఆదుకుంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ/శ్రీమతి లిల్లీ ఫిలిప్ మెమోరియల్ ప్రతినిధులు వితరణతో 100 మంది నిరుపేద బాలికలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ఏర్పాటుచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో చిల్లకల్లులో ఈబృహత్ సేవా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విజయవాడ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోసు అధికారి హరిప్రసాదశర్మ, నందిగామ ఇన్‌స్పెక్టర్ సూర్యప్రకాష్‌ల ఆదేశాలతో చిల్లకల్లు పోస్టుమాష్టర్ పెద్ది రమ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 17వ తేదీన ప్రధాని నరేంద్రమోడి పుట్టిన రోజు సందర్భంగా ఏపి సర్కిల్‌లో లక్ష అకౌంట్లు ఓపెన్ చేసే కార్యక్రమంలో భాగంగా ఈప్రాంతంలోని బాలలకు తోడ్పాటు నందించాలని కోరటంతోనే వంద మంది బాలలకు బ్యాంక్ ఖాతాలను జైపాల్ ఏర్పాటుచేయటం అభినందనీయమంటూ పోష్టల్‌శాఖ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. వందమంది బాలికలకు ఒక్కొక్కరికి రూ. 250 వంతున ప్రతి సంవత్సరం అవి మెచ్యూరిటీ అయ్యే వరకు తానే డబ్బు సాయం చేస్తానని జైపాల్ ప్రకటించారు. కార్యక్రమంలో పోష్టల్ సిబ్బంది సరిత, విజయ్ సత్యనారాయణ, జమీర్, పదేండ్లలోపు బాలికల తలిదండ్రులు, లిల్లీ ఫిలిప్ మెమోరియల్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# మూడు రాజధానుల బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి

## - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** ఉపాధ్యాయ భవనంలో అభివృద్ది వికేంద్రీకరణ సాధన సమితి ఆధ్వర్య ంలో మంగళవారం అభివృద్ధి




వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు నేతలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, నిపుణులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం జరగబోయే శాసనసభ సమావేశంలో మూడురాజధానుల బిల్లును ప్రవేవ పెట్టాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అమరావతి రైతుల పేరుతోసాగుతున్న పాదయాత్ర చంద్రబాబు డైరెక్షన్‌లోనే జరుగుతోందని దీనికి బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, జనసేన పార్టీలు బలపరచడం వెనుకబడిన ప్రాంతాల అభివృద్దిని అడ్డుకోవడంతో పాటు ఈ చర్య ఆత్మహత్య సదృష్యముగానే భావించవలసి వస్తుందని మేధావులు ఉద్ఘాటించారు. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజాస్వామ్య హక్కు అని, అమరావతి పోరాటం కేవలం 19 గ్రామాలకు పరిమితమైనదేనని, నవ్యాంధ్రప్రదేశ్‌లోగల లక్ష గ్రామాలను 19 గ్రామాలు ఆదేశించడం ఏరకం ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఈ కుట్రలను వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు ఏ మాత్రం ఉపేక్షించకూడదని ఈ నకిలీ పోరాటానికి మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలను వాటి నాయకులను ఈ ప్రాంత వాసులు బహిష్కరించాలని కోరారు. ఇదే సందర్భంలో జగన్‌ప్రభుత్వం చేప్పినట్లుగా మూడు రాజధానుల బిల్లును సమగ్రంగా ప్రవేశ పెట్టి ఆమోదించకపోతే వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా అమరావతి రాజధానికి మాత్రమే మద్దతిచ్చినట్లుగా భావించాలవలసి వస్తుందని అదే జరిగితే ఈ ప్రభుత్వం కూడా వెనుకబడిన ప్రాంత ప్రజలు నమ్మరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమన్న (న్యాయవాది, అనంతపురం), ఎపి స్టేట్ 4వ తరగతి ఎంప్లాయిస్ సంఘం నాయకులు హెచ్.రామాంజినప్ప, బహుజన రాష్ట్ర నాయకులు పోతులయ్య, ఎపి హైకోర్టు అడ్వకేట్ భాగ్యలక్ష్మి, మైనార్టీ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాంబాషా, సమాచార హక్కు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆర్‌పిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు చాకలి శ్రీరాములు, నాగప్ప, భూమిపుత్ర ధినపత్రిక సిఇఓ శ్రీహరి, సీనియర్ జర్నలిస్టు రాజు, విశాలాంధ్ర మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఏఓ కలెక్టర్ ఆఫీసు గోవిందరాజులు, ఎంపిడిఓ నాగరాజు, ఎపి మెడికల్ అండ్ హెల్త్ అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కోదండరామిరెడ్డి, రాయలసీమ వియోచన సమితి నాయకులు రాజ, వేమన అధ్యయన కేంద్రం అధ్యక్షులు, రచయిత అప్పిరెడ్డి హరినాథరెడ్డి, రిటైర్డ్ టీచర్ కెఎండి జక్రయాబేగ్, ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రజకసంఘం చైర్మన్ మీసాల రంగన్న, బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్ధనారాయణ, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూర్ మహ్మద్, వినియోగ దారుల ఫోరం అధ్యక్షులు నబిరసూల్, యువజన సంఘం నాయకులు కె.శ్రీనివాసులు, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, దళిత సంఘం నాయకులు రాజగోపాల్, సచివాలయ కార్యదర్శిలు అసోషియేషన్ మురళీ, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నాయకులు టి.మహమ్మద్ అలీ, సోషియల్ ఫర్ సోషియల్ జస్టిస్ సహ కార్యదర్శి ఎం.కిష్టప్ప, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, రైతు సంఘం ఆదినారాయణచౌదరి, రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణరెడ్డితోపాటు అభివృద్ధి వికేంద్రీకరణ కార్యదర్శి సి.హనుమన్న, రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇసుక బంగారం కన్నా ప్రియంగా ఉంది : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఇసుక విధానం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేదిగా ఉందని భారతీయ జనతపార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.ఏపీలో ఇసుక కంటే బంగారమే తెలికగా,అందుబాటు ధరకు లభిస్తుందన్నారు.ఏపీలో అవినీతి,వారసత్వ పార్టీలకు వ్యతిరేకంగా ఈ నెల18వ తేదిన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఇందుకు ఒక ప్రచార రథం సిద్ధం చేస్తున్నామన్నారు.విజయవాడలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మంగళవారం మీడియా సమావేశంలో సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం, సీ ఎం జగన్ ప్రభుత్వం అస్తవ్యస్థ విధానాలను అమలు చేసాయన్నారు.గత ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం పేరుతో ఇసుకను దోచుకుందన్నారు.చంద్రబాబు హయంలో రెండు యూనిట్ల ఇసుక రూ.5వేలకు లభిసుంతంత ఇప్పుడు ఏకంగా రూ.13వేలు ఉంటోందన్నారు.భవన నిర్మాణలపై ఆధారపడ్డ కార్మికులు ఈ పరిస్దితి కారణంగా గృహనిర్మాణాలు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత ప్రభుత్వంలో కేటాయించిన టీడ్కో ఇళ్ళకు ఇప్పటి వరకు ఎందుకు లబ్దిదారులకు కేటాయించలేదని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్దలాల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సిన ఇళ్ళను ఎందుకు నిర్మించడం లేదన్నారు.ఇళ్ళ నిరా ్మణం కోసం కేంద్రం తన వాటా నిధులను ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను ఇవ్వడం లేదన్నారు.ఏపీలో అధికారంలో కుటుంబ పార్టీలుంటే జరిగేది రూల్‌కాదని,ట్రెండింగని ఏద్దేవా చేసారు.రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి పథకాల గేట్లకు కనీసం గ్రీజు పెట్టలేని స్దితిలో ఉందన్నారు.పోలవరం ప్రాజెక్ట్ కోసం రూ.55వేల కోట్లు ఇస్తే, ఆ డబ్బు మొత్తం తినేయొచ్చయనే ఆశ ఇక్కడి నేతల్లో స్పష్టంగా కన్పిస్తోందన్నారు.



# బర్డ్‌లో గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు

**తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో మంగళవారం నుంచి ఉచితంగా గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు ప్రారంభమయ్యాయి. బెంగుళూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి, బర్డ్ ఆస్పత్రి ప్లాస్టిక్ సర్జరీ డాక్టర్ ఝూన్సీ ఆధ్వర్యంలో ఐదుమందికి విజయవంతంగా శస్త్రచికత్సలు నిర్వహించారు. మూడునెలల వయ సు దాటిన చిన్నారుల నుంచి ఏ వయసు వారికైనా గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. దేశంలోని ఏ ప్రాంతం వారికైనా ఉచితంగా ఈ శస్త్రచికిత్సలు చేస్తారు. రవాణా ఛార్జీలు కూడా అందిస్తారు. గ్రహణమొర్రి బాధితులకు జన్యుపరమైన సమస్యల వల్ల ఇతర వ్యాధులు వచ్చే అవకాశం వుంది. శస్త్రచికిత్సల సమయంలో జరిపే పరీక్షల్లో ఇలాంటి వ్యాధులు గుర్తిస్తే వాటికి కూడా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారు. త్వరలో చెవుడు, మూగవారికి కూడా ప్రత్యేకంగా ఆపరేషన్లు నిర్వహించడానికి బర్డ్‌లో ఏర్పాట్లుచేస్తున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి మద్యాహ్నం 12గంటల వరకు 7337318107 నంబర్‌కు ఫోన్‌చేసి ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలి. ఆరోగ్యశ్రీకార్డుతో అవసరం లేకుండా పేద ధనిక తేడా లేకుండా అవసరమైన వారందరికీ ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2022లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో

# నారాయణ ఆల్‌టైమ్ రికార్డు



శిశిర్ | లక్ష్మీసాయిలోహిత్‌రెడ్డి | సాయిసిద్ధార్థ్ | ధీరజ్ కె | జ్ఞానమహేశ్ | దివ్యాన్ష్ మాలు | నందన్‌మంజునాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ)-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో దేశంలోనే మరి ఏ ఇతర విద్యాసంస్థకు సాధ్యంకాని రీతిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను నారాయణ విద్యార్థి శిశిర్ కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిం డియా ఫస్ట్ ర్యాంక్ లాంటి అరుదైన రికార్డును నారాయణ రెండోసారి సాధించటం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 2, 4, 8, 10, 11, 12 వంటి టాప్-12 ర్యాంకుల్లో రికార్డు స్థాయిలో 7 టాప్ ర్యాంకులతో 60 శాతం ర్యాంకులు సాధించినట్టు చెప్పారు. అలాగే 100లోపు 17, 26, 33, 40, 43, 44, 58, 59, 61, 74, 77, 79, 81, 82, 86 వంటి ర్యాంకులతో మొత్తం 22 ర్యాంకులు సాధించి తమ ఏకఛత్రాదిపత్యాన్ని మరోసారి కొనసాగించామన్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 10లోపు 19 ర్యాంకులు, 100లోపు 81 ర్యాంకులను కైవం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటి రారని ఆలిండియా ఓపెన్ కేటగిరీలో శిశిర్ మొదటి ర్యాంక్‌ను, లక్ష్మిసాయి లోహిత్ రెడ్డి 2వ ర్యాంక్‌ను, సాయి సిద్దార్థ 4వ ర్యాంక్‌ను, ధీరజ్ కే 8వ ర్యాంక్‌ను, జ్ఞానమహేష్ 10వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు.

**ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్న విద్యార్థి శిశిర్**

**టాప్-10లో 1, 2, 4, 8, 10 ర్యాంకులు సొంతం**

దేశవ్యాప్తంగా 165000 మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూ పొందించిన ప్రణాళిక, వారాం తపు టాపిక్ వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాతవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు.

మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరెక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.

# సచివాలయ సిబ్బంది, వాలెంటీర్ల పనితీరుపై ఎమ్మెల్యే అనంత అసంతృప్తి

– పనితీరు మార్చుకోవాలని సిబ్బందికి అనంత సూచన

– రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్ వేయాలని స్థానికుల వినతి

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఓ వైపు సంక్షేమం వివరిస్తూ.. మరోవైపు సమస్యలను ఆలకిస్తూ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. మంగళవారం నగరంలని 2, 3 డివిజన్ల పరిధిలో కార్పోరేటర్లు నాగమణి, కుమారమ్మతో ప్రతి ఇంటికీ వెళ్లారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి వల్ల ప్రతి ఇంటికీ కలిగిన లబ్ధిని వివరిస్తూ ప్రత్యేక బ్రౌచర్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి పైప్‌లైన్ వేయించాలంటూ ఎమ్మెల్యే అనంతను కోరారు. దీంతో ఆయా సమస్యలను



పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు మంజూరయ్యాయని, ఆ నిధులతో పనులు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రధానంగా డ్రైనేజీ, రోడ్లకు సంబంధించి ఎస్టిమేట్లు తయారు చేయాలన్నారు. ఆయా డివిజన్లలో కొందరికి అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోవడాన్ని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాస్త మనసు పెట్టి పనిచేస్తే సాంకేతిక సమస్యలు తొలగి.. ఆయా కుటుంబాలకు పథకాలను అందించే అవకాశం ఉన్నా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు నివసించే ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని, సాధ్యమైనంత వరకు వారికి మంచి చేయడానికి ప్రయత్నించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలతో నిరుపేదలు సైతం ఉన్నత విద్యనభ్యసించేలాచర్యలు తీసుకున్నామని తెలిపారు. సచివాలయ వ్యవస్థతో ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అలాంటి సమయంలో కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది కూడా మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ఎలా చేరవేయాలో ఆలోచించాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని అధిగమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వాలెంటీర్లు పనిచేయాలన్నారు. తమ పరిధిలోని ప్రతి ఇంటికీ సంబంధించిన సమాచారం సచివాలయాల్లో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలని తెలియజేశారు. పలు ప్రాంతాల్లో వాలెంటీర్లు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిశాక ప్రత్యేకంగా సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లకు క్లాస్ తీసుకున్నారు. పద్ధతి మార్చుకుని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు క్రిష్ణమూర్తి, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# దివ్యాంగులకు సేవచేస్తే ఆ దేవునికి చేసినట్లే

- కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** దివ్యాంగులకు సేవచేస్తే ఆ దేవునికి సేవ చేసినట్లేనని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖ సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల అవసరాలను తీర్చేలా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలిమ్‌కో తయారు చేసిన ప్రత్యేక పరికరాలను జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని లబ్ధిదారులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, దర్శి, గిద్దలూరు, కొండపి, యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురంలలో నిర్వహించిన గుర్తింపు శిబిరాలలో నమోదు చేసుకున్న 1583 మంది దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసే క్రమంలో తొలుత ఒంగోలులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. బ్యాటరీ ట్రై సైకిళ్లు తప్ప మిగతా మామూలు ట్రై సైకిళ్లు, ఇతర పరికరాలను దివ్యాంగులకు వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కో బ్యాటరీ ట్రై సైకిల్ విలువ సుమారు రూ.42వేలు అని, అందించే మొత్తం బ్యాటరీ ట్రై సైకిళ్ల విలువ రూ.1.15 కోటు అని వివరించారు. ఇందులో లబ్ధిదారుల వాటాగా రూ.25లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి స్థానిక ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి చెల్లించాలని, మిగతా నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించి అలిమ్‌కో సంస్థ నుంచి వీటిని లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఏ విధమైన వైకల్యం ఉన్న కేంద్రం అండగా ఉంటుందన్నారు. కేవలం ఈపరికరాలు సరఫరా చేయడమే కాకుండా మాటలు రాని పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స కూడా చేయిస్తున్నామని చెప్పారు. ఈ.క్యూ.వైకల్యంతో బాధపడుతున్న వారికి ఉపయోగకరంగా ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్ధన మేరకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికైనా కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన చెప్పారు. గతంలో తానుసామాజిక కార్యకర్తగా పనిచేశారని, ఈ దృష్ట్యా దివ్యాంగులకు వృద్ధులకు ఏ విధమైన సహాయం అందించడానికైనా ప్రభుత్వం తరుపున ఎల్లవేళలా ముందుంటానన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కూడా కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్రం చేస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఒంగోలులో రూ.26.64 లక్షల విలువ చేసే 72 బ్యాటరీ ట్రై సైకిళ్లు, రూ.3లక్షలు విలువ చేసే 27 ట్రై సైకిళ్లు, రూ.2లక్షలు విలువ చేసే వీల్ చైర్లు, రూ.5.80 లక్షలు విలువ చేసే ఇతర సహాయ పరికరాలను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 206 బ్యాటరీ ట్రై సైకిళ్లకు లబ్దిదారుల వాటా కింద ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి అందజేశానని, మిగతా బ్యాటరీ ట్రై సైకిళ్లకు కూడా త్వరలోనే ఇలాగే చెల్లిస్తానని ప్రకటించారు. తమ జిల్లాలోని అవసరాల మేరకు కేంద్ర ప్రభుత్వం మరింత సహాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులను కూడా త్వరగా మంజూరు చేయాలని అభ్యర్థించారు. కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ 2020-21 సర్వే ప్రకారం ప్రస్తుతం ఈ ఉపకరణాలు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలపై గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సర్వే నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదిస్తామన్నారు. వాస్తవ అవసరాలను గుర్తించి అలిమ్‌కో నుంచి లబ్దిదారులకు పరికరాలు అందించాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అండగా ఉంటునానయని అన్నారు. వీరికి సాంఘిక భద్రత కల్పించడంతో పాటు నాలుగు శాతం రిజర్వేషన్లు వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, పోతుల సునీత, మధ్య విమోచన చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలు కార్పోరేషన్‌ల చైర్‌పర్సన్‌లు, డైరక్టర్లు, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు, అలిమ్‌కో సంస్థ ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖను పాలనా రాజధానిగా చేసి తీరుతాం

విద్వేషాలు సృష్టించేందుకు దండయాత్ర - శాంతియుతంగా నిరసన తెలియజేయండి

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** న్యాయపరమైన చిక్కులు తొలగిన వెంటనే విశాఖను పరిపాలన రాజధానిగా చేసి తీరుతామని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం అనకాపల్లి జిల్లాలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా సచివాలయాలు ఏర్పాటు జిల్లాల విభజన తదితర అనేక చారిత్రక నిర్ణయాలు జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారని ఆయన వివరించారు. దీంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మూడు రాజధానులపై వాస్తవాలను అవాస్తవాలుగా చూపించేందుకు చంద్రబాబునాయుడు ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి చెందకుండా వుండేందుకు చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను ప్రజల అందరికీ తెలియజేసే బాధ్యత కార్యకర్తలపై ఉందని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం పైకి దండయాత్రగా వస్తున్న వారికి శాంతియుతంగా నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. అభివృద్ధి కాంక్షించే ఈ ప్రాంత ప్రజలు చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను సహించబోమని ఆయన అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కాని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందజేస్తూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98.5 శాతం అమలు చేసినట్టు వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ఇస్తే సంక్షేమ పథకాలను తూట్లు పొడుస్తాడని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో వైఎస్సార్‌సీ మద్దతు ఇచ్చిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ గెలిపించాలని ఆయన కోరారు. త్వరలోనే తాను కూడా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటానని సుబ్బారెడ్డి తెలియజేశారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ని ఎంపిక చేశామని, ఆయన్ని గెలిపించే బాధ్యతను కార్యకర్తలు, నాయకులు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానిగా అయితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతానికి మేలు జరగకూడదన్న దురుద్దేశంతో చంద్రబాబునాయుడు దండయాత్ర సాగిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంపై మమకారం ఉన్న వారు విజ్ఞులు దీన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర పేరుతో ఈ ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొడతారన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం.. ఈ యాత్రకు అనుమతి ఇవ్వలేదని ఆయన వివరించారు. యాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగినా, దానికి చంద్రబాబు నాయుడే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కట్టుబడి వున్నారని అమర్‌నాథ్ స్పష్టంచేశారు. పాదయాత్ర పేరుతో చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా సుధాకర్‌ను జగన్మోహన్‌రెడ్డి బలపరచారని, ఆయన్ని అఖండ మేజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియలో కార్యకర్తలు, నాయకులు కీలకపాత్ర పోషించాలని కోరారు. ఇందుకోసం ఈ నెలాఖరులోగా గ్రామ కమిటీల నియామక ప్రక్రియ కూడా పూర్తిచేస్తామని ఆయన తెలియజేశారు.

మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతుగా తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు కన్నబాబురాజు, గొల్ల బాబూరావు, ఉమాశంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులకు పరిహారంఅందలేదు

- పోడు భూముల సమస్యలు అలాగే ఉన్నాయి
- సభను మూడు రోజులకే పరిమితం చేశారు: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆరు నెలల తర్వాత సమా వేశాలు జరుగుతున్నాయని కనీసం 20రోజులు కేవ లం 3రోజులకే పరిమి తం చేశారని సిఎల్పీ నేత మల్లు బట్టివిక్రమార్క అన్నారు. ఈ మేరకు మంగళ వారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. గోదావరి వరదల్లో నష్టపోయిన వారికి ఇంకా పరి హారం అంద లేదని పోడు భూ ములకు సం బంధించి సమస్యలు అ లాగే ఉన్నాయ న్నారు. అలా గే తొలగించిన 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసు కోవాలని 317 జీవో కార ణంగా ఉద్యోగ ఉపాధ్యాయాలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అవి పరిష్కరించాలన్నారు. అలాగే ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌లో సమస్యలు చాలా ఉన్నాయని విఆర్ఏల సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు. పోడు భూములతోపాటు ధరణి సమస్యలు కూడా పరిష్కరించాలి.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.. మాట్లాడుతూ శాసన సభ సమావేశాల్లో జీరో అవర్‌లేదు. విఆర్ఏల హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయింది. ముఖ్యమంత్రి దృష్టిలో విఆర్‌వో వ్యవస్థ ఉందా అని అనుమానం కలుగు తుంది. విఆర్‌వోలను ఇతర శాఖలకు బదలీ చేయడం అన్యాయం. నామ మత్రంగా సమావేశాలు నిర్వహించడ కాదు శాసన సభ సమావేశాలను పొడిగించాలి అన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు .. మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి ఎందుకు పారిపోతున్నారో చెప్పాలన్నారు. . ప్రతి రోజు వివిధ రంగాల వారు వారి సమ్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తు న్నారని ప్రభుత్వం జవాబు దారితనంగా ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజాసమస్యలు పక్కదారి పట్టిస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ప్రతి సందర్భంలో ఎన్నిరోజులైన శాసనసభ సమావేశం నిర్వహిస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ కొన్ని రోజులకే పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. గోదావరి పరివాహన ప్రాంతాల్లో వరదల వల్ల నష్టపోయిన వారికి ఇంకా పరిహారం అందలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు. సమస్యలు ప్రస్తావిస్తే ప్రతిదాన్ని దాటవేసే ధోరణిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఇస్తున్న హామీలకు చేస్తున్న విధానాలకు పొంతనలేదన్నారు. సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ దేవాలయం లాంటిదని దానిలో చర్చించే అవకాశం ఇవ్వాలన్నారు.

# హైదరాబాద్‌లో యుఎస్ కాన్సులేట్ జనరల్‌గా జెన్నిఫర్ లార్సన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** హైదరాబాద్ నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ ఆఫీసుకు కొత్త కౌన్సుల్ జనరల్‌గా జెన్నిఫర్ లార్సన్ నియమితులయ్యారు. గతంలో ఆమె ముంబాయిలోని యుఎస్ కాన్సులేట్ జనరల్‌లో డిప్యూటీ ప్రన్సిపల్ ఆఫీసర్‌గా చేశారు. ఇండియాకు తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా కూడా చేశారు. హైదరాబాద్‌కు రావడం అత్యంత సంతోషకరంగా ఉన్నట్లు జెన్నిఫర్ తెలిపారు. అమెరికా,ఇండియా మధ్య బంధాన్ని పెంచే దిశగా తాను ముంబై, వాషింగ్టన్ నుంచి పనిచేసినట్లు ఆమె చెప్పారు. తెలంగాణ, ఏపీ, ఒడిశాలో తమ భాగస్వామ్యాన్ని విస్మరించే దిశగా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. సంయుక్త సైనిక విన్యాసాలు, వ్యాపారాలు, సంస్కృతిక సంబంధాలు,ఉన్నత విద్య లాంటి అంశాల్లో అమెరికా, హైదరాబాద్ మధ్య బంధం బలోపేతం అవుతున్నట్లు తెలిపారు. జెన్నిఫర్ దౌత్య సంబంధాల్లో 19 ఏళ్ల అనుభవం ఉంది. వాషింగ్టన్‌లో ఇండియా తరఫున తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా ఆమె విధులు నిర్వర్తించారు.

అక్కడ ఆమె దక్షిణాసియా సంబందాల మెరుగు కోసం పనిచేశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఇండో పసిఫిక్ రీజినల్ కోఆపరేషన్ ఇన్ ఏ పోస్ట్ కోవిడ్ 19 వరల్డ్ ఆర్డర్ అంతర్జాతీయ సమావేశంలోనూ లార్సన్ ప్రసంగించారు. 2016 నుంచి 2020 వరకు ముంబయిలోని యుఎస్ కాన్సులేట్‌లో డిప్యూటీ ప్రిన్సిపల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు, వాషింగ్టన్ డీసీలోని ఈస్ట్రన్ ఆఫైర్స్‌లో అధికార ప్రతినిధిగా చేశారు. లిబియా, పాకిస్తాన్, ఫ్రాన్స్, సూడాన్, జెరుసలాం, లెబనాన్ దేశాల్లోనూ ఆమె వివిధ హోదాల్లో పనిచేశారు.

# గురుకులాల్లో సన్నబియ్యంతో భోజనం



## ముఖ్యమంత్రి ఆదేశాలతో గైడెన్స్ కేంద్రాలుగా స్టడీ సర్కిళ్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు సన్న బియ్యంతో తిన్నంత భోజనం పెడుతోంది. ఉచితంగా యూనిఫాం, పుస్తకాల వంటి సౌకర్యాలను అందిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్య ద్వారానే బిసిలలో నిజమైన అభివృద్ధి సాధ్యపడుంది. ఇందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురుకులాలకు పెద్ద పీట వేశారని అందులో పేర్కొన్నారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బిసి గురుకుల విద్యాలయాల సంస్థ ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పడక ముందు 19 గురుకుల పాఠశాలలు ఉండగా అవి ఇప్పుడు 310కి చేరాయని, వీటిలో 142 జూనియర్ కళాశాలలు, 152 హైస్కూళ్లు, 16 డిగ్రీ కళాశాలలు ఉన్నాయని చెప్పారు. 2023-24 నుండి 119 బిసి గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటైన గురుకులాల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యతక్ష ఉన్నత చదువుల్లో విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనపరుస్తున్నారని చెప్పారు.

1,65,410 మంది విద్యార్థులు అభ్యసిస్తుండగా, ఇప్పటి వరకూ 2,979 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వం ఇటీవల నూతనంగా జిల్లాకు ఒక కాలేజీని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ విద్యా సంస్థలకు ధీటుగా గురుకలాల్లో విద్యను అందిస్తున్నాయని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనతో పాటు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. గురు కులాల్లో చదివే ప్రతీ విద్యార్థి పైనా ఏటా 1.25 లక్షల రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. బిసి గురుకులాలకు సంబంధించి ఈ ఏడాది ఎస్ఎస్‌సిలో 97.53 శాతం, ఇంటర్‌లో 93.84 శాతం ఉత్తీర్ణత సాధిం చాయని తెలిపారు.

తెలంగాన రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో ప్రామాణిక విద్య సంస్థల్లో సీట్లు సాధించి తెలంగాణకు గుర్తింపు తెస్తున్నారని చెప్పారు. ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రవేశాలు సాధిస్తున్నారని వివరించారు. వీటితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 420 ప్రీ మెట్రిక్, 280 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయని, వీటిలో 46,457 మందికి వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలోని స్టడీ సర్కిళ్లను గైడెన్స్ కేంద్రాలుగా రూపొందుతున్నాయని చెప్పారు. 16 బిసి స్టడీ సర్కిళ్లు, 100 స్టడీ సెంట్ల ద్వారా 1,25,000 మందికి బిసి యువతకు ఉద్యోగ, ఉపాధి శిక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సమాచార శాఖ కమిషనర్ తెలిపారు.

ఆట

# ట్విట్టర్ ఫాలోయర్లలో కూడా కోహ్లీ కింగ్!



## 50 మిలియన్లకు పెరిగిన ఫాలోయర్లు

**న్యూఢిల్లీ:** భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఖాతాలో మరో రికార్డుచేరింది. ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీ 1020 రోజుల శతక నిరీక్షణకు తెరదించాడు. దాంతో ఆతని క్రేజ్‌మరింతగా పెరిగింది. కోహ్లీకి ట్విట్టర్ ఫాలోయర్ల సంఖ్య తాజాగా 50 మిలియన్లకు చేరింది. ఇప్పటివరకూ క్రికెట్‌ప్రపంచంలో ఏ క్రికెటర్‌కీ కూడా ట్విట్టర్‌లో ఇంతమంది ఫాలోయర్లులేరు. 2019నుంచి ఈ ఏడాది సెప్టెంబరు 8వరకూ కోహ్లీ మూడెంక్ల స్కోరురేఉ నమోదుచేయలేకపోయాడు. అయినా కూడా ఆతనిగురించి ట్విట్టర్‌లోచర్చ జరుగుతోంది. కోహ్లీసెంచరీ సాధించి వెయ్యిరోజులయిందంటూ ట్విట్టర్‌లో ఇంగ్లండ్, పాక్ అభిమానులు ట్రోల్‌చేసినపుడు భారత అభిమానులు ఆతనికి అండగా నిలిచారు. అయితే ఎట్టకేలకి ఫామ్ అందుకున్న విరాట్‌కోహ్లీ సెంచరీ బాదగానే అభిమానులు ట్వీట్లతో ట్విట్టర్‌షేక్ అయింది. దాంతో ఆతని ఫాలోవర్లసంఖ్యకూడా ఒక్కసారిగాపెరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ ఫాలోవర్ల సంఖ్య ఇప్పటికే 211 మిలియన్లు దాటిపోయింది. ప్రపంచంలో అత్యధికమంది ఫాలో అవుతున్న మూడో క్రీడా పర్సన్‌గా కోహ్లీ ప్రస్తుతం నమోదయ్యాఆడు. కోహ్లీకంటేముందు క్రిస్టియానో రొనాల్డో 4.5 కోట్లుతో ఉంటే లియోనల్‌మెస్సీ 3.33 కోట్లతో రెండోస్థానంలో ఉన్నాడు.



# ఓపెనర్లుగా రోహిత్, కోహ్లీలే బెటర్!

## టి20 ఓపెనర్లపై రోహన్‌గవాస్కర్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌కి భారత్‌జట్టు కొత్త ఓపెనింగ్‌జోడీతో బరిలోకి దిగాలని మాజీ క్రికెటర్ రోహన్ గవాస్కర్‌సూచించాడు. వచ్చేనెల 16 నుంచి నవంబరు 13వరకూ ఆస్ట్రేలియా గడ్డపై టి20 ప్రపంచకప్‌జరగనుంది. ఈ మెగా టోర్నీకోసం 15 మందితో కూడిన జట్టును సోమవారం సాయంత్రం భారత సెలక్టర్లుప్రకటించారు. ఈ టీమ్‌లోకి ఓపెనర్లుగా రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్ ఎంపికయ్యారు. కానీ రోహిత్‌శర్మతోకలిసి విరాట్‌కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే బాగుంటుందని రోహన్ అభిప్రాయపడ్డాడు. కోహ్లీ ఓపెనర్‌గా ఆడటం మంచి ఆప్షన్ అని టి20ల్లో ఆతడి సగటు 55.57కాగా స్ట్రైక్‌రేట్ 160కిపైగానే ఉంది. అన్నింటికీమించి ఆతడు చివరిగా ఓపెనర్‌గా ఆడిన టి20 ఇన్నింగ్స్‌లో అజేయంగా 122పరుగులుచేసాడని, కోహ్లీ ఓపెనర్‌గా కూడా సత్తా చాటగలడని ఈ రికార్డులే చెపుతున్నాయి. గతంలో కోహ్లీకూడా స్వయంగా తాను ఓపెనర్‌గా ఆడతానని చెప్పాడు. ఐపిఎల్‌లోకొన్ని మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా వచ్చి రాణించాడు. ఒకవేళ టి20 వరల్డ్‌కప్‌లో కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే అపుడు సూర్యకుమార్ యాదవ్ నెంబర్3గా వస్తాడని రోహన్ గవాస్కర్‌చెప్పాడు. ఆసియా కప్ 2022లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన కోహ్లీ 61 బంతుల్లోనే 12 ఫోర్లు, ఆరుసిక్స్‌లసాయంతో అజేయంగా 122 పరుగులుచేసాడు. 1020 రోజులతర్వాత కోహ్లీనమోదుచేసిన తొలిసెంచరీ ఇదేకాగా అంతర్జాతీయ టి20ల్లో భారత్ తరపున అత్యధికస్కోరుచేసిన బ్యాటర్‌గాను కోహ్లీనిలిచాడు. టి20ల్లో విరాట్‌కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే అప్పుడు కెఎల్‌రాహుల్‌కి జట్టుస్థానం ప్రశ్నార్థకంగా మారుతుంది.

# సౌరాష్ట్ర మాజీ వికెట్ కీపర్ మృతి



**అహ్మదాబాద్:** సౌరాష్ట్ర, గుజరాత్ జట్ల మాజీ వికెట్‌కీపర్ జస్వంత్ బక్రానియా 74వ ఏట కన్నుమూసారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాసవిడిచారు. సౌరాష్ట్రక్రికెట్ అసోసియేసన్ ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించింది. 1970 నుంచి 1983 మధ్య బక్రానియా సౌరాష్ట్ర, గుజరాత్ తరపున 56 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడారు. ఆతని కెరీర్‌లో 3137 పరుగులతోపాటు ఐదు సెంచరీలుకూడా సాధించారు. అదేవిధంగా కూడా 51 క్యాచ్‌లు 12 స్టంపౌట్‌లు కూడా తన కెరీర్‌లో ఉన్నాయి. జస్వంత్‌భాయ్‌మృతిపట్ల సౌరాష్ట్రక్రికెట్ అసోసియేషన్ సంతాపం ప్రకటిస్తోందని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు అసోసియేషన్ ఒకప్రకటన విడుదలచేసింది.

# టి20 ప్రపంచకప్‌కు నమీబియా జట్టు ఇదే



**విండ్‌హాక్:** టి20 ప్రపంచకప్‌కోసం 16 మంది సభ్యులతోకూడిన జట్టును నమీబియా క్రికెట్‌బోర్డు మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు గెర్హార్డ్ ఎరాస్మస్ సారథ్యం వహిస్తాడు. నమీబియా యువబ్యాటర్లు లోహన్ లౌరెన్స్, దివాన్ లా కాక్, పేసర్ తంగే లుంగమేని తొలిసారిగా టి20 ప్రపంచకప్‌లో పాల్గొంటున్నారు. గత ఏడాదియుఎఇ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో నమీబియా అద్భుత ప్రదర్శన చేసింది. శ్రీలంక, నెదర్లాండ్స్, ఐర్లాండ్ వంటి జట్లను ఓడించి టి20 ప్రపంచకప్ 2021లో సూపర్12 దశకు నమీబియా చేరింది. సూపర్12లో తమ పోరాటపటిమతో అందరినీ నమీబియా ఆకర్షించింది. ఇక టి20 ప్రపంచకప్ 2022 రౌండ్‌వన్‌లో గ్రూప్‌ఎలో శ్రీలంక నెదర్లాండ్స్‌యుఎఇ వంటిజట్లతో నమీబియా తలపడుతుంది. కాగా ఈ ఏడాది టి20 ప్రపంచకప్ ఆస్ట్రేలియా వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే. నమీబియా జట్టులో కెప్టెన్ గెర్హార్డ్‌తోపాటు జెజెస్మిత్, దివాన్ లాకాక్, స్టీఫెన్ బార్డ్, నికోల్ లాఫ్టీ ఈటన్, జాన్‌ఫ్రైలింక్, డేవిడ్ వైస్, రూబెన్‌ట్రంపెల్‌మాన్, జేన్‌గ్రీన్, బెర్నార్డ్ స్కోల్జ్, టాంగెని లుంగమేని, మైఖేల్ వానలింగేన్, బెన్‌షికోన్‌గోస్ట్, లోహన్ లౌరెన్స్, హెలావో యాఫ్రాన్స్ సభ్యులుగా ఉన్నారు.

# సంజుశాంసన్ చేసిన తప్పేమిటి?

## దేశ విదేశీ మాజీల రుసరుసలు



**ముంబై:** టి20 ప్రపంచకప్ 2022కోసం ఎంపికచేసిన భారతజట్టులో సంజుశాంసన్‌కు చోటివ్వకపోవడంపై అటు విదేశీక్రికెటర్లతోపాటు స్వదేశంలోని మాజీ హెడ్‌కోచ్‌కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. మాజీ హెడ్‌కోచ్ చేసిన సూచనలను కూడా సెలక్టర్లు పట్టించుకోలేదని తెలుస్తోంది. మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆస్ట్రేలియా పిచ్‌లపై సంజు నిలకడగా రాణించగలడని చెప్పుకొచ్చినసంగతి తెలిసిందే. అలాగే పాక్‌క్రికెటర్ డానిష్ కనేరియా కూడా సంజును ఎంపికచేయకపోవడంపై తీవ్ర అంసతృప్తి వ్యక్తంచేసాడు. రిషబ్‌పంత్; దినేశ్‌కార్తీక్‌ని ఎంపికచేసిన సెలక్టర్లుసంజుశాంసన్‌కు రిక్తహస్తంచూపించారు. ఆసియాకప్‌కి కూడా సంజుశాంసన్‌ని ఎంపికచేయని విషయం తెలిసిందే. జట్టులోచోటివ్వకపోవడానికి ఆతడు చేసిన తప్పేమిటని డానిష్ నిలదీసాడు. తానైతే రిషబ్‌పంత్‌స్థానంలో సంజుశాంసన్‌ని టీమ్‌లోకి తీసుకునేవాడినని డానిష్ కనేరియా చెప్పాడు. మాజీ హెడ్‌కోచ్‌కూడా ఇదే వ్యాఖ్యలుచేసారు. ఆస్ట్రేలియా పిచ్‌లపై సంజు చక్కడా ఆడతాడని, బ్యాట్‌పైకి బంతిరావడాన్ని ఇష్టంగా చేస్తాడనా, భారత క్రికెటర్లు అందరికంటే సంజు మంచి షాట్స్ వస్తాడని అన్నాడు. బౌన్స్, పేస్‌పిచ్‌లపై సంజుకు మంచి అవగాహన ఉన్నదని ఆతడిని ఎంపికచేయకపోవడం జట్టుకు లోటేనని అన్నాడు.


# ఆసియాకప్ విజేత జట్టుకు శ్రీలంకలో అపూర్వ స్వాగతం



**కొలంబో:** ఆసియాకప్ 2022 విజేతగా నిలిచిన శ్రీలంక జట్టుకు స్వదేశంలో అపూర్వ స్వాగతం లభించింది. ఏమాత్రం అంచనాలు లేకుండా ఆసియాకప్ బరిలోకి దిగిన లంక అసాధారణ ప్రదర్శనతో టైటిల్ తన్నుకునిపోయింది. యావత్‌క్రికెట్‌ప్రపంచాన్ని కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. సూపర్‌ఫోర్‌లో తమకంటే బలమైన భారతజట్టును మట్టికరిపించిన లంక ఫైనల్‌లో పాక్‌ను చిత్తుచేసింది. ఈ విజయంతో దేశంలోని ఆర్థికసంక్షోభం కూడా ఆసియాకప్ విజయం ముందు చిన్నబోయింది. శ్రీలంక గెలిచిన మరుక్షణమే వీధుల్లోకివచ్చి లంకప్రజలు రచ్చచేసారు. తమ విజేతలకు ఊహించని స్వాగతం పలికారు. ఓపెన్‌టాప్ బస్‌లో ఆసియాకప్ టైటిల్‌తో లంక క్రికెటర్లు సందడిచేస్తుంటే బైక్స్ ర్యాలీగా ముందు వెనుక జాతీయ జెండాలతో అభిమానులు సందడిచేసారు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది. కొలంబో ఎయిర్‌పోర్టునుంచి విక్టరీ పెరేడ్‌నిర్వహించారు. శ్రీలంక క్రికెట్‌బోర్డు, ఆదేశ క్రీడా మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో ఈర్యాలీ నిర్వహించగా ప్రజలు భారీ ఎత్తున ఈ ర్యాలీలోపాల్గొన్నారు. ఇక శ్రీలంక క్రికెట్‌బోర్డు అధికారులను, ఆటగాళ్లను లంకప్రభుత్వ పెద్దలు తస్కరించారు. శక్తివంచనలేకుండాపోరాడి టైటిల్‌ను తెచ్చారని అభినందనలతో ముంచెత్తారు.

# విప్రో బిల్డింగ్, ఐటి పార్కుల కూల్చివేత

**బెంగళూరు, సెప్టెంబరు 13:** ఇండియన్ సిలికాన్ సిటీగా పేరు తెచ్చుకున్న బెంగళూరులో ఆక్రమణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరద కాల్వలను ఆక్రమించుకుని మరీ నిర్మించిన భారీ భవనాలు, అపార్ట్‌మెంట్ల బృహత్ బెంగళూరు కార్పొరేషన్ అధికారులు తొలగిస్తోన్నారు. దీనికోసం 60కిపైగా బుల్‌డోజర్లు, జెసిబిలను వినియోగిస్తోన్నారు. ఇదివరకు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా స్పందించని భవనాలను కూడా నేలమట్టంచేస్తోన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షం దెబ్బ నుంచి సిలికాన్ సిటీ బెంగళూరు సగం మునిగిన విషయం విదితమే.



ప్రధాన ప్రాంతాలు, టెక్ పార్కులు చెరువులను తలపించాయి. ఆయా ప్రాంతాల్లో మూడురోజుల వరకు వర్షపునీరు నిలిచి ఉందంటే వర్షాల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. యామలూరు, బెల్లందూరు, సర్జాపుర, వైట్‌ఫీల్డ్, బన్నేరుఘట్ట రోడ్, బసవేశ్వర నగర, యశ్వంతపూర్, పీణ్య, లగ్గెరె, విజయనగర, రాజాజీనగర, మల్లేశ్వరం, శేషాద్రిపురం, మల్లేశ్వరం, మార్థహల్లి, ఎలక్ట్రానిక్ సిటీ, మాన్యత టెక్ పార్క్ ఇలా దాదాపు అన్ని ప్రాంతాలూ జలమయం అయ్యాయి. వర్షం కారణంగా 225 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఐటి కంపెనీల యజమానులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందచేశాయి. ఫ్లైఓవర్లు, మెట్రోలైన్లు నిర్మాణంలో ఉన్న రహదారుల్లో రాకపోకలు సాగించే వాహనదారులు నరకాన్ని చవిచూశారు. ఈ పరిస్థితులు తలెత్తడానికి ఆక్రమణలే ప్రధాన కారణమని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అక్రమ కట్టడాలను కూల్చేయాలంటూ ఆదేశాలు జారీచేశారు. ఆ వెంటనే బిబిఎంపి అధికారులు బుల్‌డోజర్లు, జెసిబిలతో రంగంలోకి దిగారు. భారీ అపార్ట్‌మెంట్లను కూడా వదల్లేదు. అక్రమ కట్టడాలుగా గుర్తించిన వాటన్నింటినీ కూల్చివేసే పనులను అయిదారు రోజులుగా నిరంతరాయంగా కొనసాగిస్తోన్నారు. మహదేవపుర జోన్‌పరిధిలోకి చళ్లఘట్ట, చిన్నప్పనహళ్లి, బసవన నగర్, ఎస్ఆర్ లే అవుట్, జనవనపుర వార్డులల్లో అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. బాగ్‌మనె టెక్‌పార్క్, పూర్వ ప్యారడైజ్, రెయిన్‌బో డ్రైవ్, దొడ్డకనెల్లిలోని విప్రో, ఆర్ఎంజెడ్ ఎకోస్పేస్, గోపాలన్ ఎంటర్‌ప్రైజెస్, న దియా స్కూల్, రామగొండనహళ్లిలోని కొలంబియా ఏసియా ఆసుపత్రి, న్యూ హారిజాన్ కాలేజ్, ఆదర్శ్ డెవలపర్స్ ఎప్సిలాన్, దివ్యశ్రీ 77, ప్రెస్టీజ్ గ్రూప్, సాలార్‌పురియా గ్రూప్, నలపాడ్ వంటి ప్రతిష్టాత్మక భవనాలను బిబిఎంపి అధికారులు అక్రమ కట్టడాలుగా గుర్తించారు.

# నాలుగేళ్ల గరిష్టానికి ఎన్‌బిఎఫ్‌సిల వృద్ధి

**ముంబై, సెప్టెంబరు 13:** ఎన్‌బిఎఫ్‌సి రంగానికి సంబంధించి క్రిసిల్ రేటింగ్స్ సానుకూల అంచనాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటి ఆస్తులు నాలుగేళ్ల గరిష్టస్థాయి అయిన 11-12 శాతం మేర వృద్ధి చెందుతాయని అంచనా వేసింది. కరోనా కారణంగా వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల పాటు ఎన్‌బిఎఫ్‌సి ఆస్తుల వృద్ధి కుంటుపడిందని, 2021- 22లో కేవలం 5 శాతం వృద్ధికి పరిమితమైనట్లు వివరించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో వాటి ఆస్తులు రెండంకెల స్థాయిలో పెరగొచ్చని అంచనా వేస్తూ కరోనా ముందున్న 20శాతం వృద్ధి కంటే తక్కువేనని పేర్కొంది. బ్యాంకుల నుంచి తీవ్ర పోటీ ఉండడం, వడ్డీరేట్ల పెరుగుదల కొన్ని విభాగాల్లో ఎన్‌బిఎఫ్‌సిల పోటీతత్వాన్ని ప్రభావితం చేస్తాయని అంచనా వేసింది. దీనివల్ల ఎన్‌బిఎఫ్‌సిలు అధిక రాబడులు వచ్చే విభాగాలపై దృష్టిసారించొచ్చని పేర్కొంది. ఎన్‌బిఎఫ్‌సి ఆస్తుల్లో సగం మేర వాహన రుణాలే ఉంటాయి. ఇవి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 11-13 శాతం వరకు పెరుగుతాయని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. క్రితం రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ వాహన రుణాల్లో వృద్ధి 3-4శాతంగానే ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. పునర్ వినియోగ వాహన రుణాల్లో అధిక వృద్ధిని ఎన్‌బిఎఫ్‌సిలు చూస్తాయని, వీటిల్లో అధిక మార్జిన్లు ఉంటాయనే విషయాలను ప్రస్తావించింది. వాహన రుణాలు ఆశాజనకంగా ఉండడం, ఇన్‌ఫ్రా రంగం నుంచి వాహనాలను మార్చేందుకు బలమైన డిమాండ్ ఉంటుందని క్రిసిల్ తెలిపింది. తీవ్ర పోటీ, పెరిగే వడ్డీరేట్ల వల్ల కొత్త వాహన రుణాల్లో బ్యాంకులు పైచేయి చూపించొచ్చని పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 130 |
| డ్రెస్సిడ్ | (Dressed) | 152 |
| విత్ స్కిన్ | (with skin) | 220 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 251 |

# అలా చేస్తే ఉద్యోగాలు హుష్‌కాకి!

**ముంబై, సెప్టెంబరు 13:** కరోనా మహమ్మారి అన్ని రకాల ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చితే కొందరి ఐటి ఉద్యోగులకు మాత్రం కలిసొచ్చింది. ముఖ్యంగా అనివార్యంగా మారిన వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఉద్యోగులకు ఎంచక్కా ఇంటి వద్దే ఉంటూ పనిచేసుకునే వెసులుబాటు కలిగింది. అయితే ఈ వెసులుబాటును కొందరు ఉద్యోగులు దుర్వినియోగం చేశారు. కరోనా తర్వాత పరిణామాల నేపథ్యంలో మూన్ లైటింగ్ అనే అంశం తెరపైకి వచ్చింది. ఒక కంపెనీలో ఉద్యోగం చూస్తూ మరో కంపెనీ కోసం పనిచేయడాన్ని మూన్ లైటిం విధానంగా అభివర్ణిస్తున్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ఆసరగా చేసుకొని ఒక కంపెనీకి తెలియకుండా మరో సంస్థలో పనిచేస్తూ కొందరు ఐటి ఉద్యోగులు రెండు చేతులా సంపాదిస్తున్నారు. అయితే ఇలా చేయడం కంపెనీల నిబంధనలకు విరుద్ధం. ఒక సంస్థకు చెందిన డేటా మరో కంపెనీకి లీకయ్యే ప్రమాదం ఉండడం వల్ల కంపెనీలు ఈ విధానాన్ని ఎంకరేజ్ చేయవు. ఈ నేపథ్యంలోనే దొంగచాటుగా రెండు కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐటి కంపెనీలు వార్నింగ్ ఇస్తున్నాయి. ఇప్పటికే విప్రో చైర్మన్ ప్రేమ్ జీ మూన్‌లైటింగ్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వారిని తొలగించేందుకు కూడా వెనకాడమని తెలిపారు. ఇదిలా ఉండగా, తాజాగా ఈ వరుసలో మరో దేశీయ ప్రముఖ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ వచ్చి చేరింది. ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి నిబంధనల ప్రకారం మూన్‌లైటింగ్ విధానం అనుమతించబోయేది లేదని ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఇ-మెయిల్స్ పంపించింది. ఈ విషయంలో ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని తెలిపింది. 'నో టూ టైమింగ్', 'నో మూన్‌లైటింగ్', 'నో డబుల్ లైఫ్' అనే ట్యాగ్‌లైన్‌లతో ఇన్ఫోసిస్ ఉద్యోగులు ఇతర సంస్థలకు చెందిన పనులు చేయకూడదనే సందేశాన్ని ఇచ్చింది. ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంలో చేరే సమయంలో ఇచ్చే ఆఫర్ లెటర్‌లోనే ఇతర కంపెనీల కోసం పనిచేయకూడదనే నిబంధన ఉంటుందని సదరు మెయిల్‌లో ప్రస్తావించారు.



# ఆప్టెక్ ఏవియేషన్‌తో జిఎంఆర్ డీల్

**ముంబై, సెప్టెంబరు 13:** విమానాశ్రయ నిర్వహణ, కస్టమర్ల సేవలకు సంబంధించి కోర్సును ఆఫర్ చేసేందుకు ఆప్టెక్ ఏవియేషన్ అకాడమీతో, జిఎంఆర్ ఏవియేషన్ అకాడమీ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ కోర్సులో చేరే అభ్యర్థులకు ఆప్టెక్ తన కేంద్రాల్లో పూర్తిస్థాయి శిక్షణ అందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత కోర్సులో మిగిలిన భాగాన్ని ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని జిఎంఆర్ ఏవి యేషన్ అకాడమీలో పూర్తి చేయాలి అని జిఎంఆర్ ప్రకటించింది. ఈ కోర్సు అనంతరం వారికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్, టికెటింగ్, ప్యాసింజర్ సర్వీస్, సెక్యూరిటీ, క్యాబిన్ క్రూ తదితర విభాగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయి.



# వాణిజ్యం

# నాలుగో రోజూ స్టాక్ సూచీల్లో లాభాలే

**ముంబై, సెప్టెంబరు 13:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ సూచీలు మంగళవారం లాభాల్లోనే ముగిసాయి. ఉదయం నుంచీ మార్కెట్లు కొనుగోళ్లతోనే కళకళలాడాయి. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 455.95 పాయింట్లు పెరిగి 60,571.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 133.70 పాయింట్లు పెరిగి 18,070.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్ కార్పొరేన్, ఐటిసి, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 79.14 రూపాయల వద్ద నిలిచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఇంట్రాడేలో 3,568.90 రూపాయల వద్ద కొత్త గరిష్టానికి చేరింది. దీంతో కంపెనీ మార్కెట్ టర్నోవర్ 4.06 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. అదానీ గ్రూప్ కంపెనీల్లో రూ.4 లక్షల కోట్ల మార్కెట్ విలువ అందుకున్న నమోదిత సంస్థల్లో ఇది నాలుగోది. మొత్తంగా బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో అత్యధిక మార్కెట్ విలువ గల కంపెనీల జాబితాలో 15వ స్థానంలో ఉంది. చివరకు కంపెనీ షేరు ధర 2.78 శాతం పెరిగి 3,560.10 రూపాయల వద్ద నిలిచింది.



# ఆపిల్‌కు భారీ జరిమానా



**బ్రెజిల్, సెప్టెంబరు 13:** టెక్ దిగ్గజం ఆపిల్ తయారు చేసే ఐఫోన్లకు ప్రపంచవ్యాప్తంగా ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఏదైనా ఐఫోన్ కొత్త మోడల్ వస్తుందంటే మొబైల్ ప్రియుల ఆనందం చెప్పనక్కర్లేదు. తాజాగా ఆపిల్ తీసుకువస్తున్న ఐఫోన్-14 మోడల్‌పైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బ్రెజిల్‌లో ఐఫోన్ కొత్త మోడల్‌కు చుక్కెదురైంది. బ్రెజిల్‌లో ఐఫోన్ కొత్త మోడల్‌కు చుక్కెదు రైంది. బ్రెజిల్‌లో ఐఫోన్-14 అమ్మకాలపై నిషేధం విధించారు. ఈ మోడల్ పవర్ అడాప్టర్ లేకుండా వస్తుండడమే అందుకు కారణం. తమ దేశంలో పవర్ అడాప్టర్ లేకుండా ఐఫోన్లను విక్రయిం చడంపై నిషేధం విధిస్తున్నట్లు బ్రెజిల్ న్యాయ, ప్రజాభద్రత శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఆపిల్ సంస్థకు రూ.18.50 కోట్ల భారీ జరి మానా విధిం చింది. పవర్ అడాప్టర్ లేకుండా ఫోన్ ను విక్రయించడం వినియోగ దారుల పట్ల వివక్ష చూపించడమేనని, పవర్ అడాప్టర్ లేని ఫోన్ అసంపూర్ణ ఉపకరణం అవుతుందని బ్రెజిల్ వినియోగదారుల ఫోరం 'సెనాకాన్' స్పష్టం చేసింది. కాగా బ్రెజిల్ ప్రభుత్వ నిర్ణయంపై అప్పీలుకు వెళ్లాలని ఆపిల్ నిర్ణయించింది. బ్రెజిల్ ప్రభుత్వ అభ్యంతరాలపై సంప్రదింపులు జరుపుతామని పేర్కొంది.

VCI న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన మరియు RAJUVAS, బికనేర్‌కు అనుబంధం గలది
K-2021-9-శౌరభ్ కాలేజ్ (E-20108)
SHOURABH
COLLEGE OF VETERINARY SCIENCE
B.V.Sc. & A.H.
10 + 2 సైన్స్ స్ట్రీమ్,
NEET హాజరు (2022) అడ్మిషన్ కౌన్సిలింగ్ & కన్సల్టెన్సీ
ఓపెన్ అడ్మిషన్
మేనేజ్‌మెంట్ కోటా సీట్ సెషన్ 2022-23
జైపూర్ విమానాశ్రయం సమీపంలో హిండాన్ సిటీ, కరౌలీ (రాజస్థాన్)
8306980522, 7976977820

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14